22-3Pg1exHMNWJQE.qxd:22-3Pg1exHMNWJQE.qxd 01/01/01 7:44 AM Page 1

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 51 పేజీలు: 12 వెల: 6.50

తమిళ గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే
9లో


గురువారం చంద్రబాబుతో భేటీ అయిన పవన్

## చంద్రబాబుతో పవన్ భేటీ

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

### ఉమ్మడి ప్రచార వ్యూహంపై చర్చ

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం టిడిపి అధినేత చంద్రనాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి కూటమికి సంబంధించి మిగిలిఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై అగ్రనేతల మధ్య చర్చలు సాగాయి.. ఎన్నికల్లో అనుసరించాల్సి న ఉమ్మడి వ్యూహంపై గంటపాటు సమావేశమయ్యారు. ఇప్పటికే టిడిపి 128 శాసన సభ స్థానాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటిం >>2

## లిక్కర్ స్కాం.. ఢిల్లీ సిఎం కేజ్రివాల్ అరెస్టు

### రాజధానిలో టెన్షన్..టెన్షన్

రెండున్నర గంటల పాటు విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్న ఇడి

రేపు కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

లిక్కర్ వ్యాపారాలకు అనుగుణమైన పాలసీ తయారుచేసినట్లు కేజ్రీవాల్‌పై ఆరోపణ

కేసులో ఇప్పటికే సిసోడియా, కవిత సహా పలువురి అరెస్టు



**న్యూఢిల్లీ, మార్చి 21:** మద్యంపాలసీ కేసులో ఇప్పటివరకూ తొమ్మిదిసార్లు సమన్లు అందుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎట్టకేలకు ఇడి అధికారులు అరెస్టుచేసారు. గురువారం మధ్యాహ్నమే సెర్చివారంట్‌తో కేజ్రివాల్ నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు కేజ్రివాల్ ఆయన సతీమణి ఫోన్లను స్వాధీనంచేసుకుని మొత్తం సోదాలు నిర్వహించారు. రెండున్నర గంటలపాటు విచారించిన తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టుచేస్తున్నట్లుప్రకటించారు. దేశ చరిత్రలో తొలిసారి ఒక ముఖ్యమంత్రిని అరెస్టుచేసారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రకటించింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు పురోగతిలో ఉన్నందున ఈదశలో రక్షణ ఇవ్వడం వీలుపడదని పేర్కొంటూ కేజ్రీవాల్‌పిటిషన్‌ను తిరస్కరించింది. వెంటనే సుప్రీంకోర్టులో హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేసినప్పటికీ కేజ్రీవాల్‌కు ఊరటలభించలేదు. ఈలోపే సెర్చివారంట్‌తో సిఎం నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు పటిష్టమైన బందోబస్తు >>2

## శాంతి భద్రతల్లో రాజీ పడొద్దు

### బాధ్యతలు విస్మరిస్తే కఠిన చర్యలు

గిద్దలూరు, ఆళ్లగడ్డ, మాచర్ల ఘటనలపై సిఇఒ అసహనం

ముగ్గురు ఎస్పీలకు క్లాస్ తీసుకున్న ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి21, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల బాధ్యతలను విస్మరిస్తే తీవ్రంగా పరిగణిస్తామని ఎన్నికల ప్రధాన అధికారి(సిఇఒ) ముఖేశ్‌కుమార్ మీనా హెచ్చరించారు. పల్నాడు,ప్రకాశం,నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి,కె,రఘువీరారెడ్డిలను ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు ఆయన ఎదుట హాజరయ్యారు. గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజక వర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలపై ముఖేశ్‌కుమార్ మీనా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ముగ్గురు ఎస్పీలతో ఆయన గురువారం >>2


ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా

## అసంతృప్తులతో భేటీలు

### నియోజకవర్గాల వారీగా పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్న సిఎం జగన్

### పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబుతో ప్రత్యేకంగా భేటీ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తిరిగి మంచి మేజార్టీతో అధికారంలోకి వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి నియోజక వర్గంలోను క్షేత్ర స్థాయి నుంచి పార్టీ శ్రేణులు వీలైనన్ని ఎక్కువ సార్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ఓట్లు అభ్యర్ధించాలని కోరారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించామన్నారు. వారంతా ప్రచారంలో నిమగ్నం కావాలన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అధికారపార్టీ వైకాంగ్రెస్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్దులను ప్రకటించింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళా అభ్యర్థులకు 50 శాతం వరకు టిక్కెట్లు కేటాయించింది.అగ్రవర్ణ సామాజిక వర్గాల ప్రభావం అధికంగా ఉండే చోట్ల బీసీ,మైనార్టీ అభ్యర్థులను పోటీకి నిలిపింది. ఫలితంగా అధికార పార్టీ ఎంపీలు,ఎంఎల్‌ఎలు పార్టీ రాజీనామా చేసి టిడిపి,కాంగ్రెస్,జనసేనల్లో చేరిన పరిస్థితులు ఏర్పడ్డాయి.70కిపైగా సీట్లలో సిఎం జగన్ అభ్యర్థులు, మార్పు స్థాన చలనం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.ఫలితంగా ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన అసంతృప్తిని సిఎం జగన్ క్రమంగా పరిష్కరిస్తూ వస్తున్నారు. వారికి ప్రత్యామ్నయ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 27 నుంచి "మేమంతా సిద్ధం" పేరిట బస్సుయాత్రను ఆయన చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయన పలు జిల్లాల్లో పర్యటించడంతో పాటు జనంతో ఇంట్రాక్ట్ అవుతారు.ఈ నేపథ్యంలో సిఎం జగన్ రాష్ట్రంలో అభ్యర్దుల మార్పులు,చేర్పులు ఇతర అంశాలపై సాధ్యమైనంత వరకు ప్రతి రోజు పార్టీ శ్రేణులతో అక్కడి అసంతృప్తివాదులతో ఇంటార్ట్ అవుతున్నారు.ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులను తన కార్యాలయానికి రప్పించి,వారితో మౌఖికంగా మాట్లాడుతున్నారు.ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే నాయకులతో ఆయన బిజీ, బిజీగా ఉంటున్నారు.ఈ క్రమంలో సిఎం గురువారం పిఠాపురం ఎంఎల్‌ఎ దొరబాబును తన కార్యాలయానికి పిలిపించారు. నిన్న ఎపి రాధా, రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు, కాపు నాయకుడు వంగవీటి నరేంద్ర వైకాంగ్రెస్ పార్టీలో సిఎం జగన్ సమక్షంలో చేరారు.ఇంచుమించు ఇదే



సమయంలో పిఠాపురం వైఎస్సార్సీ అభ్యర్థిని వంగా గీతా,ఎంపీ మిథున్‌రెడ్డిల వెంట జనసేన పిఠాపురం ఇన్‌చార్జ్ మాకినీడి శేషకుమారి వైఎస్సార్సీలో చేరారు.ఈ పరిణామంపై దొరబాబు కొంత మనస్తాపం చెందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న సిఎం జగన్ వెంటనే ఆయనను తన దగ్గరకు పిలిపించారు.ఈ అంశంతో సహా పలు అంశాలపై ఆయనకు స్పష్టతను >>2


## విశాఖలో 25వేల కిలోల డ్రగ్స్ పట్టివేత



### ఇంటర్‌పోల్ సాయంతో షిప్‌యార్డ్‌పై దాడులు చేసిన సిబిఐ

### డ్రగ్స్ విలువ వేలకోట్ల పైనే, బ్రెజిల్‌నుంచి వచ్చినట్లు గుర్తింపు

**విశాఖ క్రైం- ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఆపరేషన్ గరుడ పేరిట ఇంటర్ పోల్ సహాయంతో సిబిఐ అండ్ కస్టమ్స్ అధికారులు దాడులు నిర్వహించి భారీఎత్తున డ్రగ్స్‌ను పట్టుకున్నారు. విశాఖ షిప్ యార్డులో జరిపిన దాడుల్లో ఇరవై ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సాయంతో ఈ డ్రగ్స్‌ను సిబిఐ దాడులు చేసి మరీ డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకుంది. ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే మొదటిసారి అని అధికారులు అంటున్నారు. వెయ్యి బ్యాగుల్లో >>2






## గ్రూప్-1 మెయిన్స్ వివాదం

### సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

### హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్ష రద్దుపై గురువారం ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టేవిధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న వాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. ఎపిపిఎస్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ 27కి వాయిదా వేసింది. 2018 గ్రూప్-1 సర్వీసు 167 పోస్టులకి ఎపిపిఎస్సీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ ముల్యాంకన రద్దు చేసి, ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేసామని ప్రభుత్వం,ఎపిపిఎస్సీ హైకోర్టులో వాదనలు విన్పించింది. ఎపిపిఎస్సీ బోర్డు,ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. 2022న మే 26న ఎపిపిఎస్సీ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది.ఆ నోటిఫికేషన్ కింద >>2

## ప్రచారం చేయకుండా ఖాతాలు ఫ్రీజ్!

### కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభనపై అగ్రనేతల ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఓవైపు సీనియర్లు, జూనియర్లు పార్టీని వీడిపోతుంటే మరికొందరు కూటమిలో సీట్లపంపకాలు సక్రమంగా సజావుగా సాగడంలేదని చెపుతున్నారు. ఇటు అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ఎన్డీయే కూటమి ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమేరకు దూకుడు ప్రదర్శించలేక పోతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేస్తూ కేంద్రనప్రభుత్వం ఆంక్షలు విధించడంతో మూలిగే నక్కపై తాటి



పండు పడ్డచందంగా హస్తం పార్టీ పరిస్థితి ఉంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంచేసుకునేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేకుండా పోయాయని సోనియా, రాహుల్, ఖర్గే సహా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆవేదన వ్యక్తం చేస్తు >>2

## చంద్రబాబుకు మళ్లీ గత ఫలితాలే: సజ్జల

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** అధికారంలోకి రావడానికి విపక్షనేత చంద్రబాబు ఆఖరి ప్రయత్నం చేస్తున్నారని ఎపి ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకోసం ఆయన పలు అబద్దాలు, కట్టుకథాలు, వింత ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆయన ప్రయత్నాలు సాగవన్నారు. 2019లోనే చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు గ్రహించినందున ఆయనను ఓడించారన్నారు. మళ్లీ ఆయన ఆ ఫలితాలే చూడబోతున్నారన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.సీనియర్ పాత్రికేయుడు పి,విజయబాబు రచించిన "మహాదోపిడి" పుస్తకాన్ని సజ్జల ఆవిష్కరించారు. ఈ >>2

22-3pg2exHNWMJQE.qxd:22-3pg2exHNWMJQE.qxd 01/01/01 7:41 AM Page 1





గురువారం రాత్రి ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసం వద్దభారీ బందోబస్తు దృశ్యం

## కేజ్రీవాల్ అరెస్టు

>> మద్యం సోదాలు నిర్వహించారు. ఆ తర్వాత కేజ్రీవాల్‌ను విచారించిన అధికారులు అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. అరెస్టుకు ఉన్న ఆధారాలతో ఉన్న అభియోగపత్రాన్ని కేజ్రీవాల్‌కు అందచేసారు. మద్యంకేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టుచేస్తున్నట్లు ఇడి వెల్లడించింది. రద్దుచేసిన ఎక్సైజ్‌పాలసీ కేసుకు సంబంధించి ఇడి అధికారులు ఆధారాలతోసహా వచ్చి కేజ్రీవాల్‌ను విచారించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంసెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌ను విచారిస్తున్నట్లు కరెప్పారు. కేజ్రీవాల్ నివాసంలో రెండు ట్యాబ్లెట్లు, నాలుగు ఫోన్లను ఇడి అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 12 మందికిపైగా సీనియర్ అధికారులు జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో కేజ్రీవాల్ నివాసానికి చేరుకుంది. మద్యంకేసులో 100 కోట్లు వరకూ సేకరించిన సొమ్ము ఎవరికి వెళ్లింది? ఎక్కడికి వెళ్లింది? ఏందేసారన్న అంశాలపైనే కేజ్రీవాల్‌ను విచారణలో పదేపదే ప్రశ్నించినట్లు తెలిసింది. ఈకేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇడి ఇప్పటికే తొమ్మిదిసార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించారు. మరోవైపు ఈకేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట కూడా లభించక పోవడంతో అరెస్టునుంచి మినహాయింపు లభించలేదు. పైగా ఈకేసులో వివరణ ఇవ్వాలని ఇడి అధికారులకు నోటీసు ఇచ్చిన హైకోర్టు వచ్చేనెల 22నాటికి నివేదిక ఇవ్వాలని కోరింది.

హైకోర్టు చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇడి అధికారులు ఇంటికి చేరుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుచేసిన కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్ అరెస్టు ఆపార్టీకి ఢిల్లీ, పంజాబ్‌వరంగా భారీ షాక్ అనే చెప్పాలి. ఇప్పటికే ఈకేసులో తెలంగాణ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇతర ప్రముఖులందరినీ అరెస్టులు చేసారు. కొందరు అప్రూవర్లుగా మారి బెయిల్‌పై ఉన్నారు. కేజ్రీవాల్ నివాసంలో సోదాలు జరుగుతున్న సందర్భంగా సిఎం నివాసం వద్ద 144వ సెక్షన్ విధించారు. ఆప్ మంత్రులు ఎవ్వరినీ కూడా లోనికి అనుమతించలేదు. ఆప్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని నిరసనప్రదర్శనలు నిర్వహించారు. ఢిల్లీపోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్ వంటి కేంద్ర బలగాలను కూడా రప్పించారు. వందలాది మంది ఢిల్లీపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బృందాలు సిఎం కేజ్రీవాల్ నివాసం వద్ద బందోబస్తు విధులకు మోహరించారు. ఢిల్లీ ఉత్తర డిసిపి స్థాయిలో మొత్తం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లుజరిగాయి. ఇదిలా ఉంటే ఆప్ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ నాయకుడు జైలునుంచే పాలన సాగిస్తారని, ఇప్పటివరకూ ఈకేసులో ఒక్కరూపాయికూడా రికవరీచేయలేకపోయారని వాదించారు.

ఈ పోరాటం ఆగదని, సుప్రీంకోర్టులో సైతం సవాల్‌చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర విచారణకింద మా న్యాయవాదులబృందం విచారణచేస్తోందని ప్రకటించిన అతిషి తమ నాయకుడిని ఏవిధంగా కూడా ప్రభుత్వం నడప కుండా అడ్డుకోలేరని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకోసమేనని, ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే ఇడి, సిబిఐ వంటి దర్యాప్తుసంస్థలను ఎన్డీయే బిజెపిలుప్రయోగిస్తున్నాయని మోడీ, అమిత్‌షాలే ఇందుకు బాధ్యత వహించాలని అతిషి పేర్కొన్నారు.

## అసంతృప్తులతో భేటీలు

>> ఇవ్వారు. దొరబాబు సేవలను ఎలా వినియోగించుకుంటాం,ఆయనకు ఎటువంటి ప్రాధాన్యత ఉండబోతుంది వివరించారు. దొరబాబు సిఎం జగన్‌తో మాట్లాడిన తరువాత సంతృప్తికరంగా వెళ్లారని పార్టీ నాయకులు వెలుబుచ్చారు.ఈ సందర్భంలో సిఎం జగన్ పిఠాపురంలో పవన్ పోటీ చేస్తున్నందున నాయకులందరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపును సాధించాలని ఆదేశించారు. ఇక్కడ మనం గెలవడం ఖాయం,మేజార్టీ చరిత్రలో నిలిచిపోవాలని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని గెలుపు లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు. కార్యకర్తలతో సిఎం అంశాలపైన ప్రభుత్వం సాధించిన విజయాలపైన వివరిస్తున్నారు.ఇప్పటికే పార్టీ శ్రేణులకు ఇచ్చిన ఆదేశాల్లో వేలు మార్గదర్శకాలు జారీ చేసారు సిఎం జగన్. మేలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు మన పార్టీ సర్వసన్నద్ధంగా ఉందన్న విషయంపై కార్యకర్తలు,ఇతర శ్రేణులు ఒకస్పష్టతతో ప్రజల మధ్యకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీకి అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. సామాజిక న్యాయం దిశలో అభ్యర్థుల ఎన్నిక జరిగిందన్నారు. తాము తమ అయిదేళ్ల పాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు. గత ఎన్నికల సందర్భంలో ఎన్నికల ప్రణాళికను అనుసరించి నవరత్నాలు పథకాలు అమలుచేసామన్నారు.త్వరలోనే ప్రజా మనోభావాలు,వారి అవసరాలకు అనుగుణంగా తాజా ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు.ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తూ మరింత ప్రయోజనాత్మకంగా, పేదరికాన్ని తగ్గించే దిశలో పథకాలు అమలు చేస్తామన్నారు.ప్రజలు తమపై అత్యంత నమ్మకంతో తమకు అండగా నిలిచారన్నారు.వారి కలలను నేరవేర్చడం తమ బాధ్యత అన్నారు.ప్రజల పట్ల తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు.తమ ప్రభుత్వం పొత్తు నేరుగా ప్రజలతోనే అన్నారు. చేయగలిగిందే చేస్తామని చెబుతున్నామన్నారు.మాట ఇచ్చాక అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ గెలుపుపై తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు. సిఎం జగన్ తనను కలుసుకున్న పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు గెలుపును ఎలా అందిపుచ్చు కోవాలనే దిశలో గైడ్ చేస్తున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విపక్ష విమర్శలు,వాటికి ఆటంకం కలిగించడానికి చేసిన ప్రయత్నాలు తదితరాలపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు వివరిస్తున్నారు.

## గత ఫలితాలే: సజ్జల

సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి చంద్రబాబు ఏ విధంగా దోపిడీ సాగించారో అందరికి తెలుసునన్నారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తాడన్న విషయాన్ని "మహాదోపిడి" పుస్తకంలో రచయిత విజయబాబు చక్కగా వివరించారన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులను చంద్రబాబు దోచుకున్న విధానాన్ని కుడా ఈ పుస్తకంలో స్పష్టంగా తెలియజేసారని వివరించారు. రాజకీయం అంటే దోపిడీ అన్నట్లుగా చంద్రబాబు పాలన సాగిందన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు తప్ప మరొకరు కాదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా మళ్లీ అధికారం చేజిక్కించుకోవడంపైనే ఉందన్నారు. అందుకోసం పవన్ కల్యాణ్‌ను, బిజెపీని వాడుకుంటున్నారని ఆరోపించారు. సిఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం గత అయిదేళ్లుగా కష్టపడుతున్నారని ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.గత అయిదేళ్లల్లో ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు 99శాతం వరకు అమలు చేసారన్నారు.ప్రజలతో మమేకమై,ఎన్నికల్లో మరోకసారి వారి ఆశీస్సులను కోరేందుకు సిఎం జగన్ "మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రను చేపట్టారన్నారు. సిఎం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారంటే చంద్రబాబు భయపడుతున్నాడన్నారు.

యాత్ర ఎందుకో చెప్పాలంటున్నారు.ఆయన బుది ఉంటే మేముచేసిన వాగ్దానాలను అమలు చేసామంటున్నాం, ఏమిచేయలేదో చంద్రబాబు చెప్పాలన్నారు. చంద్రబాబు వచ్చే ఎన్నికల తరువాత రాజకీయంగా కనుమరుగుకావడం తప్పదన్నారు.



గురువారం వారణాసిలోని మణికర్ణిక ఘాట్‌లో హోలీ వేడుకల దృశ్యం

## ఖాతాలు ఫ్రీజ్!

>> న్నారు. లోక్‌సభ ఎన్నికలముందు తమ పార్టీ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్‌చేసి కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ఎన్నికల బాండ్ల అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీలు గురువారంమ ఆట్లాడుతూ మోడీ సర్కారుపై తీవ్ర విమర్శలుచేసారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థికమూలాలను దెబ్బతీయడంద్వారా పార్టీని ఎన్నికల్లో మరింత దెబ్బతీయాలని మోడీ కుట్రచేస్తున్నారని ఆరోపించారు. అకౌంట్లు స్తంభింపచేయడంతో ప్రచారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రచారంకోసం తమ పార్టీ నాయకులను ఎక్కడికీ పంపించలేకపోతున్నామని, విమానాలసంగతి అటుంచితే కనీసం నేతలకు రైలు టికెట్లు కొనడానికికూడా తమ పార్టీవద్ద డబ్బులు లేవని రాహుల్‌గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో 20శాతం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని, కానీ ప్రస్తుతం కేంద్రం తీసుకున్న చర్యలతో తాము రెండురూపాయలుకూడా ఖర్చుచేయలేని దీనస్థితిలో ఉన్నామని రాహుల్ ఆవేదన వ్యక్తంచేసారు. తమ బ్యాంకు ఖాతాలు స్తంభింపచేస్తోందని ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని రాహుల్ వివరించారు. కేంద్రం చేస్తున్న పనులు కేవలం కాంగ్రెస్ పార్టీఖాతాలను స్తంభింపచేయడం కాదని, భారత దేశప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమేనని ప్రస్తుతం దేశంలో అదెక్కడా లేదని మండిపడ్డారు.

ఎన్నికల్లో పోటీలేకుండా చేసుకోవాలనే కాంగ్రెస్ పార్టీనికుట్రలతో అడ్డుకుంటున్నారన్నారు. అంతే కాకుండా పార్టీ ఖాతాలోని డబ్బులను కేంద్రం బలవంతంగా లాగేసుకుంటున్నదని సోనియా గాంధీ ఆరోపించారు. ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధానిమోడీ కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించినా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ప్రచారంచేస్తుందని సోనియా అన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే స్తంభింపచేసిన పార్టీ ఖాతాలను పునరుద్ధరించాలని మల్లిఖార్జున్‌ఖర్గే కోరారు. ఎన్నికల సమయాన్ని చూసి కావాలనే ఇలా వ్యవహరించారని ఖర్గే మండిపడ్డారు.

## పవన్ భేటీ

>> చిన సంగతి విదితమే.. అయితే పెండింగులో ఉన్న అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ఇవాళో, రేపో విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది.. ఇదిలా ఉండగా ఈనెల 26 నుంచి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. అందుకు గానూ ఎన్నికల ప్రచారానికి సంబంధించి జనసేన అధినేత పవన్ ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం.. అంతే కాకుండా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం , ఎంపికైన అభ్యర్థుల జాబితాపై తుది కసరత్తు, ఉమ్మడి ప్రచార వ్యూహంపై ఇరు పార్టీల అధినేతల మధ్య కీలకంగా చర్చసాగింది.

## లిక్కర్ కేసులో ఇప్పటివరకూ 14 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీప్రభుత్వం రద్దుచేసిన వివాదాస్పద ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ ఇడి, సిబిఐ అధికారులు 14 మందిని అరెస్టుచేసారు. వీరిలో మొట్టమొదటిసారిగా ఆప్ కమ్యూనికేషన్స్ ప్రతినిధి విజయ్‌నాయర్‌ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్టుచేసింది. అంతకుముందు ఆప్ నేతలు సంజయ్‌సింగ్; బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఇదే కేసులో అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ఈడీ నలుగురిని అరెస్టుచేస్తే సిబిఐ బిజినెస్‌మాన్ అమిత్ అరోరాను అరెస్టుచేసింది.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:21/03/24

| DAY - SINGAM SERIES Dr No:231 | DAY - KUIL SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 225321 | 1st Prize Rs.100000/- 766467 |
| 2nd Prize Rs.7000/- 78166 | 2nd Prize Rs.7000/- 88412 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10849 21335 25728 29146 38628 | 30212 37102 56248 61420 73007 |
| 45791 57627 69323 71826 78394 | 79430 80882 85108 91514 96855 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1175 1208 2373 5475 6069 6442 6530 | 0987 1003 1127 1692 1770 5440 6636 |
| 7769 8306 9753 | 7011 7562 9646 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0136 0374 2050 2134 3912 5356 6262 | 0440 0502 5592 6650 6712 7033 7470 |
| 8881 9878 9939 | 8109 9101 9773 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1266 2271 3377 4410 5460 8602 | 0086 1346 2768 4351 6540 7990 9322 |
| 0183 1330 2426 3384 4516 5720 8615 | 0239 1549 2771 4400 6576 8031 9332 |
| 0299 1431 2461 3400 4578 5873 8646 | 0256 1582 2930 4519 6594 8184 9476 |
| 0594 1476 2493 3772 4585 6543 8750 | 0371 1584 2933 4620 6875 8206 9662 |
| 0650 1566 2594 3824 4604 6671 9015 | 0465 1629 3123 4786 6904 8217 9781 |
| 0657 1665 2635 3828 4632 7013 9235 | 0514 1741 3237 4854 6917 8339 9817 |
| 0740 1705 2865 3832 4688 7274 9277 | 0600 1782 3272 4873 7058 8495 9823 |
| 0886 1776 2915 4029 4845 7383 9281 | 0762 1845 3290 5147 7209 8552 9828 |
| 0924 1876 3006 4153 4886 7461 9492 | 0847 2311 3520 5215 7442 8577 9960 |
| 0937 1973 3066 4179 4984 7557 9700 | 0879 2334 3527 5235 7495 8816 9989 |
| 0942 1996 3178 4208 5101 7577 | 0923 2432 3787 5661 7585 8838 |
| 1067 2053 3184 4211 5112 7613 | 1043 2485 3801 5769 7590 8907 |
| 1089 2062 3221 4215 5140 7740 | 1081 2590 3846 6010 7707 9019 |
| 1125 2095 3233 4253 5166 8030 | 1200 2609 4059 6059 7908 9189 |
| 1228 2259 3245 4352 5264 8109 | 1269 2744 4198 6224 7955 9236 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:21/03/24

| DAY - ROSA SERIES Dr No:231 | DAY - DEAR SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 984882 | 1st Prize Rs.100000/- 542902 |
| 2nd Prize Rs.7000/- 84247 | 2nd Prize Rs.7000/- 69913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15817 15877 22069 27311 28112 | 09970 22426 23309 25212 31321 |
| 41270 47104 50484 62293 74328 | 60336 62438 64176 65243 92344 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0392 0800 1312 1629 2846 5789 6225 | 0003 0836 3777 4080 6342 6591 8110 |
| 6420 7877 8244 | 8589 8711 8779 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0518 1116 2490 2960 3223 4951 6118 | 0340 1930 4377 5131 5644 5656 5757 |
| 6941 9277 9761 | 6316 6692 7636 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 1393 2799 4729 5855 7943 9245 | 0064 1453 2642 3805 5682 7015 8635 |
| 0136 1520 2870 4801 5947 7968 9401 | 0076 1674 2643 3814 5795 7036 8663 |
| 0500 1638 3007 4810 6104 7990 9519 | 0291 1738 2774 4100 5903 7325 8682 |
| 0764 1778 3059 4839 6117 8007 9583 | 0379 1756 2816 4195 5922 7327 8723 |
| 0782 1789 3390 4841 6187 8226 9628 | 0547 1816 2908 4475 5923 7581 8729 |
| 0789 1813 3572 4842 6504 8265 9629 | 0567 1934 2930 4486 5963 7612 8814 |
| 0839 1846 3728 5035 6583 8271 9644 | 0625 1957 2985 4648 6049 7645 9051 |
| 0922 2026 3735 5194 6752 8578 9735 | 0893 2048 3027 4676 6102 7719 9133 |
| 0975 2044 3754 5222 6969 8587 9859 | 1040 2105 3096 4860 6165 7846 9167 |
| 1083 2057 4103 5318 7057 8598 9891 | 1181 2140 3177 5181 6177 8111 9669 |
| 1178 2170 4237 5366 7320 8744 | 1231 2215 3245 5275 6257 8176 |
| 1191 2239 4332 5523 7474 8821 | 1294 2330 3306 5290 6404 8254 |
| 1235 2484 4408 5573 7530 8842 | 1326 2348 3648 5317 6815 8267 |
| 1303 2546 4615 5628 7561 8914 | 1397 2530 3712 5372 6819 8304 |
| 1368 2558 4673 5689 7903 9033 | 1430 2582 3717 5619 6873 8605 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:21/03/24

| DAY - THANGAM SERIES Dr No:231 | DAY - VAIRAM SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.100000/- 176736 | 1st Prize Rs.50000/- 831693 |
| 2nd Prize Rs.7000/- 34060 | 2nd Prize Rs.7000/- 69740 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00468 07401 10147 17782 28363 | 18118 30950 39416 52610 59408 |
| 54284 60938 86057 88173 98925 | 61661 74163 81940 87577 95059 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1880 2390 2624 2787 3657 3845 6989 | 1041 1064 1504 1928 5592 6690 7437 |
| 7482 8563 8792 | 7948 8222 9350 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0007 1537 2037 4480 4582 4600 5471 | 0381 1045 1318 1683 2653 2670 5724 |
| 6064 8592 9622 | 7012 7024 8633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0171 1102 2806 4270 5998 7618 8734 | 0144 2163 3565 4949 6363 7713 8998 |
| 0206 1135 2834 4275 6136 7633 8863 | 0256 2285 3628 5053 6434 7911 9142 |
| 0236 1161 2922 4355 6148 7680 9011 | 0348 2459 3651 5065 6462 7914 9180 |
| 0283 1457 2992 4609 6198 7768 9019 | 0412 2491 3652 5128 6480 8035 9275 |
| 0378 1752 3021 4825 6421 7771 9027 | 0933 2568 3753 5333 6647 8069 9464 |
| 0399 1835 3269 4899 6550 7926 9193 | 1070 2625 3834 5392 6928 8070 9733 |
| 0435 1961 3420 5016 6565 8087 9319 | 1299 2628 4089 5397 6968 8087 9812 |
| 0437 1972 3464 5235 6600 8200 9392 | 1347 2699 4140 5526 7003 8179 9856 |
| 0539 2075 3494 5273 6694 8203 9781 | 1352 2824 4184 5668 7080 8274 9957 |
| 0606 2209 3501 5374 6752 8284 9963 | 1452 2873 4264 5768 7129 8336 9968 |
| 0626 2398 3627 5382 6796 8405 | 1564 2966 4449 5792 7249 8380 |
| 0748 2466 3676 5420 7204 8584 | 1658 2969 4642 5920 7289 8796 |
| 0777 2529 3685 5470 7272 8613 | 1695 3163 4649 6008 7355 8824 |
| 0800 2570 3688 5668 7343 8642 | 1721 3228 4665 6324 7489 8879 |
| 0850 2597 4144 5851 7499 8695 | 2057 3307 4846 6343 7524 8942 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:21/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:231 | DAY - MANI SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635220 | 1st Prize Rs.50000/- 475272 |
| 2nd Prize Rs.7000/- 31012 | 2nd Prize Rs.7000/- 16602 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31340 36131 39359 58316 70641 | 21469 22045 25593 29513 33312 |
| 73901 80744 87160 88577 91825 | 35715 67191 74240 79959 80151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0386 1283 3615 5752 5805 7518 8277 | 0647 2039 2334 3269 4021 4713 5308 |
| 8892 8970 9105 | 6557 7452 9487 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2165 2927 3135 3196 3553 5126 6747 | 0004 0030 1543 2720 3434 4920 6675 |
| 7972 8476 9247 | 6874 9736 9892 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0134 0980 2568 4403 5596 7049 8755 | 0001 1743 3797 4899 6122 7485 8654 |
| 0144 1029 2665 4576 5684 7245 8854 | 0008 1848 3815 4938 6151 7620 8677 |
| 0178 1032 2687 4661 5796 7308 8950 | 0066 1873 3887 5018 6187 7671 8781 |
| 0193 1177 2787 4778 5860 7504 8963 | 0344 1986 4018 5049 6391 7678 8857 |
| 0212 1213 2789 4795 6026 7714 8972 | 0467 2361 4063 5146 6537 7798 9012 |
| 0218 1308 2957 4843 6265 7723 9035 | 0826 2462 4113 5327 6579 7909 9380 |
| 0286 1390 2984 4844 6337 7747 9140 | 0922 2570 4137 5331 6720 8033 9434 |
| 0408 1553 3003 5062 6344 7799 9214 | 1008 2594 4423 5398 7050 8057 9919 |
| 0545 1607 3320 5144 6403 7850 9332 | 1085 3108 4476 5427 7057 8087 9979 |
| 0591 1872 3478 5147 6405 7855 9472 | 1111 3207 4494 5506 7076 8107 9980 |
| 0600 2012 3613 5199 6424 8062 | 1375 3237 4657 5660 7124 8200 |
| 0633 2055 3786 5238 6440 8142 | 1441 3472 4729 5664 7253 8319 |
| 0789 2145 3885 5328 6475 8262 | 1630 3527 4738 5669 7288 8416 |
| 0842 2310 4005 5416 6894 8457 | 1654 3642 4819 5800 7312 8446 |
| 0898 2555 4100 5451 6895 8551 | 1698 3770 4865 5846 7471 8473 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:21/03/24

| DAY - KUMARAN SERIES Dr No:231 | DAY - VISHNU SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.50000/- 366749 | 1st Prize Rs.50000/- 742328 |
| 2nd Prize Rs.7000/- 52719 | 2nd Prize Rs.7000/- 83878 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10118 35958 39443 54417 73377 | 06757 07803 24119 25831 28915 |
| 84986 88776 90720 96569 98808 | 30557 74386 88905 97409 98900 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1833 3372 4343 5148 5590 6159 6229 | 0716 1071 2487 4374 7059 7699 7758 |
| 7184 7610 7755 | 8244 8700 9676 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1122 2502 2611 4142 8227 8652 9146 | 0687 2341 3434 3873 4365 4465 5710 |
| 9201 9531 9798 | 5758 7173 9702 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0182 2133 3397 5322 6860 8119 9389 | 0102 1295 2629 4074 5213 6537 9104 |
| 0183 2215 3603 5692 6903 8156 9497 | 0121 1394 2910 4178 5231 6584 9167 |
| 0318 2346 3640 5841 6993 8228 9504 | 0128 1435 2964 4355 5409 6664 9376 |
| 0637 2471 3641 5844 7150 8235 9559 | 0199 1558 2976 4521 5430 6993 9427 |
| 0762 2645 3683 5862 7183 8324 9682 | 0213 1785 3202 4551 5621 7029 9449 |
| 0797 2666 3831 5865 7360 8355 9694 | 0261 1814 3226 4646 5896 7181 9456 |
| 0956 2680 3848 6007 7402 8531 9758 | 0339 1831 3252 4699 5903 7602 9556 |
| 0994 2892 4010 6065 7521 8540 9903 | 0443 2029 3267 4730 6035 8068 9779 |
| 1082 2913 4248 6178 7682 8688 9910 | 0472 2069 3387 4789 6041 8128 9965 |
| 1108 2938 4302 6182 7812 8703 9998 | 0578 2098 3772 4967 6120 8361 9990 |
| 1480 2951 4392 6280 7824 8731 | 0670 2304 3806 5034 6126 8582 |
| 1667 2997 4629 6550 7923 8734 | 0762 2312 3915 5064 6142 8595 |
| 1721 3044 4840 6689 7967 9137 | 0807 2433 3930 5128 6376 8684 |
| 1731 3153 5200 6739 8083 9226 | 1168 2488 3970 5134 6384 8989 |
| 1766 3348 5214 6776 8116 9270 | 1273 2539 4066 5169 6502 9094 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:21/03/24

| SWARNALAXMI SERIES Dr No:231 | DAY - LION SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321930 | 1st Prize Rs.50000/- 153853 |
| 2nd Prize Rs.7000/- 65929 | 2nd Prize Rs.7000/- 31331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19578 21671 32406 43260 43944 | 18317 29490 42546 53300 64115 |
| 54427 65268 76939 87554 98406 | 64971 75597 86141 86642 97126 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2933 4016 4119 5164 5788 6956 8844 | 0908 1533 2467 3061 3105 4794 5617 |
| 9797 9932 9987 | 6570 6600 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 1265 2631 5692 5810 6584 7584 | 2035 2654 3698 5311 5880 6288 7108 |
| 7791 8561 9493 | 7154 8499 9805 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1348 3160 4437 5948 7198 9320 | 0075 1301 2412 3903 5566 7493 8979 |
| 0108 1649 3405 4450 5968 7255 9411 | 0127 1408 2425 3999 5770 7718 9044 |
| 0835 1657 3411 4680 6027 7304 9480 | 0128 1431 2463 4085 5794 7753 9240 |
| 0854 1658 3457 4875 6277 7519 9540 | 0181 1440 2611 4088 5874 7777 9295 |
| 0898 1695 3474 4903 6363 7525 9684 | 0182 1518 2705 4176 5933 7806 9628 |
| 0993 1811 3652 4915 6487 7563 9824 | 0292 1626 2732 4333 5937 8114 9635 |
| 1009 1888 3666 5022 6499 7756 9837 | 0344 1660 2768 4484 6220 8143 9744 |
| 1096 1925 3713 5095 6573 7853 9928 | 0388 1661 2814 4658 6225 8213 9880 |
| 1122 2426 3752 5186 6594 7874 9937 | 0394 1751 2935 4718 6296 8229 9907 |
| 1142 2515 3902 5327 6770 8213 9972 | 0473 1865 3080 4785 6607 8234 9983 |
| 1192 2542 4128 5491 6891 8222 | 0474 1921 3792 4899 7033 8236 |
| 1205 3049 4296 5632 6918 8489 | 0515 2184 3807 5006 7115 8436 |
| 1257 3066 4334 5645 6931 8715 | 0532 2227 3814 5174 7272 8486 |
| 1267 3127 4354 5752 7061 8978 | 0852 2332 3839 5287 7303 8703 |
| 1326 3148 4392 5794 7147 8998 | 1187 2366 3874 5376 7339 8936 |

## లిక్కర్‌పాలసీలో కుట్రదారు కేజ్రీవాల్: ఇడి

**న్యూఢిల్లీ,మార్చి 21:** ఢిల్లీ లిక్కర్‌పాలసీలో అవకతవకలు, అవినీతికి కుట్రదారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు ప్రకటించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయమ్‌సింగ్ వంటివారితో కేజ్రీవాల్ పథకం ప్రకారం అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని, ఈకేసులో కేజ్రీవాల్ కుట్రదారుడుగా ఇడి అధికారులు ఆరోపించారు. దక్షిణాది లిక్కర్ లాబీకి ప్రయోజనాలు కలిగించేవిధంగా మద్యం పాలసీని రూపొందించారని, ఇడి అధికారులు ఈకేసును సౌత్ లాబీగా వర్ణించారు. అందుకు ప్రతిగా దక్షిణాది లాబీ ఆప్‌కు 100 కోట్లు ముడుపులు ఇచ్చేటట్లు ఒప్పందం జరిగిందని ఆరోపించింది. సాక్షులుగా వచ్చిన వారి కొందరినోట కేజ్రివాల్‌పేరు కూడా వచ్చిందని, ఇడి తన రిమాండ్ నోట్‌లోను, ఛార్జిషీట్లలో కూడా నప్రకటించింది. ఈకేసులో ప్రధానంగా విజయ్ నాయర్ అనే నిందితుడు పదేపదే ఎక్కువసార్లు కేజ్రీవాల్ కార్యాలయంలోనే తిష్టవేసారని, లిక్కర్ వ్యాపారులకు ఢిల్లీ లిక్కర్‌పాలసీ గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఇండోస్పిరిట్ ఓనర్ సమీర్ మహేంద్రుకూడా కేజ్రీవాల్‌ను కలిసారని ఇడి తన ఛార్జిషీటులో వెల్లడించింది. దక్షిణాది లాబీలో మాగుంట రాఘవ మొదటి నిందితుడని, ఇపుడు సాక్షిగా ఉన్నారని, లిక్కర్‌పాలసీ గురించి మరింతగా తెలుసుకునేందుకు ఆయన తండ్రి వైఎస్‌ఆర్‌పార్టీ నేత కేజ్రీవాల్‌ను కూడా కలిసారని ఇడి ఆరోపణలుచేసింది. ఈకేసులో సిసోడియా మాజీ కార్యదర్శి సి అరవింద్‌తన సాక్ష్యం ఇస్తూ ఒక మంత్రుల బృందం ముసాయిదాను తనకు ఇచ్చిందని సిసోడియానుంచి తనకు వచ్చినట్లు చెప్పారు. తనకు ఇచ్చిన పత్రాల ఆధారంగా తనను గ్రూప్‌ఆఫ్ మినిస్టర్స్ నివేదికగా రూపొందించి ఇవ్వాలని కోరారని ఈడీ అధికారులు తమ అభియోగపత్రంలో వివరించారు.

## డ్రగ్స్ పట్టివేత

>> డ్రగ్స్‌ను నింపి విశాఖ పోర్టుకు కన్సింగ్ కంపెనీకి తీసుకువచ్చినట్లు సిబిఐ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఇంటర్ పోల్ నుంచి వచ్చిన సమాచారంతో విశాఖ షిప్ యార్డులో సిబిఐ దాడులు నిర్వహించింది. ఈ డ్రగ్స్‌ను బ్రెజిల్ నుంచి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎవరు ఈ డ్రగ్స్‌ను ఎక్కడకు తీసుకెళ్లడానికి విశాఖ పోర్టుకు తీసుకు వచ్చారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ విలువ వేల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిసింది.

## రాజీ పడొద్దు

>> విడివిడిగా మాట్లాడి,ఆయా ఘటనలకు దారి తీసిన అంశాలపై వివరణ తీసుకున్నారు.శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీలను ఆయన ఆదేశించారు.జరిగిన ఘటనలను బట్టి గమనిస్తే పోలీసు నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు.ఆయా అంశాల మూలలను ఎందుకు గుర్తించలేదు, రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు.మాచర్ల నియోజకవర్గం సుదీర్ఘకాలం నుంచి సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్న విషయాన్ని తీవ్రంగా ఎందుకు పరిగణించలేదని ప్రశ్నించారు.ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేసారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఇసి నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఆయా ఘటనలపై ఇచ్చిన వివరణల నివేదికలను సిఇఒ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత నిబంధనల ఉల్లంఘన,వివిధ స్వాధీనాలకు సంబంధించి మొత్తం 385 కేసులు నమోదు చేసామన్నారు.రూ 1,60కోట్లు విలువైన మద్యం, రూ.80లక్షల నగదు, రూ.కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, ఉచితంగా పంపిణీ చేస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యం ఉత్పత్తి, విక్రయాలపై రోజు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.గత ఏడాది ఇదే రోజుకు ఉన్న ఉత్పత్తి నిల్వల కంటే మించకుండా చూస్తున్నామన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామన్నారు.దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1173 ఫ్లయింగ్ స్క్వాడ్లు పనిచేస్తున్నాయన్నారు.

మొత్తం 1307 ఫిర్యాదులు అందగా,వాటిలో 40 మినహా అన్ని పరిష్కరించా మన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందు ఏ కార్యక్రమానికైనా అనుమతి తప్పనిసరి అన్నారు. సువిధ యాప్ ద్వార అనుమతులను పొందొచ్చు అన్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి 392 దరఖాస్తులు అందాయన్నారు.

## సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

>> ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది.ఈ విషయంలో ఎటువంటి ఆందోళన అవసరంలేదని,అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఎపి ప్రభుత్వం ప్రకటించింది.ఈ క్రమంలో సింగిల్ బెంచి తీర్పును ఎపిపిఎస్సీ డివిజన్ బెంచి ఎదుట సవాల్ చేసింది. ధర్మాసనం సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరింది.మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకన చేసిన సిసి కెమెరా పుటేజీని బెంచికీ సమర్పించింది.సింగిల్ బెంచి ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ క్షుణంగా విచారణ జరిపారు.ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు.అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

### వారం - వర్జ్యం

**తేది: 22-03-2024,శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి పూర్తి , మఖ తె 4:27
వ,మ 02:56 -4:45,
దు:ఉ 08:45 - 09:34,2) మ 12:47-1:36
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

### వార్తాఫలం

**మేషం**: వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మిథునం**: పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**కర్కాటకం**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**సింహం**: సంఘంలో గౌరవం పెరుగుతుంది.దైవదర్శనాలు చేసుకుంటారు.

**కన్య**: నూతన వస్తువులు, వస్త్రాలు విలువైన ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.

**తుల** : చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**వృశ్చికం**:ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**ధనుస్సు**: శ్రమాధిక్యం. పనులలో తొందరపాటు వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**మకరం** : కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.రాజకీయ వైరవీలు లాభిస్తాయి.

**కుంభం**:దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మీనం**: సన్నిహితుల సహాయంతో వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

22-3Pg3exHMNWJQE.qxd:22-3Pg3exHMNWJQE.qxd 01/01/01 6:24 AM Page 1



## హోలీ పండుగకు 540 ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 21 ప్రభాతవార్త** ప్రస్తుత హోలీ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ 540 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గత ఏడాదిలో 321 హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడిపిన రైల్వే శాఖ, ఈ ఎడారిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 219 ప్రత్యేక రైలు సర్వీసులను కలిపి మొత్తం 540 పండుగా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. జోన్‌ల వారీగా నడుపుతున్న రైళ్ల వివరాలు ఇలా ఉ న్నాయి. సెంట్రల్ రైల్వే జోన్ లో 88, ఈస్ట్ సెంట్రల్ రైల్వే -79, ఈస్ట్రన్ రైల్వే-17, తూర్పు తీర రైల్వే-12, నార్త్ సెంట్రల్ రైల్వే-16, నార్త్ ఈస్ట్రన్ రైల్వే-39, ఈశాన్య రైల్వే-14, నార్థన్ రైల్వే అత్యధికంగా-93, నార్త్ వెస్ట్రన్ రైల్వే-25, దక్షిణ మధ్య రైల్వే-19, సౌత్ ఈస్ట్రన్ రైల్వే 34, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-04, సదరన్ రైల్వే-19, నైరుతి రైల్వే-06, వెస్ట్ సెంట్రల్ రైల్వే-13, పశ్చిమ మధ్య రైల్వే-62 చొప్పున దేశ వ్యాప్తంగా మొత్తం 540 హోలీ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు.



## జగన్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆరోగ్యవిపత్తు

### - పేదల ఆరోగ్యంతో చెలగాటం - పెండింగ్‌లో 'ఆరోగ్యశ్రీ' బిల్లులు రూ.1,500 కోట్లు - బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి కమీషన్లు దోచుకున్న సర్కార్ - మాజీ మంత్రి ఆలపాటి రాజా

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యో నారాయణలో. హరి. అనే నానుడిని పూర్తిగా నిర్వీర్యంచేసిన సిఎం దేశం మొత్తం మీద జగన్‌రెడ్డి ఒక్కరే అని ఆయన మాటలు కోటలు దాటతాయని, చేతలు మాత్రం చేతులు కూడా దాటవని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటిరాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి నిర్లక్ష్యతో రాష్ట్రంలో వైద్యవిపత్తు తలెత్తిందని అన్నారు. దేవుని దయ, పేదల కోసమే నేను వచ్చాఅంటూ. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య సురక్ష కింద ఇంటింటికీ వైద్యం కేవలం ఎన్నికల స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు. పిహెచ్‌సిల్లో కనీసం సిబ్బంది లేరని, వైద్యులు లేరని అన్నారు. జ్వరం బిళ్లలు కూడ దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు. టిడిపి హయాంలో నెలకొల్పిన డయాలసిస్ కేంద్రాలను కూడ మూసివేశారంటే,, వైద్యఆరోగ్యశాఖ ఎలా పనిచేస్తుందోఅర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆరోగ్యశ్రీతో పేదలకు ఆరోగ్యం అంటూ భారీ ప్రకటనలకు కోట్లు ఖర్చుచేసిన జగన్‌రెడ్డి పథకం ద్వారా ఒక్క పేదవాడికైనా ఉచిత వైద్యం అందించారా? అని ప్రశ్నించారు.. పేదల ఆరోగ్యంపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1500 కోట్లు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు.. బిల్లులు రాక వైద్యంచేసేందుకు ఆసుపత్రులు ముందుకు రాకపోవటంతోపేదల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించటానికి మనసురాని జగన్‌రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లకు మాత్రం అప్పులు తెచ్చి, మరీ కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు.. ఎలక్షన్ కోడ్‌కు 10 రోజుల ముందు తన అస్మదీయ కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి అక్షరాలా రూ.6,500 కోట్లు చెల్లించి కమీషన్లు అందుకున్నారని దుయ్యబట్టారు.. బిల్లుల చెల్లింపు కోసం ఏకంగా రూ.4,700 కోట్లు అప్పు తెచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 15వ ఆర్థిక సంఘం 2023-24 కింద రూ.514 కోట్లు నిధులిస్తే, కేవలం రూ.25 కోట్లుమాత్రమే విడుదల చేసి మిగిలిన సొమ్ము దారి మళ్లించేశారన్నారు. అభయహస్తం నిధులు రూ.21.18 కోట్లు జగన్‌రెడ్డి దారిమళ్లించింది నిజం కాదా? అని ప్రశినంచారు.. గతంలో చంద్రబాబు , ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తే, జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో ప్రచారమే తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ ఐదేళ్లలో పేదలకు చేసిన ఒక్క మంచి పనైనా చేశానని జగన్‌రెడ్డి చెప్పగలరా? అని అన్నారు.

## తిరుమల సమాచారం

### తెప్పపై మూడు ప్రదక్షిణలు చేసిన శ్రీకృష్ణుడు



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సాలకట్ల తెప్పోత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవమూర్తులు తెప్పపై పుష్కరిణిలో మూడుప్రదక్షణలు చేశారు. పుష్కరిణిలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్ప ముందుకు కదిలింది. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, విఎస్ఒ నందకిశోర్, గిరిధర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కాగా నేటి నుండి మూడురోజులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై పుష్కరిణిలో ప్రదక్షణలు చేయనున్నారు.

## శ్రీవారి సేవలో నారా లోకేష్ కుటుంబం

### - దేవాన్ష్ పేరున ఒకరోజు అన్నదానం



**తిరుమల, మార్చి 21ప్ర భాత వార్త ప్రతి నిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధా న కార్య దర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా లోకేష్, తల్లి నారా భువనేశ్వరి, సతీమణి నారా బ్రాహ్మణి ఇతర కుటుంబసభ్యులతో ఇష్టదైవమ్ తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సాంప్రదాయదుస్తులు ధరించి ఆలయంలోనికి ప్రవేశించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుతో సాదాసీదాగా వీరంతా ఈ దఫా స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకత. ఎక్కడా ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పరిమిత సంఖ్యలో వచ్చారు. తొలుత ద్వజస్తంభం మొక్కిన లోకేష్ ,బ్రాహ్మణి, దేవాన్ష్ అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ప్రతి ఏడాది దేవాన్ష్ పుట్టిన రోజున తిరుమలేశుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఎన్నికల కోడ్‌తో కేవలం పార్టీ శ్రేణులకే పరిమితమయ్యారు.

లోకేష్ వెంట ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తిరుపతి నాయకులు నరసింహయాదవ్, సుగుణమ్మ, రవినాయుడు, హేమాంబరదరనాయుడు తదితరులు ఉన్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం వితరణకు 38లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఒకరోజు పూర్తిగా దేవాన్ష్‌పేరున అన్నప్రసాదం వితరణ జరుగుతుంది.

ఉదయం వేళ భక్తులకు స్వయంగా నారా లోకేష్, బ్రాహ్మణి,కుమారుడు కలసి అన్నప్రసాదాలు వడ్డించారు. భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను తెలుసుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత భూవరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్ పేరున పూజలు చేసి, తీర్థప్రసాదాలు, శఠారితో ఆశీర్వదించారు.

## టెన్త్ పరీక్ష రాస్తున్న నకిలీ విద్యార్థి అరెస్ట్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడ అజిత్ సింగ్ నగర్ పరిధిలోని ఓ విద్యాసంస్థలో నిర్వహిస్తున్న ఒపెన్ టెన్త్ పరీక్షను రాస్తున్న నకిలీ విద్యార్థిని ఆ ఎగ్జామ్ సెంటర్ ఇన్విజిలెటరు పట్టుకున్నారు. పట్టుబడిన విద్యార్థి వేరొకరిని పరీక్షను తాను రాస్తుండగా హాల్‌టిక్కెట్‌పై ఫోటోను,అతన్ని పరిశీలించిన ఇన్విజిలెటరు గమనించారు.అతని నుంచి ప్రశ్నా పత్రం, అన్సరేషీట్‌ను, హాల్‌టిక్కెట్ స్వాధీనం చేసుకున్నారు. పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మికి అతన్ని అప్పగించారు.అతను తన స్నేహితుని కోసం అతని బదులుగా పరీక్ష రాస్తున్నట్లు అంగీకరించాడు.ఈ వ్యవహారంపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మి తెలిపారు. సార్వత్రిక పాఠశాల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఈ రకమైన తప్పిదాలు నగరంలో అధికంగా జరుగుతున్నాయి.

## తిరుపతి టిక్కెట్‌పై తేల్చేసిన లోకేష్ !

### - జనసేన అభ్యర్థి పోటీ చేస్తారని నిర్ధేశం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి పార్టీల జనసేన ప్రతిపాదించిన అభ్యర్థి పోటీ చేస్తారని తెలుగుదేశం యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఎన్నికల పొత్తులో భాగంగా తిరుపతి స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించిన విషయం విదితమే. ఈ మేరకు తిరుపతిలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఒకింత అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు తిరుమలలోని అతిధి గృహంలో జరుపుకున్న లోకేష్ అనంతరం జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును పిలిపించుకుని మాట్లాడారు. తిరుపతి స్థానం ఎంతో ప్రతిష్టాత్మకమని, అందరినీ కలుపుకుని పనిచేయాలని, సీటు గెలవాలని స్పష్టం చేశారు. టిడిపి శ్రేణులు కూడా కలసి పనిచేసి, జనసేన అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఆరణితో మాట్లాడి బెస్టాఫ్ లక్ అంటూ కరచాలనం చేశారు. అయితే తిరుపతి విమానాశ్రయంలో లోకేష్‌ను తిరపతి ఇన్‌చార్జి సుగుణమ్మ కలసి తనకు టిక్కెట్ అంశంపై ,జనసేనలో చేరికపై చర్చించారు. రాజకీయాల్లో ఇలాంటివి సహజమేనని, అందరూ కలసి గెలిపించాలని, అధికారంలోకి రాగానే కష్టపడిపనిచేసిన అందరికీ సముచితన్యాయంచేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానాలు నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ ఫర్నస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 20లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ డిడిని అందించారు.

## ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి అగ్నిబాణ్ ప్రయోగం మళ్లీ వాయిదా

**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు వారితో భాగస్వామ్యం చేసుకొని ఇటీవల రాకెట్లు, ఉపగ్రహాల నిర్మాణం చేపడుతోంది. అయితే ఏకంగా ఒక లాంచ్‌ప్యాడ్‌నే వారు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో సముద్ర తీరం ఒడ్డున తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022 నవంబర్‌లోనే ఈ మినీ లాంచ్ ప్యాడ్‌ను నిర్మించింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అంతకుముందే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ వారు శ్రీహరికోట నుంచి వారి ప్రైవేటు రాకెట్‌ను ప్రయోగించారు. అది విజయవంతమైంది. అయితే స్కైరూట్ వారి రాకెట్ ప్రైవేటుదే అయినప్పటికీ షార్‌లో ఇస్రో వారి లాంచ్‌ప్యాడ్ నుంచి దాన్ని ప్రయోగించారు. అగ్నికుల్ వారు రూపొందించిన అగ్నిబాణ్ ప్రయోగం మాత్రం ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచే ప్రయోగించ తలపెట్టారు. దాదాపు ఒకటిన్నర ఏడాదిగా ఈ అగ్నిబాణ్ ప్రయోగం జరగలేదు. మధ్యలో జరిగిన ప్రతి రాకెట్ ప్రయోగ సమయంలోను ఇస్రో ఛైర్మన్‌ను మీడియా వారు ఈ ప్రయోగం గురించి ప్రశ్నిస్తుండేవారు. అయితే ఇంత కాలానికి శుక్రవారం ఉదయం దీన్ని ప్రయోగించాలని తలపెట్టారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఇందుకు తమవంతు సాయాన్ని అందించడానికి ముందుకొచ్చారు. ఛైర్మన్ బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచి గురువారమే షార్‌కు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందింది. అయితే ఏమయిందో కాని అగ్నిబాణ్ ప్రయోగం మరోసారి వాయిదా పడింది. మరో నాలుగు రోజుల్లో దీనికి సంబంధించిన ఖచ్చితమైన సమయాన్ని ప్రకటిస్తామని ఇస్రో వర్గాలు అంటున్నాయి. అగ్నికుల్ సంస్థ వారు మాత్రం అప్పట్లో విడుదల చేసిన రెండు మూడు ఫొటోలు తప్ప మళ్లీ ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలు అందించలేదు. తమిళనాడు మీడియా వారు ఇటీవల కులశేఖరపట్టణం కొత్త రాకెట్ ప్రయోగ వేదిక గురించి ఆ రాష్ట్రానికే చెందిన అగ్నికుల్ వంటి ప్రైవేటు స్టార్టప్‌ల గురించి కథనాలు వేస్తున్నారు కాని వారు కూడా అగ్నిబాణ్ గురించిన పూర్తి సమాచారం ఇవ్వలేకపోతున్నారు. మొత్తంమీద ఈ ప్రయోగం షార్ నుంచి జరిగిన తర్వాత ప్రైవేటు వారి వల్ల మరింత వాణిజ్య లాభాలు ఆర్జించే అవకాశం లేకపోలేదు. మొత్తంమీద ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయో దశతో నింగికి ఎగురుతుందని, త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ 6కెఎన్ సెమీ క్రయోదశ సాయంతో అగ్నిబాణ్ రాకెట్ భూమి నుంచి నిట్టనిలువుగా నింగి వైపు దూసుకెళుతుందని అప్పట్లో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గతంలో సింగిల్ స్టేజ్ రాకెట్లు భూమి నుంచి ఏటవాలుగా ప్రయోగించే వారు. ఈ సారి అలాకాకుండా నిట్టనిలువుగా రాకెట్ వెళ్లడం కూడా ఒక కొత్త అనుభూతిగా పేర్కొంటున్నారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో రూపొందించారు. 700 కిలోమీటర్ల ఎత్తుదాకా వెళ్లి అక్కడ శాస్త్రవేత్తలు నిర్ధారించిన పరిశోధనలు ముగించే సామర్థ్యం కలిగి ఉంది. ప్రైవేటు సంస్థ వారికి ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఈ పరిశోధనల్లో తమ వంతు సాయం అందించనున్నారు.




శ్రీహరికోటలో ప్రయోగానికి కొంతకాలంగా సిద్ధంగా ఉంచిన అగ్నిబాణ్ రాకెట్

## 99శాతం హామీల అమలంటున్న జగన్ మాటలు బూటకం

### గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సిఎం జగన్‌రెడ్డి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.. ప్రతిపక్షనేతగా జగన్ నాడు ఇచ్చిన 99 హామీలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రశినంచారు. మళ్లీ ఓట్లుఅడగటానికి వసునతన్న జగన్‌రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి అంటూ

చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకం అని అన్నారు.

విశ్వసనీయతపై అతని కబుర్లు అతిపెద్ద నాటకం అని పేర్కొన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేయటానికి వస్తున్న నువ్వు.. ముందు నీ గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కు.. అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు అంతరాయం

### - సుమారు రెండు గంటల పాటు కార్యాలయంలో సేవలు నిలిపివేత

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది.విజయవాడ అంబేద్కర్ స్మృతి వనం దగ్గరలో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఉంది.ఈ కేంద్రంలో గురువారం రెండుగంటల వరకు సేవలు నిలిచిపోయాయి,టెక్నికల్ ఇబ్బందులతో సర్వర్లు పనిచేయలేదు.దేశవ్యాప్తంగా ఇదే రకమైన సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు అధికారు తెలిపారు.దీంతో స్లాట్ బుక్‌చేసుకున్న పలువురు దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.విజయవాడ పాస్‌పోర్టు కేంద్రంలో రోజుకు 550 నుంచి 600 అభ్యర్దులకు స్లాట్లు ఇస్తున్నారు.ఆ రోజు నిర్దేశిత స్లాట్లును అనుసరించి అభ్యర్దుల దరఖాస్తులను పరిష్కరిస్తున్నారు.టెక్నికల్ సమస్యలతో ఈ రోజు నమోదు కావాల్సిన పాస్‌పోర్టు మంజూరు వివరాల పరిశీలన,నమోదుకు అవకాశం చిక్కలేదు.వందల సంఖ్యలో స్లాటు బుక్‌చేసుకుని పాస్‌పోర్టుకు వివరాల నమోదుకు వచ్చిన అభ్యర్దుల ఆందోళనకు గురయ్యారు.ఈ క్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ అధికారి వారు ఆందోళనకు గురి కావొద్దని తెలిపారు.

## ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - సిట్టింగ్ ఎమ్మెల్యేకాకపోయినా వైఎస్సార్సీ అభ్యర్థిచే లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ - రాష్ట్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా పత్తిపాడు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి, మాజీ ఐఎఎస్ అధికారి పి.రామాంజనేయులుపై దాడి దుర్మార్గమని పేర్కొంటూ ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. ప్రత్తిపాడు వైకాపా అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ వలంటీర్లతో సమావేశాలు పెడుతూ ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సిట్టింగ్‌ఎమ్మెల్యేకాకపోయినా, పోలీసులు ఆయనకు ఎక్కడా లేని వినయవిధేయతలు ప్రదర్శిస్తున్నారని లేఖలోపేర్కొన్నారు.. ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి ప్రకటించిన రోజుకొంతమంది పోలీసులు వెళ్లి ఆయనకు పూలబొకేలతో శుభాకాంక్షలుతెలిపారన్నారు. ఎమ్డిఓ కార్యాలయంలో సైతం లబ్ధిదారులకు ఆయనచేత చెక్కులు ఇప్పించారని తెలిపారు. అటు తర్వాత స్వయం సహాయక బృందాల మహిళలకు చీరలు , బహుమతులు పంపిణీచేశారన్నారు. ఈనెల21న కిరణ్‌కుమార్ తన ఇంట్లో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన వలంటీర్లతో సమావేశం జరిపారని, సమాచారంతెలుసుకున్న టిడిపి అభ్యర్థి రామాంజనేయులు అక్కడకు వెళ్లారని, వలంటీర్లను ప్రలోభపెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని హితబోధ చేసిన రామాంజనేయులుపై కిరణ్‌కుమార్ తన మనుషులతో దాడిచేయించారన్నారు.

## తప్పిపోయిన భక్తుడి ఆచూకీ తెలపండి

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరుమలలో తప్పిపోయిన పశ్చిమబెంగాల్ మేదినపూర్ జిల్లా భక్తుడు మాలేరాయ్(35)ఆచూకీ తెలియజేయాలని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. గత ఏడాది నవంబర్5న స్కానింగ్ పాయింట్ వద్ద తప్పి పోయాడు. దీనిపై గురువారం మాలేరాయ్ కుటుంబసభ్యులు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440 796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.



## గురువుకు విశేషాభిషేకాలు: శనగపూలదండతో ఆకట్టుకున్న అలంకరణ

**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శన మిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణా మూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.

## టిడిపి అభ్యర్థులపై వైఎస్సార్సీ దాడులను నియంత్రించండి

### - ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడాలి - గుంటూరుజిల్లా ఎస్పీకి టిడిపి, జనసేన, బిజెపి నేతల వినతి

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నాయకులపై అధికార పార్టీనాయకుల దాడులను నియంత్రించాలి, ఎన్నికలు సజావుగా సాగేలా నియమ,నిబంధనలను అమలుచేయాలని కోరుతూ గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడికి టిడిపి,జనసేన, బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం గుంటూరు పార్లమెంట్ టిడిపి నేత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, మా అభ్యర్థిపై దాడిచేసి మాపైనే కేసులు పెడుతున్నారని అన్నారు. దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అరాచకాలకు అడ్డుకట్ట వేయకపోతే టిడిపి సొంత బలంతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై బుధవారం జరిగిన వైసిపి నేతల దాడిని ఖండిస్తున్నామని అన్నారు.. ఎన్నికల నిబంధనలపై స్పష్టమైన వైఖరిని అవలంభించాలని కోరారు. అధికార పార్టీ నాయకులు ఇదే తీరున దాడులకు తెగబడితే చూస్తూఊరుకోమని, తమదైన పద్ధతిలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైసిపి నాయకులు టిడిపినేత వాహనంపై దాడిచేసిన ఆధారాలు చూపిస్తున్నా..అధికారులు స్పందించకపోవటం ఏంటని ప్రశ్నించారు. ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, తనపై దాడులకు తెగబడి, వాహనాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవటం విడ్డూరమని ధ్వజమెత్తారు. చివరకు పోలీసు స్టేషన్‌కు వెళ్లినా తమకు రక్షణ లేనివిధంగా, పోలీసుల ముందే వైసిపి నాయకులు దాడులకు తెగబడ్డారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థిని డఆక్టర్ పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు టిడిపిఅభ్యర్థి మొహమ్మద్ నజీర్, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



గురువారం గుంటూరుజిల్లా ఎస్పీ తుషార్ దూడికి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని, ఆలపాటిరాజా, రామాంజనేయులు, జనసేన, బిజెపి నేతలు

## నేడు నెల్లూరు జిల్లాకు చంద్రబాబు రాక -పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్నబాబు



**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు రానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లా గోనుపల్లి హెలిపాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచిరోడ్డు మార్గంద్వారా వెంకగిరి నియోజకవర్గం పెంచలకోనలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని చంద్రబాబు దర్శించుకోనున్నారు. స్వామివారి దర్శనాంతరం సాయంత్రం 4.30 గంటలకు గోనుపల్లి హెలిపాడ్ నుంచి బయలుదేరి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.


ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థంచేసుకోవడమే.

-అలివర్ గోల్డ్‌స్మిత్

# ఏదీ పౌష్టికాహారం?

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యతవహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో, దళారుల పాలు ఏ మేరకు అవుతున్నదో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టిన విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. స్పష్టమైన ఆధారాలతో ఇలా అడ్డదారిలో తరలిపోతున్న పౌష్టికాహారం పట్టుబడినా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2020-21లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య ఎనభై కోట్లకు పైగా ఉంది. 2014లో పోలిస్తే ఇది ముప్పై శాతం అధికం. పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో దాదాపు మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు, పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం, తదితర కార్యక్రమాలు ఎన్నో కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107స్థానంలో ఉంది. ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు దాదాపు ముప్పైశాతంపైగా వయసుకు తగిన ఎత్తుకుపెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు. ముప్పైరెండుశాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు మహిళలు దాదాపు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు మూడువేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయలు వ్యయంతో ప్రత్యేకపథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా, సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. మధ్యదళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరతలేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో పరిశీలించినా లక్షలకోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికీ రెండుపూటల ఆకలి తీర్చేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నాం. మరొకపక్క పాఠశాలల్లో కనీసపారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్ల లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం సమస్యలను పెంచుతున్నాయి. సమగ్ర శిశుఅభివృద్ధిపథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉంది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇవన్నీ పాలకులకు తెలియందికూడా కాదు. అలాంటి పరిస్థితుల్లో పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

మనిషి విజయం ఆర్జించిన డబ్బును బట్టికాక సాధించిన మనశ్శాంతిని బట్టి ఉంటుంది.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# నీటి వనరుల అదృశ్యం ప్రాణికోటికి శాపం

*లోతైన భూ గర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పం టలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. పంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామ లం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం.*



సుంకవల్లి సత్తిరాజు

ఐక్యరాజ్యసమితి ప్రపంచ మానవాళికి ఉపయోగపడే అనేకకార్యక్రమాలను చేపడుతున్నది. అనేక విషయాలపై మేథోమధనంచేస్తూ, ముంచుకొస్తున్న సమస్యలపై ప్రపంచదేశాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నది. ఐ.రా.స వంటి అంతర్జాతీయ వేదికలు ప్రజలను వివిధ అంశాలపై భాగస్వామ్యం వహించేవిధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ముదావహం. ప్రస్తుత ప్రపంచాన్ని వేధిస్తూ, రాబోయే తరాలకు శాపంగా పరిణమించబోతున్న జలసమస్యపై దృష్టి సారించి, మానవాళిని రాబోయే నీటి సంక్షోభం నుంచి కాపాడవలసిన బాధ్యత ప్రపంచ దేశాల ప్రభుత్వాలపైన, అంతర్జాతీయ సంస్థలపైనా ఎంతైనా ఉంది. అధఃపాతాళానికి అడుగంటుతున్న జలవనరులు మానవ మనుగడకు ప్రమాద సంకేతాలు. ఆకాశ హర్మ్యాలు పెరిగిపోతున్నాయి. జనావాసాలు కాలుష్యంలో కూరుకుపోతున్నాయి. జనావసరాలకు తగిన జలవనరులు లేవు. ప్రపంచంలోని పలుదేశాలతోపాటు మనదేశంలో కూడా జలవనరులు అధఃపాతాళానికి చేరుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో మానవాళి మనుగడ ప్రశ్నార్థకమైపోయింది. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం. జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నా తరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే నేల, నీరు ఏర్పడ్డాయని చెబుతుంటారు. బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భూగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాతావరణ మార్పులతో, కాలుష్య కారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. యుద్ధాలతో, అశాంతితో, ఆకలితో, అధికజనాభాతో రోగాలతో ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరుకూడా సకల దుర్గంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ కల్పితమే. ముమ్మాటికీ మానవ తప్పిదమే అని చెప్పకతప్పదు. ప్రస్తుత 800 కోట్ల ప్రపంచ జనాభా మరింత పెరిగేసూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులను పెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగాయి. నీటి అవసరాలు పెరిగాయి. నీటి శాతం తరిగింది. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమైన మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని 'కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడంవలన సముద్రజలాలు ఉప్పుతోకూడుకుని నిరుపయోగంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5 శాతం నీటి వనరులతోనే మన అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఉపయోగించడానికి ఒక శాతం కంటే తక్కువ నీరు లభ్యమవుతున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్య లోపాల వలన అనేక అంటువ్యాధులు



ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మనదేశంలో 163 మిలియన్ల మందికిపైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారని 200 మిలియన్లకుపైగా ప్రజానీకం పారిశుధ్య సమస్యలతో బాధపడుతున్నారని, సురక్షితం కాని నీటిని వినియోగించడం వలన 20 శాతంపైగా వ్యాధులు ప్రబలుతున్నాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి, భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితి మందగించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసి ఉంటుంది. నాణ్యతాపరమైన తాగునీటి వినియోగంలో కూడా భారత్ వెనుకబడే ఉంది. అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటినాణ్యతా ప్రమాణాల్లో భారత్ అట్టడుగుస్థాయిలో, ఆందోళనకరమైన స్థితిలోఉందని తెలుస్తున్నది. కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఆహారం విషతుల్యంగా మారుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండి ఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతీ యేటా 3.5 మిలియన్ల మంది ప్రజలు నీటి నాణ్యతా ప్రమాణాల లోపం వలన తలెత్తుతున్న వ్యాధులకు మృత్యువాత పడుతుండడం గమనార్హం. పురుగుమందుల అవశేషాలతో, లోహాలతో తాగునీరు ప్రమాదకరమైన స్థాయికిచేరింది. పరిమితమైన జలవనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. మారిన ప్రమాణాల దృష్ట్యా స్వచ్ఛజలం అనే పదానికి బదులు సురక్షితజలం అనడంసబబు. ఆరోగ్యకరమైన నీరే తాగునీరు. వైరస్, బ్యాక్టీరియాలు ఇతర హానికారకాలు లేని తాగడానికి వీలైననీటిని ఆరోగ్యకరమైన జలం అనవచ్చు. శుద్ధిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన నీటిని అందించడమే ప్రపంచం ముందున్న సమస్య. తాగునీటితోపాటు, సాగునీరు, పరిశ్రమలు, ఫార్మారంగాలే కాకుండా ఇతర రంగాలన్నీ నీటిపై ఆధారపడి ఉన్నాయి. భవిష్యత్తులో నీటి అవసరాలు మరింత పెరగనున్న దృష్ట్యా, నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సూచించింది. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గుర్తించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే)జరిగింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030సంవత్సరం నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయక్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచినవిషయం అందరికీ ఆదర్శప్రాయంకావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళ ప్రజలు బావులుతవ్వి భూగర్భవర్షపు నీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగానదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు నీటికొరతకు పరిష్కారమార్గాలుచూపాలి. పట్టణీకరణ వలన ఏర్పడుతున్న నీటి కొరతను అధిగమించాలి. పట్టణాలకు వలసలను అరికట్టాలి. వ్యర్థజలాలను శుద్ధిచేసి వినియోగంలోకితేవాలి. లోతైన భూగర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. పంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువతెలియని జనంమనుగడ దుస్సాధ్యం. ●

# ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజల మాటేమిటి?

**తిప్పినేని రామదాసప్ప నాయుడు**

ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మపీఠం లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విచారణ ఎదుర్కోవాలి. ఆరోపణలు నిరూపితమైన తరువాత శిక్షార్హులే అంటూ చారిత్రాత్మక తీర్పు చెప్పడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ మధ్యనే గుజరాత్‌లో బాల్కినో కేసు విషయంలో జీవితఖైదు పడిన అత్యాచార నిందితులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టిన విషయాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా గర్హించి ఆ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఇలాగే రాజకీయ పార్టీలు సేకరిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల పద్ధతిని కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇటువంటి అసాధారణమైన తీర్పుల ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి భారత ఉన్నత న్యాయస్థానం అండగా ఉన్నదని మరోసారి నిరూపితమైంది. అయితే ప్రజాప్రతినిధులు అవినీతిపరులుగా మారడానికి ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజలది అసలైన తప్పు అని సర్వత్రా చర్చజరుగుతున్నది. లంచం ఇవ్వడంనేరం తీసుకోవడం నేరం అనే విధంగా 'ప్రజల ఓట్లకు నోట్లు ఇవ్వడం రాజకీయ నాయకులది తప్పు' ప్రజలు కూడా ఓటుకు నోటు ఆశించడం తప్పు అనే విధంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలని అనేకమంది భారత న్యాయవ్యవస్థను, పాలకులను అభ్యర్థిస్తున్నారు. తాజాగా హిమాచల్‌ప్రదేశ్‌లో కర్ణాటకలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో తమ పార్టీల అభ్యర్థులను ఓడించడానికి అవతలపార్టీల వ్యక్తుల నుండి డబ్బుతీసుకుని క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఎమ్మెల్యేగా గెలవడానికి 20 కోట్ల నుంచి 30 కోట్ల వరకు, ఎంపిగా గెలవడానికి 50 కోట్ల నుంచి 100 కోట్లు, ప్రధాన నగరాలలో కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి కోటి రూపాయలు, చివరకు గ్రామాలలో అతిచిన్న పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేయడానికి 10లక్షల నుంచి 20లక్షల వరకు ఖర్చు వెచ్చిస్తున్న సంస్కృతి నేటిరాజకీయ వ్యవస్థలో వ్రేళ్లూనుకుపోయింది. గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు తాము వెచ్చించిన సొమ్ము రాబట్టుకోవడానికి అనేక కోణాలలో అవినీతికి పాల్పడుతున్నారు. ఈ విధంగా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాల ఏర్పాటుకు, సి.ఎం, పిఎంలను ఆ కుర్చీల నుంచి దించడానికి ఇలా ఓటుకు నోటు అనే సంస్కృతికి అలవాటుపడ్డారు. నాలుగు నెలలక్రిందట తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి ఒక గ్రామంలో డబ్బు పంచి వెళ్లిన తరువాత మరోపార్టీఅభ్యర్థి అదే గ్రామానికి ప్రచారం కోసం వెళ్లినప్పుడు మీరు కూడా వారిలాగా డబ్బులు ఇవ్వాలని మూకుమ్మడిగా డిమాండ్ చేయడమే కాక కొన్నిచోట్ల ధర్నాలకు సైతం దిగారు. ఈ కోణంలో ఆలోచించినప్పుడు ఓటర్ల మనస్థత్వాన్ని ఏవిధంగాపరిగణించాలో అర్థంకాని దుస్థితి ఏర్పడింది. త్వరలో జరగబోయే సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలలో ఎంపిలుగా పోటీ చేసేవారికోసం ఆగర్భశ్రీమంతులను అన్ని పార్టీల అధినేతలు వెతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే జరగబోయే ఈ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఒక ఓటుకు 10వేల నుంచి 20 వేలవరకు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఓటుకు నోటు సంస్కృతి పోవాలి అంటే ప్రజలలో మానసిక చైతన్యం రావాలి. ఇలాగే పాలకులు, ఉన్నత న్యాయస్థానాలు కూడా పటిష్టమైన చట్టాలను తీసుకురావాలి. వాటిని అమలు చేసేవిధంగా కార్యాచరణ ఉండాలి. ఇలాగే ఎన్నికల కమిషనర్లు కూడా ఆనాటి శేషన్‌లాగా కఠినంగా వ్యవహరించాలి. ●

# ప్రజావాక్కు



## బడుల్లో బాలికలకు నోఎంట్రీ!

తాలిబన్ల పాలనలో ఉన్న అఫ్ఘానిస్తాన్ దేశంలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. బడిగంట మోగింది. విద్యార్థులు కూడా పాఠశాలలకు హాజరు కావడం మొదలైంది. అఫ్ఘాన్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరానికి ఒక రోజు ముందు విద్యాసంవత్సరం ప్రారంభమవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో మార్చి 20న అన్ని విద్యాలయాలు తెరుచుకున్నాయి. తాలిబన్ పాలకులు 2022 నుంచి సెకండరీ పాఠశాలల్లో బాలికలు చదువుకునేందుకు ఆంక్షలు విధించారు. వరుసగా మూడవ విద్యాసంవత్సరంకూడా ఈనిషేధం కొనసాగుతుందని విద్యామంత్రితెలిపారు. విద్యలో లింగవివక్ష తగదు. ప్రతి చిన్నారి విద్యకు అర్హులే. నాగరికత ఇంత అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఇటువంటి వింత నిబంధనలు ఏమిటో అర్థం కావట్లేదు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలి. బాలికలు పాఠశాలలకు వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కులవృత్తులను ఆదుకోవాలి

ప్రాచీన కులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతో వ్యయ, ప్రయాసలతో బొంతలు కుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

## పెద్దలను గౌరవించాలి

ఇటీవల కాలంలో మనదేశంలో కొంత మంది వ్యక్తులు మహాత్మాగాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మాగాంధీ తన జీవితం అంతా దేశానికి ధారపోశాడు. ఆయన ఆర్యవైశ్య సామాజిక వర్గం అయినా దేశంలో ఉన్న అందరూ కులస్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. దేశ ప్రజలందరి కొరకు స్వాతంత్ర్య పోరాటం చేశాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-ఎస్.రాజు, సూర్యాపేటజిల్లా

## యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనేఉంది. గత దశాబ్దకాలంలో 30 శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. 2019లో ది లానెసట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటి బయాటిక్స్ వాడేదేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం. ప్రాణాలు కాపాడే ఈమందులను ఇష్టానుసారంగా వినియోగించడంలో కూడా మనమేఅగ్రస్థానంలో ఉన్నాం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలోఆశయాలు కాస్తఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలను పరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోతీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ఉద్యోగుల రెగ్యులరైజేషన్


ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వివిధ స్థాయి ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వం గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చినప్పటికీ ఇంకా రెగులర్ స్కెల్ రాకపోవడం బాధాకరం. ప్రతి ఊరిలో కూరగాయల పందిళ్లు, గొర్ల షెడ్స్, కోళ్ల షెడ్స్ అలాగే భూములను చదును చేసి వ్యవసాయానికి యోగ్యంగా మార్చుకోవడంలో ఆ శాఖ సిబ్బంది పెంచే అవగాహన చాలా కీలకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఎర్రనెలలు లో వివిధ రకాల పండ్ల తోటలు పెట్టిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధిలో వీరి పాత్ర వేల కట్టలేనిది.

-భారత అవినాష్, జనగామ

# నిధుల కొరతతో ప్రగతిలేని విద్యారంగం

**జి.వెంకటేశ్వర రావు**

రెండువేల పద్నాలుగులో కేంద్రం ఎన్నికల సందర్భంగా కేంద్ర పాలకులు విద్యపై పెట్టుబడి అనేది ఉత్తమ ఫలితాలను ఇస్తుందని విద్యారంగానికి జిడిపిలో కొఠారి కమిషన్ సూచించిన విధంగా 6% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దశాబ్దకాలంలో 2014 నుండి 2024 మధ్య సరాసరి జిడిపిలో 0.44 శాతం నిధులు మాత్రమే ప్రతి సంవత్సరం కేటాయించడం జరిగింది. కానీ ఇదేకాలంలో కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతంకు తగ్గించారు. 14.5 లక్షల కోట్ల రూపాయలు రుణాలను రద్దుచేశారు. కార్పొరేట్ పన్నుల మినహాయింపులు, విద్యపై ఖర్చుతో పోల్చినట్లయితే ఈ నూతన సంస్కరణలయుగంలో పాలకుల ప్రాధాన్యత దేనికో అర్థమవుతుంది. ఈ పాలకులు కార్పొరేట్‌పట్ల చాలా పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారు. అది పేదల చదువుల విషయంలో సబ్సిడీలను అభివృద్ధి నిరోధకాలు అని ప్రచారం చేస్తున్నారు. ప్రజలు కడుతున్న పన్నులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి. అంటే అవి కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఎవరికి సబ్సిడీ ఇవ్వాలి అంటే ప్రస్తుత పాలకులు కార్పొరేట్లను సబ్సిడీలు ఇవ్వడానికి ఎన్నుకున్నారు. ఈ కార్పొరేట్లకు ఇస్తున్న సబ్సిడీల వలన దేశానికి ఈ కాలంలో ఉద్యోగాల సంఖ్య ఏమైనా పెరిగిందాఅంటే పెరగలేదని సమాధానం వస్తుంది. కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీలు ఉద్యోగాలను పెంచుతాయని ప్రభుత్వం సమర్థించుకుంటుంది. కానీ వాస్తవంలో పెట్టుబడి నిర్ణయాలు అనేవి భవిష్యత్తు డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. డిమాండ్‌ను పెంచకుండా కార్పొరేట్ సబ్సిడీలను ఇవ్వడం ద్వారా పెట్టుబడులు ఎలా పెరుగుతాయి. ఒక వేళ పెట్టుబడుల ద్వారా డిమాండ్ పెరిగితే ఉద్యోగుల సంఖ్య పెరగాలి. కానీ 2012లో 2.1%గా ఉన్న నిరుద్యోగితస్థాయి 2024 నాటికి 6.6 శాతానికి ఎందుకు పెరిగింది. నైపుణ్యాలు లేకపోవడం అనే ప్రభుత్వవాదన తీసుకున్నానైపుణ్యాలు పెంచడానికి కార్పొరేట్లకు సబ్సిడీలు ఇవ్వడం కన్నా విద్యపై అధికంగా ఖర్చుపెట్టడం ఒకటే మార్గం కదా. ఒక్కకార్పొరేట్ టాక్స్ మినహాయింపులను తొలగిస్తేనే ప్రస్తుతం విద్యపై పెడుతున్న ఖర్చు కన్నా పది రెట్లు ఖర్చును పెంచవచ్చు. కానీ పాలకుల కార్పొరేట్ల వైపే నిలబడ్డారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 అనేది పాఠశాల స్థాయి నుండే వృత్తి విద్యకోర్సులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను కుల వృత్తుల వైపు ప్రోత్సహించేలాగా పాతకాలపు కులవ్యవస్థను పునర్ నిర్మించడానికి భూమిక ఏర్పాటుచేస్తుంది. అంతేకాకుండా ఉన్నతవిద్యలో సైతం ఏఏ దశలోనైనా సర్టిఫికేషన్‌ను గ్యారెంటీ చేయడం ద్వారా వారిని చదువుల నుండి మానివేసేలా ప్రోత్సహిస్తుంది. అంటే దీనిప్రభావం పేదవర్గాలపై ప్రతికూలంగా ఉంటుంది. ఈ విధానంలో పదేపదే స్వచ్ఛంద సంస్థల సహకారంతో పూర్వ ప్రాథమిక విద్యనిర్వ



హించాలి అని వల్లించడం చూస్తుంటే ప్రస్తుతం ప్రభుత్వ సైద్ధాంతిక నేపథ్యంలో ఉన్న సంస్థల చేతుల్లోకి వీటిని అప్పగించే ఆలోచన ఏమైనా ఉందా అనే అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర పెత్తనం కిందకి తీసుకుపోయేలాగా నిబంధనలను రూపొందించారు. అందువలన మొత్తంగా ఈ విద్యావిధానం భారతదేశాన్ని తిరోగమనంలో నడిపిస్తుంది. దేశ వ్యాప్తంగా తక్కువ నమోదు పేరుతో లక్షల సంఖ్యలో పాఠశాలలను ఈ దశాబ్ద కాలంలో మూసివేశారు. డైస్ లెక్కల ప్రకారం 2014లో 15,18,160 పాఠశాలలో ఉంటే 2022 లెక్కల ప్రకారం 14,08,115 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అంటే 1,10,045పాఠశాలలను ఈ దశాబ్దకాలంలో మూసేశారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలు, గిరిజన ప్రాంతాల్లో పిల్లల పరిస్థితి ఏమిటి? దేశంలో ప్రస్తుతం ప్రతి ఏడుపాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయి. అంటే ఆయా పాఠశాలల్లో అందుతున్న విద్యానాణ్యత ఏమిటో మనకు అర్థమవుతుంది. అవగాహనతో కూడిన కనీస అభ్యసన, సంఖ్యాత్మక జ్ఞానం 2025 నాటికి సాధించడం లక్ష్యంగా ప్రకటించింది. కానీ 2022 అసర్ నివేదిక ప్రకారం మూడో తరగతి విద్యార్థులలో 25శాతం మంది మాత్రమే సంబంధిత తరగతి పఠనా సామర్థ్యాలను కలిగి ఉన్నారని 20 శాతం మంది మాత్రమే ఆ తరగతికి చెందిన గణితసామర్థ్యం కలిగి ఉన్నారని తెలియజెస్తుంది. ఈ నివేదిక దేశంలోనే భవిష్యత్‌తరాలకు అందిస్తున్న విద్యానాణ్యతలో డొల్లతనాన్ని బట్టబయలు చేస్తుంది. డిసెంబర్ 31, 2022 నాటికి దేశవ్యాప్తంగా 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని స్వయంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంటుసాక్షిగా ప్రకటించారు. ఖాళీలు అన్నింటిని భర్తీచేయడానికి కావలసిన నిధులను కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవర్గాల విద్యానాణ్యతను పెంచుతాము అనేమాటలతో ఉపయోగం ఏముంటుంది? ఏ దేశమైనా విశ్వవిద్యాలయాలలో పెట్టుబడులు పెట్టకుండా అభివృద్ధి సాధించడం సాధ్యం కాదు. పెట్టుబడి దారీ దేశాలైన అమెరికా ఇంగ్లాండ్ వంటి దేశాలు కూడా చాలా సంవత్సరాల పాటు ఉన్నత విద్యకు సబ్సిడీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నాయి. అమెరికా 1960 నుండి జిడిపిలో 5 శాతంపైన విద్యకు కేటాయింపులు చేస్తుంది. ఉన్నత విద్యలోఒకశాతం తగ్గ కుండా ఖర్చు చేస్తుంది. కానీ మనదేశంలో ఉన్నత విద్యపైఖర్చు యునెస్కోనివేదిక ప్రకారం కన్నాతక్కు వుంది. 2024 మధ్యంతర బడ్జెట్లో యూజీసీ నిధులను 61శాతానికి పైగా తగ్గించారు. ఉన్నత విద్య నగదు ఏజెన్సీ (హెచ్ ఇఎఫ్ఏ)2017లో ప్రారంభించి విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపు పద్ధతిని గ్రాంట్స్ నుండి లోన్స్‌కి మార్చారు. దీనితో యు.జీ.సిలో జీ (గ్రాంట్స్)కి ప్రాధాన్యత లేకుండా పోయింది. దీనితో ఉన్నత విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలకొరకు హెచ్ఇఎఫ్ఎఫ్ఏ నుండి పది సంవత్సరాల్లో తిరిగి చెల్లించే లోన్లపై ఆధారపడవలసి వస్తుంది. ఈ లోన్లు తిరిగి చెల్లిం చడం విశ్వవిద్యాలయాలకు భారంగా మారింది. దీనితో ఈ భారాలను విద్యార్థులపై ఫీజుల పెంపు మరి ఇతర మార్గాల ద్వారా వేయవలసి వస్తుంది. ఇది పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుంది. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నసీర్‌ను కలిసి మద్దతు తెలిపిన ముస్లిం దూదేకుల కులస్థుల నూర్‌బాషా సంఘం


అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి: ముస్లిం దూదేకుల కులస్థుల నూర్‌బాషా సంఘ జిల్లా అధ్యక్షుడు మొహమ్మదన, టిడిపిరాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి కెఎం హుస్సేన్ ఆధ్వర్యంలో



పెద్దఎత్తున గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌ను కలిశారు.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిటీలోని దూదేకుల కులస్థుల మద్దతు ఉమ్మడి అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌కే ఇస్తున్నా మని ప్రకటించారు. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వంలో దూదేకుల కులస్థులకు అందిన సంక్షేమ పథకాలను, సబ్సిడీ రుణాలు, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జగన్‌రెడ్డి బిసిలను ఏవిధంగామోసం చేశారో వివరించాలని అన్నారు.. ముఖ్యగా బిసిల కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్, బిసి ల ప్రత్యేక చట్లాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.. రాబోయే ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగూర్, ఆదాం షఫీ, ఖాసీం వలి, సలాం, నబి, మీరా వలి తదితరులు పాల్గొన్నారు.

## 'బొల్లా' అరాచకత్వం నుంచి నియోజకవర్గాన్ని కాపాడుకుందాం: జీ.వీ

వినుకొండ, మార్చి21, ప్రభాతవార్త: బొల్లాపల్లి మండలం రెడ్డిపాలెం గ్రామంకు చెందిన 15 కుటుంబాలు వైకాపాను వీడి జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సమక్షంలో తెదేపాలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి జీ.వీ సాదరంగా ఆహ్వానించారు. జీ.వీ



మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో బొల్లా బ్రహ్మనాయుడు పూర్తిగా విఫలమయ్యారన్నారు. వరికపూడిశెల, తంగిరాల డ్యాం పూర్తి చేస్తానని చెప్పిన బొల్లా ఐదేళ్ళు అధికారం అడ్డుపెట్టుకొని అవినీతి, అక్రమాలు చేశారని విమర్శించారు. బొల్లా అరాచకత్వం నుంచి నియోజకవర్గాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జరపాల గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నీరుగార్చటానికే జమిలి ఎన్నికలు'

గుంటూరు కల్చరల్, మార్చి 21, ప్రభాతవార్త : డబ్బు ఆదా పేరిట జమిలి ఎన్నికలను ప్రవేశపెట్టాలని చూడడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని, సమాఖ్య స్వభావాన్ని నీరు కార్చటమేనని ఈ విధానం సమర్థనీయం కాదని అవగాహన సంస్థ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు. సంస్థ కార్యాలయంలో "ఒకే దేశం- ఒకే ఎన్నిక" అంశంపై చర్చ జరిగింది. చర్చలో




సీనియర్ అధ్యాపకులు ఎన్.తిరుపతయ్య, విద్యావేత్త చంద్రయ్యలు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల అటు ప్రభుత్వానికి, ఇటుపార్టీలకు ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్న మాట నిజమేకానీ, ఈ విధానం మన సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందనే విషయాన్ని మరచిపోరాదన్నారు. ఏకకాలంలో కేంద్ర రాష్ట్రాల ఎన్నికల వల్ల ప్రాంతీయ, స్థానిక అంశాలు పక్కకుపోయి జాతీయ అంశాలే పైకొచ్చే ప్రమాదముందన్నారు.

## కనులపండువగా స్వామి వారి వసంతోత్సవం..చక్రస్నానం

కొల్లిపర, మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాథాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం 7 గంటలకు స్వామి



వార్లకు నిత్యహోమము, బలిహరణ వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వసంతోత్సవం..చక్రస్నానం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి, ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది. భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు. ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది. ఆయా కార్యక్రమాలకు పెనుమర్తి వెంకటరమణశర్మ-కృష్ణవేణి దంపతులు, భీమవరపు హర్షవర్ధనరెడ్డి-బాలభారతి, గణేష్ ఫ్యూయల్ సర్వీస్, కొల్లి పూర్ణచంద్రారెడ్డి-అన్నపూర్ణ, చందా పిచ్చిరెడ్డి-హారిక దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు, పోగుల రామలింగేశ్వశర్మ, కలువకొల్లు వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి: ఎంఇఒ



కొల్లిపర, మార్చి 21 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని చక్రాయపాలెం ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఎజెన్సీ నిర్వాహకులు ఆజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# గుంటూరు వార్త



## ఎన్‌డిఎ 'కూటమి' నేతల విస్తృత పర్యటన

గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులుగా తెనాలి నియోజకవర్గం నుండి జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయనున్న పెమ్మసాని చంద్రశేఖర్‌లు తమ ప్రచార జోరును పెంచారు. ఈ క్రమంలో తెనాలి మండలం జాకీర్ హుస్సేన్ నగర్ నుండి కొలకలూరు వరకు రోడ్‌షో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సాయంత్రం 4గంటల సమయంలో జాకీర్ హుస్సేన్ నగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి



నివాళులర్పించి ప్రారంభించిన రోడ్ షో హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరు, బాపయ్యపేట, ఆంజనేయ స్వామి గుడి, ఎస్టీ కాలనీ, కోనేటిపురం, గంగానమ్మపేట, శివాలయం సెంటర్, యాదవుల బజారు, చిన్నరథం, బోయవారి వీధి, మసీదు రోడ్డు, బిసి కాలనీ, ఎస్సీ కాలనీ, కమ్యూనిటీ హాలు, ఆర్‌సిఎం, ఎబిఎం చర్చిలు మీదుగా గ్రామ పురవేదిక వద్దకు రోడ్డు షో చేరుకుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తనదైన పందాలో రోడ్డు షో ప్రాధాన్యతను చాటుకున్నారు. అడుగడుగునా అభిమానుల నీరాజనాల నడుమ రోడ్డు షో కోలాహల వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం పుర వేదిక వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు ఉమ్మడి అజెండా అంశాలు వివరిస్తూ నేటి రాష్ట్ర పాలకుల అవినీతి అరాచకాలను దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ద్వారా అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించే అంశాలను నాయకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్‌లో సిఏ ఫౌండేషన్ నూతన బ్యాచ్




గుంటూరు విద్య, మార్చి 21, ప్రభాతవార్త : ప్రముఖ సీఏ విద్యాసంస్థ మాస్టర్ మైండ్‌లో సిఏ ఫౌండేషన్ డిసెంబర్ కొరకు నూతన బ్యాచ్ నేటి నుంచి ప్రారంభం అవుతుందని సం స్థ అడి మ్న్, అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. కోర్సు కు సీనియర్ ఇంటర్ ఎంపిసీ, బైపిసీ, ఎంఈసీ, సిఈసీ గ్రూప్స్‌తో చదివిన వారు అర్హులే, సీనియర్ ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కోరు ్స ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లలో కూడా ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కేంద్ర బృందం

పెదకాకాని, మార్చి21, ప్రభాతవార్త: మండల పరిదిలోని వెనిగండ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఆధ్వర్యంలో కేంద్రబృందం తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ విద్యావిధానం యొక్క



అమలు తీరును, పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్ నిపుణుల యొక్క పనితీరును పరివాలించుటకు గురువారం కేంద్రబృందం సందర్శించినది. ఈ బృందంతో ప్రభుత్వం విద్యాశాఖ అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ, పెదకాకాని మండల విద్యాధికారులు బలిరామ్ నాయక్, శంకర్‌రాజు పాఠశాలను సందర్శించడం జరిగినది. కేంద్రబృందం పాఠశాల యొక్క పనితీరుపట్ల సంతృప్తిని చెందారు.

## 20వవార్డు సభ్యుడు టిడిపిలో చేరిక

పెదకాకాని, మార్చి21, ప్రభాతవార్త: పెదకాకాని గ్రామంలోని ముస్లింపాలెం చెందిన 20వవార్డు వైసిపి నెంబర్ షేక్.బాజీ, గురువారం చింతలపూడి గ్రామంలో పొన్నూరు నియోజకవర్గం తెలుగు దేశం, జనసేనబి.జె.పి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం



పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గెలుపుకు శక్తి వంచనలేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిసార్తమని తెలియ ౹జేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి షేక్.శిలార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గరుడ వాహనంపై శ్రీవారి నగరోత్సవం

గుంటూరు కల్చరల్, మార్చి 21, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 25వ వార్షిక బ్రహో ్మత్సవాలు సందర్భంగా మూడోరోజు గురువారం స్వామిని ఉదయం హనుమత్ వాహనంపై, సాయంత్రం గరుడ వాహనంపై నగరోత్సవం నిర్వహించారు. మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. విష్వక్సేన ఆరాధన, సామూహిక విష ్ణ, లలితా సహస్రనామ హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన



హనుమత్, గరుడ వాహనాలపై ఉభయదేవేరీ సమేతుడైన స్వామి ఉత్సవ మూర్తులకు నగరోత ్సవం నిర్వహించారు. రంగురంగుల విద్యుద్దీపకాంతులు, బాణాసంచా వెలుగులు, మంగళవాయిద్యాల నడుమ నగరంలోని ప్రధాన వీధుల్లో నగరోత్సవం సాగింది. బ్రహ్మోత్సవాల సభకు ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య అధ్యక్షత వహించారు. శ్రీభువనేశ్వరీ పీఠం, గన్నవరం పీఠాధిపతి కమలానందభారతీసా ్వమి, శేషాచల అశ్రమం పీఠాధిపతి నిర్వికల్పానందస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, రాష్ట్రమంత్రి విడదల రజిని, సాహితీవేత్తలు ఎం.వి.సత్యవతి, నోరి నారాయణమూర్తి, బియంఆర్ గ్రూప్స్ అధినేత బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాల విశిష్టతను తెలిపారు.



**టిడిపి నేతలపై దాడులు గర్హనీయం:** శుక్రవారం గుంటూరు జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న గుంటూరు పార్లమెంట్ టిడిపి నేత డాక్టర్ పెమ్మసాని, చిత్రంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు (వివరాలు మెయిన్‌లో)

## సత్తెనపల్లిలో భారీగా చీరలు పట్టివేత

సత్తెనపల్లి, మార్చి 21 ప్రభాతవార్త : జగనన్న బొమ్మలతో ఉన్న చీరల బండిల్స్‌ను ఎన్నికల అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ చేసిన బండిల్స్‌ను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికారపార్టీకి చెందిన నాయకుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి భారీగా చీరలను మున్సిపల్ కాంప్లెక్స్‌లోని కె.వి.ఆర్.సూపర్ మార్ట్‌లో నిల్వ



ఉంచారంటూ టిడిపి శ్రేణులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేగాక పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు మార్ట్ వద్దకు చేరుకొని నిరసనకు దిగారు. దీంతో వైకాపా, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరు పార్టీకు చెందిన కార్యకర్తలను చెదరగొట్టారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ కె.వి.ఆర్.మార్ట్‌లో ఉన్న చీరలను స్వాధీనం చేసుకున్నారు

## వెండి, బంగారు నగల వర్తకులకు వెన్నుదన్నుగా ఉంటా: మనోహర్

గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి: : సుదూర ప్రాంతం నుండి ఈ ప్రాంతానికి వెండి, బంగారు నగల వ్యాపారంలో తమ ఉనికి చాటుకుంటూ తెనాలి పట్టణానికి గర్వకారణమైన బంగారు నగల వ్యాపారంలో ప్రాధాన్యతను సంతరించుకుంటున్న వెండి, బంగారు నగల వర్తకులకు వెన్నుదన్నుగా ఉంటూ వారి ప్రయోజనాలను కాపాడేందుకు తానెప్పుడూ సిద్దంగా ఉంటానని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక గంగానమ్మపేటలోని వెండి, బంగారు



నగల వర్తక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల మనోహర్‌కు వ్యాపార వర్గాల నుండి ఆతీ ్మయ స్వాగతం లభించింది. ఈ క్రమంలో వర్తక సంఘాల వారు వారికున్న సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువెళ్ళారు. బంగారు, వెండి వ్యాపార రంగానికి తెనాలికి ఒక అనుబంధం ఉందని, వ్యాపారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే అంశాలను నియంత్రించే విషయంలో శ్రద్ద వహించి వారికి న్యాయం జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎన్డీఎ కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా వర్తక సంఘాల వారు మనోహర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, కొల్లూరు సత్యనారాయణ, కొల్లూరు రామలింగేశ్వరరావు, రాంప్రసాద్, కాళిదాసు రవికుమార్, భవిరిశెట్టి సత్యనారాయణ, గోవాణి నేమీచంద్, కొత్తమాసు వెంకట సురేష్, ఎం.రమేష్, బాబిలాల్, కోగంటి శివశంకరరావు, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, తదితర వెండి, బంగారు వ్యాపారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికే సమయం కేటాయిస్తా


గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలు కోరుకున్న అభివృద్ధిని ప్రతి అంశంలోను చూపించే విషయంలో అనుక్షణం కృషి చేస్తానని ఎంపిగా ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపించాలని ఎన్‌డిఎ కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రానున ్న పెమ్మసాని చంద్రశేఖర్



అంగలకుదురులో జరిగిన ఆత్మీయ సమావేశంలో తన మనోభావాలను ప్రజలతో పంచుకున్నారు. గురువారం మండలంలోని అంగలకుదురు గ్రామ తెలుగేదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌డిఎ కూటమి ఎంపి అభ్యర్థిగా ప్రచారంలో ముందుంటున్న పెమ్మసాని చంద్రశేఖర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఏర్పాటు చేసిన గెట్ టూ గెదర్ కార్యక్రమంలో పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు తరచూ తాము ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రధానంగా మురుగు డ్రైన్ సమస్య పట్ల చంద్రశేఖర్ స్పందించారు. ఎంపిగా గెలిపించండి గ్రామాభివృద్ధిలో తానేమిటో నిరూపించుకుంటానని చంద్రశేఖర్ ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, కె.శ్రీనివాసరావు, బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయిగిరి, సూర్యదేవర బోసు, ఆలపాటి వెంకట్రామయ్య, హనుమంతరావు, ఖాదర్, ఆర్.విష్ణు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం విస్తృత పర్యటన

గుంటూరు విద్య, మార్చి 21, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సాంకేతిక విద్యాబోధనకు "ప్రైమ్ మినిస్టర్ ఎక్స్‌లెన్స్" అవార్డుకు ఆం ధ్రప్రదేశ్ ఎంపికైంది. అవార్డ ప్రధానం చేసే ముందుగా ఇరువురు అధికారులతో కూడిన కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో బోధన తీరు, తెన్నులను పరిశీలించేందుకు కేంద్ర డిప్యూటీ



కార్యదర్శులు ఆశిష్ సక్సేనా, హరిష్‌రాయ్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ గురువారం గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండలం వెనిగండ్ల జెడ్పి హైస్కూల్, గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, పట్టాభిపురంలోని నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి), బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల ద్వారా జరుగుతున ్న బోధనను కేంద్ర అధికారులు పరిశీలించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను పాఠశాలలకు అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన "ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్స్" కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తంచేశారు. ట్యాబ్‌ల వినియోగంపై 8, 9తరగతుల విద్యార్థులతో మాట్లాడిన అశిష్ సకే ్సనా, హరిష్‌రాయ్ వారిలోని మేధసు ్స, సబ్జెక్టుల వారీగా పట్టు, ఇంగ్లీషుభాషలో పరిజ్ఞానాన్ని పరిశీలించారు. టీమ్ వెంట సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి, ఆరే ్జడీ బి.లింగేశ్వరరెడ్డి, డీఈవో పి.శైలజ, సీఎస్‌ఈ ఐటి సెల్ ప్రతినిధి రమేష్, హెచ్‌ఎంలు ఉన్నారు.

## 'ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి'




మాచర్ల, మార్చి 21 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఇన్‌చార్జి ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ అన్నారు. పట్టణం లోని చెంచుకాలనీలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంలో పాల్గొన్నారు. పర్యావరణం కాపాడుకునేందుకు మొక్కలు నాటడం ఎంతో అవసరమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ అటవీ సంపాదను కాపాడుకోవాలన్నారు. ఈ సంద ర్భంగా చెంచు కాలనీ వాసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మికి ఘననివాళి

మాచర్ల, మార్చి 21 ప్రభాతవార్తః పట్టణంలోని 13వ వార్డుకు చెందిన అన్నెం విజయలక్ష్మి పెదకర్మలో గురువారం ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిలు వేర్వే రుగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా విజయలక్ష్మి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్, శ్రేరెడ్డి గోపిరెడ్డి తదితరులు ఉన్నారు. బ్రహ్మారెడ్డి వెంట జూలకంటి శ్రీనివాసరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, నర్రా గురవారెడ్డి, వజ్రంనాయక్, మున్నా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## మదర్‌థెరిస్సా సేవా సమితి ఆర్థికసాయం

మాచర్ల, మార్చి 21 ప్రభాతవార్తః మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన గురువారం బాధిత కుటుంబానికి రూ. 20 వేల ఆర్థికసాయం అందించారు. మండలంలోని రాయవరంకు చెందిన



ఆరోగ్యరాజు అనారోగ్య కారణాలతో మృతిచెందగా సేవా సమితి మాజీ అధ్యక్షుడు, న్యాయవాది చిలమకూరి నాగిరెడ్డి, శివపార్వతి దంపతులు పట్టణంలోని సేవా సమితి కార్యాలయంలో మృతుని కుమారుడు, కుమార్తెలకు ఈ ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటిరెడ్డి, మర్రెడ్డి, చంద్రయ్య, చిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శేషిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పీఆర్కే పరామర్శ

మాచర్ల, మార్చి 21 ప్రభాతవార్తః పట్టణానికి చెందిన నాగిరెడ్డి శేషిరెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా గురువారం పెదకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మాచర్ల



శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. శేషిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## బాలల భవిష్యత్తు కలలకు సోపానాలు స్నాతకోత్సవాలు

గుంటూరు విద్య, మార్చి 21,ప్రభాతవార్త : తల్లిదండ్రులు తమబిడ్డల బంగారు భవిష్యత్తు పట్టభద్రులుగా చూసుకునే తొలిమెట్టు బాలల స్నాతకోత్సవాలని ప్రజ్ఞ విద్యాసంస్థల కరసా ్పండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు.గురువారం స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ మెడి టెక్నో పాఠశాల



ఎల్‌కేజి,యూకేజి పూర్తిచేసుకున్న బాలబాలికలు ఒకటవ తరగతిలోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా 25వ సిల్వర్ జూబ్లి బాలల సా ్నతకోత్సవం సందడిగా జరిపారు.బాలబాలికలు పట్టభద్రుల మాదిరి బ్లాక్ యాప్రాన్,క్యాప్ ధరించి పాస్‌సర్టిఫికేట్లు అందుకున్న దృశ్యాలు తల్లిదండ్రులను ఎంతో ఆనందపరవశులను చేసింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విలువలతోకూడిన నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు లలిత,మాధవి,యశోధ తదితరులు పాల్గొన్నారు.

## 'సంతోషానికి సూచిక చిరునవ్వు'

గుంటూరు కల్చరల్, మార్చి 21,ప్రభాతవార్త : మనిషి జీవిత అంతిమలక్ష్యం సంతోషంగా ఉండటమని,ఆనందం వల్ల సానుకూల దృక్పథం పెరిగి సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలమని అవగాహన హాస్యవల్లరి బృంద సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు,గాయకులు,కవులు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో




అంతర్జాతీయ సంతోష దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ సంతోషంగా ఉండేవాళ్ళల్లో ఆత్మవిశ్వాసం అధికస్థాయిలో ఉంటుందని కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని అనేక శాస్త్రీయ అధ్యాయనాలు పేర్కొంటున్నాయన్నారు.హాస్యవల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావ్ మాట్లాడుతూ సంతోషం ప్రాధాన్యతనుగుర్తించిన మొదటి దేశం భూటాన్ అని 1970నుంచి సంతోషసూచియే నిజమైన ఆరోగ్యసూచి అని ప్రపంచానికి చాటిన భూటాన్ దేశంలో జాతీయ ఆదాయం కన్నా జాతీయ సంతోషానికి అధిప్రాధాన్యత ఇస్తారని దీన్ని స్ఫూర్తిగా తీసుకొని 2013నుంచి ఐక్యరాజ్యసమితి సంతోష ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి అంతర్జాతీయ సంతోష దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు.కార్యక్రమంలో గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 146దేశాల్లో సంతోష సూచిలో ఫిన్లాండ్ మొదటిస్థానంలో నిలిచిందన్నారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,సాహితీ వేత్త ప్రసాద్,తదితరులు ప్రసంగించారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : పల్నాడు కళాక్షేత్రం శ్రీనాధ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం గురువారం నిర్వహించారు. కళాక్షేత్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఈదర శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ప్రపంచంలో కవిత ఆవిర్భావం, కవిత లక్ష్యం, కవిత లక్షణాలు తదితర అంశాలను వివరించారు.



మానవజాతికి మంచి చేసే ఉద్దేశంతో కవిత్వం ఉండాలన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యకారుల లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమానికి స్వర్ణ చిన్నరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రముఖ కౌవులు గంధం యాజ్ఞవల్క్యశర్మ, బాజీ, ఈవూరి వెంకటరెడ్డి, అచ్చుల సుబ్బారావు, చంద్రకళ, జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ...

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా గురువారం ప్రపంచ కవిత దినోత్సవ వేడుకలు జరిగాయి. విద్యావికాసిని స్టడీ సర్కిల్ నందు వేదిక జాతీయ కార్యదర్శి గూండాల రాకేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ పిలుపు మేరకు తెలుగుభాషపై మక్కువ కలిగించేందుకు విద్యార్థుల మధ్య కవి సమ్మేళనం నిర్వహించామన్నారు. తెలుగు భాషను, సాంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందన్నారు. సాంకేతికయుగంలో తెలుగు పద్యం, వచన ప్రక్రియలు, కథలు, సామెతలు నేర్పించాలన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొని కవితలు వినిపించిన కవులను సన్మానించారు. కార్యక్రమంలో పఠాన్ కరిష్మ, షేక్.హాఫీ, అమరలింగేశ్వరరావు, ప్రసన్నలక్ష్మి, సఫ్రున్నీసా, వినోద్, బాషా, సందాని, ఆనంద్ పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో మెగా జాబ్‌మేళా

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన హెచ్‌ఆర్ అండ్ సిటి సంస్థతో పాటు కళాశాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఇంటర్, ఐటిఐ, డిప్లమో, బిటెక్, ఫార్మసీ, డిగ్రీ, పిజీ చదివినవారు అర్హులన్నారు. 20 కంపెనీలలో వెయ్యికి పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఆసక్తి ఉన్న యువత ఉదయం 9 గంటలకు 23వతేదీన తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి రూ.4.20 లక్షల వరకు వేతనం ఉంటుందని ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.

## 'ఎన్నికల కోడ్ పేరుతో తిరునాళ్ళను అడ్డుకోవడం తగదు'

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ పేరుతో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, పల్నాడులో గ్రామ తిరునాళ్ళను అడ్డుకోవడం తగదని పల్నాడు మేధావుల వేదిక కన్వీనర్ కోడూరు సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన వేదిక తరపున రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ పేరుతో పోలీసులు విధిస్తున్న ఆంక్షలు, గ్రామస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయన్నారు. వందకు పైగా గ్రామాలలో చారిత్రక ఆలయాలు గ్రామ దేవతలకు వార్షికోత్సవాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదే విధంగా అనేక రకాల కుల వృత్తుల వారు ఈ కార్యక్రమాలను చేపడుతూ ఏడాది మొత్తం ఉపాధి పొందడం జరుగుతుందన్నారు. పోలీసులు కళాకారులకు, వివిధ వృత్తులవారికి, వ్యాపారులకు ఏడాది పొడవున ఉపాధిని ఇచ్చేటటువంటి తిరునాళ్ళను, గ్రామోత్సవాలను అడ్డుకోవడంపై పునరాలోచన చేయాలన్నారు.

## పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రామచంద్రరాజుకు ఉగాది పురస్కారం



నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ రామచంద్రరాజుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పండుగ ఉత్తమ సేవా పతకానికి ఎన్నికయ్యారు. 2017లోనూ, 2019లోనూ ఆయన సేవా పతకాన్ని అందుకున్నారు. పురస్కారానికి ఎంపికైన రామచంద్రరాజును ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు. ప్రతి ఏడాది ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలో సేవలందించిన వారికి ఈ పతకం అందించడం జరుగుతుందని పోలీస్ వర్గాలు తెలియజేశాయి.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : కేసానుపల్లిలో ఉన్న ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో గురువారం ఒమెగా హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. వివరాలను ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు గురువారం తెలియజేశారు. హెల్త్‌కేర్ ప్రతినిధులు విజియన్‌శేఖర్ ప్రాంగణ ఎంపికలను పర్యవేక్షించినట్లు తెలిపారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.20 లక్షలుగా ఉంటుందన్నారు. తమ కళాశాలకు చెందిన 26 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావుతో పాటు డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాదరావు, ప్లేస్‌మెంట్ అధికారి రవితేజ, కోఆర్డినేటర్ చందన తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం హెటిరో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. వివరాలను కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి – శ్రీనివాసరావు గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం వస్తున్న నూతన సాంకేతిక అంశాలను అందిపుచ్చుకోవాలన్నారు. దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఫార్మారంగంలోని మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు వెళ్ళాలన్నారు. హెటిరో ప్రతినిధి టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఫార్మా రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఫార్మారంగంలోని ఉద్యోగ అవకాశాలను యువత అందుకోవాలన్నారు. విద్యార్థులకు వ్రాతపరీక్ష, మౌకిక పరీక్ష ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం తమ కళాశాల నుండి 86 మంది విద్యార్థులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, వారిలో 28 మందికి ఉద్యోగాలు లభించాయని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.లక్ష్మిసురేఖ, డాక్టర్ అశోక్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్లలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

రొంపిచర్ల, మార్చి 21 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లలో పోలింగ్ కేంద్రాలను గురువారం డిఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ పరిశీలించారు. మండలం లోని కొనకంచివారిపాలెం, గోగులపాడు, రామిరెడ్డిపాలెం, రొంపిచర్ల తదితర సమస్యాత్మక గ్రామాలలో డిఎస్పీ పోలీస్ సిబ్బందితో పర్యటించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వర్మ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని డిఎస్పీ వి.ఎస్.ఎన్.వర్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రూరల్ సి.ఐ. మల్లికార్జున, ఎస్.ఐ. కె.పి.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ఎస్టీ సెల్ నూతన కమిటీ

సత్తెనపల్లి, మార్చి 21 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో గల ప్రజావేదిక నందు గురువారం టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షం లో టిడిపి ఎస్.టి.సెల్ కమిటీని ఎన్నుకోవడమైంది. కమిటీ సభ్యులకు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా



నియామకపత్రాలను అందజేశారు. నూతన కమిటీ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటయ్యకు 'కన్నా' ఘననివాళి



సత్తెనపల్లి, మార్చి 21 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామానికి చెందిన కొండ్రు కోటయ్య దశదిన కర్మ కార్యక్రమంలో గురువారం టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటయ్య మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నా వెంట టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## 'పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత'

వినుకొండ,మార్చి21 ,ప్రభాతవార్తః ప్రపంచ అటవీ దినోత్సవం పురష్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. డిఎఫ్ఓ రామచంద్రరావు ముఖ్య



అతిథిగా హాజరై ప్రసంగిం చారు. మానవాళి మనుగడకు మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం వెల్లటూరు రోడ్డులోని నగరవ నాన్ని సందర్శించారు. కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'గాదె వెంకటేశ్వరరావుపై ఆరోపణలు తగదు'

వినుకొండ,మార్చి21,ప్రభాతవార్తః సత్తెనపల్లి జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుపై చేసిన అసత్య అనుచిత ఆరోపణలను వినుకొండ



జనసేన పార్టీ నాయకులు ఖండించారు. ఈ మేరకు స్థానిక వెల్లటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిస్వార్ధ నాయకులు గాదె వెంకటేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. సమావేశంలో పట్టణ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

వినుకొండ,మార్చి21,ప్రభాతవార్తః పట్టణంలోని 32వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తనయుడు యువ నాయకులు గోనుగుంట్ల హరీష్‌బాబు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్ళి తెదేపా మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్

నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ గురువారం జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అదే విధంగా అధికారులకు అవసరమైన సూచనలను, ఆదేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జేసి శ్యామ్‌ప్రసాద్, డిఆర్‌ఓ వినాయకం, ఆర్డీవో సరోజ, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్...**

జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలక్షన్ విధులు, ఖర్చులను ఈ సందర్భంగా చర్చించారు. శాసనసభ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయి అధికారులకు లెక్క చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో ఒక బుక్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో బ్యాంక్ క్యాష్‌బుక్, చెక్‌బుక్ ద్వారా ఖర్చుల వివరాలు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.



అభ్యర్థి ఎవరైనా తమకు సంబంధించిన ఏజెంట్ల ద్వారా లెక్క చూపించాల్సి ఉంటుందన్నారు. కార్లు, ర్యాలీలు, ఇళ్ళపై జెండాలు పెట్టినా అభ్యర్థుల లెక్కలోనే వస్తాయని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## 'స్వర్ణకారుల జీవితాలతో రాజకీయాలు చేయెుద్దు'

మంగళగిరి, మార్చి 21,ప్రభాతవార్త : స వ్వర్ణకారుల జీవితాలతో రాజకీయాలు చేయొద్దని,స్వర్ణకార వృత్తి తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటుందని,రాబోయే ఎన్నికల్లో ఏ ప్రభుత్వం గెలిచినా స్వర్ణకారులకు 100రోజుల్లో కార్పొరేషన్ ఏర్పాటుచేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని జిల్లా స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజార్‌లో



విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ స్వర్ణ కారుల కార్పొరేషన్ కొరకు గత ప్రభుత్వ హాయం లో కూడా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో 14 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందని పారేపల్లి తెలిపారు.ఆనాడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్వర్ ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన మీదట దీక్షను విరమించడం జరిగిందన్నారు.ఆ తర్వాత రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిందన్నారు.మరల స్వర్ణకారుల కార్పొరేషన్ కొరకు జిల్లా స్వర ్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు.అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్కులేషన్ కాపీని తీసుకొచ్చారని,ప్రభుత్వం వస్తే కారొ ్పరేషన్ ఏరా ్పటు చేస్తామని తెలిపారు.జీవో వచ్చినట్లుగా నేను చెప్పలేదని తెలిపారు.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా స్వర్ణకారుల కార్పొరేషన్ వంద రోజుల్లో ఏర్పాటుచేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటానని హెచ్చరించారు.తనపై వ్యంగ్యంగా మాట్లాడిన స్వర్ణకారుల నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు మీరు కూడా కలిసి వస్తారా అని ప్రశ్నించారు.తాను ఎప్పుడూ స్వర్ణకారుల సంక్షేమం గురించే పోరాటం చేస్తున్నానని తెలిపారు.ఈ సమావేశంలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం నాయకులు జై వరప్రసాద్,యు.నరేంద్ర,డి.నారాయణ,కె.ధనుంజయరావు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుని యాలి వాహన సేవ

మంగళగిరి,మార్చి 21,ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంలో వేంచేసియున ్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలో ్ల భాగంగా శ్రీ స్వామివారు యాలి వాహనంపై కనువిందుగా దర్శనమిచ్చారు.ఉత్సవ విశిష ్టత వ్యాలి వాహనమనే యాలి వాహనమంటారు.పులి,క్రూరమైన ఏనుగు,మావటివాడు,ఏనుగు మావటిని హింసించడానికి సిద్ధపడితే దాన్ని హింసించడానికి పులి



సిద్దపడింది.హింసించే స్వభావం కలిగిన క్రూరులను శిక్షించి సాధువులను రక్షించగలనని తెలియజేయాటానికై యాలి నిర్వహించడం జరుగుతుందని వివరించారు.యాలీ శ్రీసా ్వమి వారిని దర్శించినట్లయితే దుర్మార్గుల వలన భయం నశిస్తుందని ప్రతీతి,ఆలయ కార్యనిర్వాహణా ధికారి రామ్‌కోటిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నృసిం హుని యాలి వాహన సేవకు కైకరియా పరులుగా మురికిపూడి పుష్పవేణి వ్యవహరించారు.నేడు నృసింహుని చిన్నశేష వాహనంపై ఉదయం 9గంటలకు శ్రీస్వామివారు

## ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త : శ్రీలక్ష్మీగోదాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం విశ్వక్షేణారాధన, పుణ్యాహావచనం,



రక్షాణబంధనం, వాస్తుపూజా, వాస్తుహోమం కార ్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం శ్రీవారిని పెండ్లికుమా రుడుగా చేసి ధ్వజారోహణం, గజ వాహనసేవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## నాలుగు ఎకరాల గడ్డివామి దహనం



రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త : మండలంలోని సింగుపాలెం గ్రామంలో బుధవారం రాత్రి సమయంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపకశాఖాధికారి తెలియచేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాలుగు ఎకరాల వరిగడ్డివామి దగ్ధం కావటంతో రైతు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరిగడ్డివామిలో గుండా ఒక్కసారిగా మంటలు రావటంతో స్థానికులు మంటలను ఆర్పుతూ అగ్నిమాపకశాఖకు పోన్ చేయటంతో తమ సిబ్బందితో వెళ్ళి మంటలను అదుపు చేశామన్నారు. సుమారు రూ.1లక్ష రూపాయల ఆస్తినష్టం జరిగివుంటుందని బాధితులు తెలియచేశారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లగించకూడదు : ఈఆర్వో-ఆర్డీవో యేలా షారోన్

రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త : 2024 ఎన్నికల్లో అన్ని పార్టీల అభ ్యర్థులు ఎన్నికల నియామళిని తూచతప్పకుండా పాటించాలని ఎన్నికల నిబంధనలను ఉల్లగించరాదని ఈఆర్వో-ఆర్డీవో యేలా షారోన్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం



నిర్వహించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొనే ప్రతి వాహనానికి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాల న్నారు. లేనిపక్షంలో ఆ వాహనాన్ని సీజ్ చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికీ అన్ని పార్టీలకు ఎన్నికల నియామళిని పంపించటం జరిగిందని తెలియచేశారు. సమావేశాలు జరాపాలన్న, లోడ్‌స్పీకర్లు పెట్టుకోవాన్న తప్పనిసరిగా పర్మిషన్ ఉండాలని లేనియెడల ఎన్నికల సిబ్బందికి ఎటువంటి ఆటంకం కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మురళీకృష్ణ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబటి మురళీకృష్ణ సుడిగాలి పర్యటన

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ గురువారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పలువురిని పరామర్శించడం, పలువురు నాయకులను కలిసి మద్దతు కోరడం, పలువురు వ్యాపారస్తులను పలుకరించి తన గెలుపుకు సహకరించాలని కోరారు. పట్టణంలో కొబ్బడి బోండాలు విక్రయించుకొనే వ్యక్తిని పలుకరించి, ఆయన వద్ద కొబ్బరి బోండాం తాగి దాహాన్ని తీర్చుకున్నారు. మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)లను కలిసి గత ఎన్నికల్లో పనిచేసిన విధంగా ఈసారి పనిచేసి తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. మీకు ఇచ్చే ప్రాధాన్యత మీకు ఎప్పుడూ ఉంటుందని సూచించారు. అనంతరం అంబటి మురళీకృష్ణను సైఫుల్లా, మాములు ఘనంగా సత్కరించారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: రూరల్ సిఐ

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: కోడిపందాలు, పేకాట,కోతముక్కాట, మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు



హెచ్చరించారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలోని తుంగభద్ర డ్రెయిన్ కాలువ కట్టపై కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై గురువారం దాడులు చేశారు. ఈ దాడుల్లో 14మందిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి వద్ద నుంచి రూ.33వేలు నగదు, ఆరు కోడిపుంజులు,16కత్తులను స్వాధీనం చేసుకొన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ దాడుల్లో రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్, ఎఎస్సై రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం ఉండకూడదు'

బాపట్ల,మార్చి21,ప్రభాతవార్త: రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం ఉండరాదని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాష అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టర్‌కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో అన్ని శాఖల జిల్లా అదికారులతో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహారించాలన్నారు.ఏ రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో నైనా ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నట్లు పిర్యాదులు వస్తే తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని అదేశించారు.ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు ప్రభుత్వ ఉద్యోగులను బదిలీలు,డిప్యూటేషణన పై పంపటం వంటివి ఎట్టి పరిస్దితులలో చేయరాదన్నారు. ఎన్నికల నిర్వహాణ కొరకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను



ఎన్ఐసి పోర్టర్‌లో నమోదు చేయాలని అదేశించారు.ఇప్పటి వరకు 12,927 మంది ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను పోర్టర్‌లో పొందుపరిచామన్నారు. మిగిలిపోయిన వారి వివరాలను తక్షణమే నిక్షప్తం చేయాలని ఒప్పంద ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సైతం ఇందులో నమోదు చేయాలన్నారు. ఉద్యోగుల వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఎన్నికల విదుల నుంచి ఉద్యోగులకు ఎటువంటి మినహాయింపు లేదన్నారు. అత్యవరస సేవలు అందించే వైద్యఆరోగ్యశాక,పశుసంవర్ధకశాఖ,ఆగ్నిమాపక శాఖలకు మాత్రమే మినహాయింపు ఉంటుందన్నారు. మినహాయింపు కోరుతూ 875 దరఖాస్తులు వచ్చాయన్నారు. వారి దరఖాస్తుల పరిశీలనకు జిల్లా రెవిన్యూ అధికారి వైద్య ఆరోగ్యశాఖ అదికారి,డిఈవో,డిఎల్‌డివో లను నియమిస్తున్నామన్నారు. సదరు అధికారులు ద్రువీకరించిన వారికి మాత్రమే మినహాయింపులు ఉంటాయనారు.లేకుంటే ఎన్నికల విదులు ఖచ్చితంగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా యంత్రాంగం సహకరించాలనారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక పోలింగ్ కేంద్రంలో పూర్తిగా విభిన్న ప్రతిభావంతులనే నియమించాలని ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విదులు కేటాయిస్తామన్నారు. బాపట్ల జిల్లాలో 25 మండలాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరి వివరాలను ఎన్ఐసి పోర్టర్‌లో నమోదు చేసిన తరువాత అధికారుల దృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. ఎన్నికల విదులకు సంబందించి ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి మినహాయింపులు లేవన్నారు.ఎన్నికల విదులకు గైర్హాజరైన ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడు!

### బాధిత విద్యార్థికి న్యాయం చేయాలంటూ దళిత సంఘాల డిమాండ్

బాపట్ల,మార్చి21,ప్రభాతవార్త: మంచి విద్యాబుద్దులు నేర్పించి విద్యార్థులను సక్రమైన మార్గంలో నిలపాల్సి న అధ్యాపకుడు విచక్షణ కొల్పోయి విద్యార్థిని చితకబాదిన సంఘటన బాపట్ల జిల్లా బాపట్ల లోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం చోటు చేసుకుంది.వివరాలల్లోకి వెలితే స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మాచవరంకు చెందిన బొనిగల నవదీప్‌కుమార్‌డిప్లమో మొదటి సంవత్స రం విద్యను అభ్యసిస్తున్నాడు.అదే కళాశాలలో సెంకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్



అధ్యాపకుడిగా డిప్లమా మెకానికల్ విభాగంలో పనిచే స్తున్న కొత్తమాసు బాలాజి దళిత విద్యార్థిపై వ్యక్తిగతమైన కక్షను పెంచుకుని తరచూ మానసికంగా వేదిస్తూ ఉండేవాడని బాదిత విద్యార్థి నవదీప్ అవేదనను వ్యక్తం చేశాడు.ఈ మేరకు ఈ నెల 20వ తేది విద్యార్థి నవదీప్‌ను అద్యాపకుడు బాలాజి ఇద్దరు లెక్చలర్స్ సమక్షంలో రెండు గంటలకు పైగా గదిలో నిర్భందించి విచక్షణారహితంగా కర్రతో దాడి చేసి కొట్టాడు.అంతే కాకుండా అద్యాపకుడు బాలాజి విద్యార్థిని తిడుతూ మీకెందుకురా మా కళాశాల పరువు తీయడానికే మీరు కాలేజికి వస్తున్నారంటూ కులం పేరుతో దూషించాడనేది సమాచారం.విద్యార్థిని వీపు మీద ఉన్న దెబ్బలను చూస్తుంటే అ దెబ్బలకు విద్యార్థి ఏవిదంగా తట్టుకున్నాడో అనేది అర్థంకావడంలేదు.గురువు స్థానంలో ఉన్న వ్యక్తి విద్యార్థి పై ఇంత దారుణంగా దాడి చేయడం పట్ల పలువురు తీవ్ర అభ్యతరం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరిగి రెండవ రోజు అయినా కళాశాల యాజమాన్యం బాదిత విద్యార్థి ని పరామర్శించక పోవడం బాదాకరమేన విషయం.బాదిత దళిత విద్యార్థికి తగిన న్యాయం చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


**అధ్యాపకుడు బాలాజి సస్పెన్షన్:**

విద్యార్థిపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపర్చిన అద్యాపకుడు కొత్తమాసుబాలాజిని కళాశాల యాజ మాన్యం కళాశాల విదులనుంచి సస్పెండ్ చేయడంతో పాటు విచారణకుఅదేశించింది. విద్యార్థికి తగిన న్యాయం చేయడం జరుగుతుందని కళాశాల యాజమాన్యం,ప్రిన్సి పల్ తెలిపినట్లు సమాచారం.విద్యార్థికి తగిన న్యాయం జరగకపోతే ప్రజా సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని నాయకులు తెలిపారు.

## 'మాజీ ఎమ్మెల్యే రావితోనే మా అడుగులు'

### -వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే, పొన్నూరు మాజీ సమన్వయకర్త రావి వెంకటరమణతోనే మా అడుగులని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య చెప్పారు.



ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా పొన్నూరు నియోజకవర్గంలోని పలువురు వైకాపా నాయకులు రావి వెంకటరమణను కలిశారు. సుమారు తొమ్మిదేళ్ళు రావితోపాటు నడిచామని, పార్టీ బలోపేతం అయ్యాక అనుభవించే సమయానికి 2019లో పార్టీ అధిష్టానం కిలారి వెంకట రోశయ్యను అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. రావి వెంకటరమణ సూచనల మేరకు కిలారి వెంకట రోశయ్య గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. అయితే ఎమ్మెల్యేగా కిలారి గెలుపొందాక అసలైన పార్టీ కార్యకర్తలను పక్కనపెట్టి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రస్తుతం జగన్మోహనరెడ్డి ప్రకటించిన అభ్యర్థిత్వంపై కూడా తమకు నమ్మకం లేదన్నారు. రావి వెంకటరమణ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామన్నారు. తాము రావి వెంట మాత్రమే నడుస్తామని చెప్పారు. అందుకు స్పందించిన రావి వెంకటరమణ రెండు, మూడు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తానని నాయకులకు,కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో షేక్ వాహిదుల్లా, అన్నవరపు కృష్ణచైతన్య,కొండిబోయిన బ్రహ్మయ్య, జంగా రాజేష్, అన్నవరపు కృష్ణచైతన్య, లక్ష్మీకాంత్, చింతలపూడి మురళీకృష్ణ, వీరంకి శివపార్వతి, తదితరులున్నారు.

## నేడు ములుకుదురులో అంబటి పర్యటన

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పర్యటిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## సమగ్రాభివృద్ధిని కోరుకునేది టిడిపినే

### -మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సమగ్రాభివృద్ధిని కోరుకొంటుందే తప్ప, అభివృద్ధికి అడ్డుపడే మనస్తత్వం కాదని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా, ఎన్నికల ముందు హడావిడిగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడితే ఎన్నికల కమిషన్ పనులను నిలుపుచేయాలని ఆదేశిస్తే టిడిపిపై దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు.



వైకాపా నాయకులకు అభివృద్ధి చేయడం చేతకాక టిడిపై లేనిపోని అభాండాలు వేస్తున్నారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక పట్టణంలోని 31వార్డుల్లో ఏ వార్డులో ఏ మేరకు పనులు చేశారో జాబితా తయారు చేసి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ యరసాని శ్రీరామమూర్తి మాట్లాడుతూ 2014-2019మధ్యకాలంలో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హయాంలో వేసిన కాలువలు, రోడ్లు తప్ప వైకాపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 30,31వార్డులో చిన్న చిన్న పనులను చేయించలేకపోయిన వైకాపా నాయకులు టిడిపిని విమర్శించే అర్హత వారికి లేదన్నారు. ఈ ఐదేళ్ళలో వైకాపా నాయకులు చిల్లరపనులు, సెటిల్‌మెంట్లు, అసత్యారోపణలు తప్ప చేసిందేమీలేదన్నారు. కోడ్ వచ్చాక పనులు ప్రారంభించి వాటిని ఎన్నికల కమిషన్ ఆపితే టిడిపి ఓర్వలేకపోతుందని, టిడిపి వారికి అభివృద్ధి చేయడం ఇష్టం లేదని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు ఎవరూ దుష్ప్రచారాలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇకనైనా వైకాపా నాయకులు బురదజల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో షేక్ బాజిసాహెబ్, లక్ష్మీనారాయణచౌదరి, తోట ప్రసాద్, అనిశెట్టి వీరబాబు, షేక్ సిలార్‌బాషా తదితరులున్నారు.

## సెక్టార్ ఆఫీసర్లు ఈవిఎంలపై అవగాహన కలిగి ఉండాలి

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: సెక్టార్ ఆఫీసర్లు ఈవిఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండడంతోపాటు ఆయా సెక్టార్‌ల పరిధిలోని పోలింగ్ స్టేషన్లపై అవగాహనను పెంచుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి అనంత లక్ష్మీకుమారి ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని సెక్టార్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్లను చైతన్య కలిగించడం, ఓటు హక్కు పొందినారు పోలింగ్‌లో



పాల్గొనడం, పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు ఉన్నాయా..?లేదా?అనే విషయాలను చూడడం చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక వసతులు సమకూర్చాలన్నారు. ఆయా బూత్‌ల పరిధిలో ఓటర్లను ఎవరైనా ప్రలోభపెడుతున్నారా..? ఎవరైనా బెదిరింపులకు గురిచేస్తున్నారా..? వంటి అంశాలను కూడా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో సమస్యలుంటే వాటిని అక్కడే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయడం కుదరదని, విధులు నిర్వహిస్తూనే ఆరోగ్యాన్ని కూడా సక్రమంగా చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో గుర్తించి మోడల్ పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పోలింగ్ సందర్భంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని చెప్పారు. సమావేశంలో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని తహశీల్దార్లు రసపుత్ర సూర్యనారాయణసింగ్, బి.రమాదేవి, రత్నం, మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహమ్మద్, పొన్నూరు, చేబ్రోలు ఎంపిడిఓలు రత్నజ్యోతి, కె.జ్యోతి తదితరులున్నారు.

## విజ్ఞాన్స్-ఎలైట్ యూనివర్సల్ స్పోర్ట్స్ మధ్య ఒప్పందం

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స యూనివర్సిటీ-ఢిల్లీ ఎలైట్ యూనివర్సిల్ స్పోర్ట్ ్స అలయన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గురువారం అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స యూనివర్సిటీ



రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ఎలైట్ యూనివర్సల్ స్పోర్ట్ ్స అలయన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో మోహిత్ సింగ్‌తో అవగాహనా పత్రాలను మార్చుకున్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం వల్ల జాతీయస్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు యూనివర్సిటీ అథ్లెట్లకు ప్రత్యేక వేదికను కల్పిస్తుందన్నారు. ఔత్సాహిక క్రీడాకారులను గుర్తించి వారిలో ప్రతిభను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువ అవకాశాలను అందిస్తారని పేర్కొన్నారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఇ-స్పోర్ట్ ్స, కబడ్డీ అనే నాలుగు లీగ్‌లు ఉంటాయన్నారు. ఎలైట్ సీఈవో మోహిత్ సింగ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. తాము నిర్వహించే మ్యాచ్‌లు వివిధ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం అవుతాయని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## 'చిట్టినేని' ఆశయాలను కొనసాగిస్తాం: అంబటి

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: పొన్నూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు ఆశయాలను కొనసాగిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చెప్పారు. చిట్టినేని వెంకట్రావు వర్ధంతి సందర్భంగా ఆయన సమాధివద్ద అంబటి



పుష్పగుచ్ఛాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఒక్క పర్యాయం ఎమ్మెల్యేగా చేసినా చిరస్థాయిగా గుర్తుండిపోయేలా పొన్నూరు ప్రాంత ప్రజలకు రక్షిత మంచినీటిని అందించే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేశారన్నారు. ప్రస్తుతం చిట్టినేని మన మధ్య లేకపోయినా ఆయన చేసిన మంచిని ఇప్పటికీ చెప్పుకుంటున్నామన్నారు. నాయకుడంటే చిట్టినేనిలా ఉండాలన్నారు. తనను రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే చిట్టినేని అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. తాను కూడా ఈ ప్రాంత ప్రజలకు శాశ్వితంగా గుర్తుండిపోయేలా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. పొన్నూరును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా తాను జగన్మోహనరెడ్డి పంపితే వచ్చానన్నారు. ఎన్నికల్లో గెలిచి పొన్నూరు గెలుపును జగన్‌కు గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, నిడుబ్రోలు పిఏసిఎస్ ఛైర్మన్ రావిపాటి మురళీకృష్ణారావు,షేక్ నాజర్, మొల్లా కరీమ్ తదితరులున్నారు.

## పలువురు నాయకులు టిడిపిలో చేరిక

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: పట్టణంలోని 18,19వార్డులకు చెందిన మీనుగ సుబ్బారావు(మాజీ కౌన్సిలర్) షేక్ అబ్దుల్ వాహబ్, షేక్ మాలిక్ అహ్మద్(లారీ ఓనర్సు), ఆకుల రమణయ్య కుటుంబాలు టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రజల అభీష్టం మేరకు పాలన చేయలేకపోయిందని, అందుకే ఆ పార్టీ నాయకులు టిడిపిలో చేరుతున్నారన్నారు. టిడిపిలోనే అన్ని వర్గాలకు సమాన న్యాం జరుగుతుందన్నారు. పార్టీలోకి వచ్చేవారిని పార్టీ కండువాలు కప్పి నరేంద్రకుమార్ సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు నరేంద్రకుమార్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# మెగాస్టార్ 'విశ్వంభర' హైదరాబాద్ షెడ్యూల్ కంప్లీట్...

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం విశ్వంభర.. వశిష్ట దర్శకత్వం వహిస్తున్నఈచిత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక అంచనాలు ఆకాశాన్ని తాకాయి.. తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను యూనిట్ పూర్తిచేసింది.. చిరంజీవి, త్రిష కృష్ణన్ తదితరులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని టాకీ పార్ట్స్, పాట, యాక్షన్ బ్లాక్‌ను చిత్రీకరించారు.. చిరంజీవి నివాసంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో సహా మొత్తం బృందంతో పాటు త్రిష కృష్ణన్ కొన్ని



ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఇదొక లెజెండరీ, అద్భుతమైన రోజు .విశ్వంభర.. అని ఆమె పోస్ట్‌చేశారు. చిరంజీవి, త్రిష, వశిష్ట, కీరవాణి, విక్రమ్, వంశీ, చోటా కె.నాయుడు, ఎఎస్ ప్రకాష్ కన్పిస్తున్న మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నీ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది.. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం 2025 సంక్రాంతికి జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# 'నీ దారే నీ కథ' టీజర్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత



తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.

# కారుణ్య శ్రేయాన్స్ కొత్త సినిమా ప్రారంభం

క్రిస్పి, సస్పెన్స్, థ్రిల్లర్ కథతోకారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్‌పై పోతురాజు నర్సింహారావు, కందిమళ్ల సాయితేజ నిర్మాణంలో ఊర శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రొడక్షన్‌నెం1 చిత్రం పూజా కార్యక్రమాలతోప్రారంభమైంది.. అమ్మ న్యూస్ ఛానల్ సిఇఒ కంది రామచంద్రారెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ ఇచ్చారు.. రచయిత బిక్కి కృష్ణ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లిరిక్ రైటర్‌కళారత్న బిక్కి కృష్ణ, చిత్ర నిర్మాత



పోతురాజునర్సింహారావు, దర్శకుడు ఊర శ్రీనివాస్, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీధర్ ఆత్రేయ, హీరోలు యశ్వంత్, సాయితేజ, హీరోయిన్లు ఆరుషి, నిఖిల, మాటల రచయిత దాసరి వెంకట్, కథ రచయిత సుస్మా ప్రియదర్శిని తదితరులుమాట్లాడారు.



న్యూ ఫోటో లుక్: నిధి అగర్వాల్

# కొత్త అనుభూతిని పంచేలా ఉంటుంది


తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ ఉన్న సినిమాల్లో డిజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులుఅంత తేలికగా మర్చిపోలేరు.. ఇపుడు డిజె టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ రాబోతోంది.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మల్లిక్‌రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... సిద్ధుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. దాదాపు ఇద్దరం ఒకేసారి సినీప్రయాణం స్టార్ట్‌చేశాం.. మేమిద్దరం కలిసి సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం... నా మొదటి సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనే సినిమా చేశాను.. మధ్యలోపెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది చాలా పెద్ద హిట్ అయ్యింది.. డిజే టిల్లు అద్భుతం సినిమాలు ఇంచుమించుగా ఒకే సమయంలో వచ్చాయచి..ఆ తర్వాత నేను,సిద్ధు కలిసి



ఒకసినిమా చేయాలని అనుకున్నాం.. అదే సమయంలోన నాగవంశీగారు టిల్లు స్క్వేర్.. చేస్తే బాగుంటుందని చెప్పటం, డిజె టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ ఇతర కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండటంతో నేను ఈ ప్రాజెక్టులోకి వచ్చాను.. మొదట కాస్త సంకోచించాను.. కానీ కథ, బాగా వచ్చేసరికి ఇక వెనకడుగు వేయలేదు. డిజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కు వత్యాసం ంఉటుంది.. డిజె టిల్లు డెడ్ బాడీ నేపథ్యంలో సాగే బ్లాక్ కామెడీ.. కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ,, కొన్ని సన్నివేశాలు ఉంటాయి.. డిజె టిల్లుని గుర్తుచేస్తూనే, టిల్లు స్క్వేర్ మీకోక కొత్త అనుభూతిని ఇస్తుంది. అనుపమ గొప్ప నటి,, ఈసినిమాలో లిల్లీ పాత్ర ఛాలెంజింగ్ రోల్ ఆ పాత్ర కోసం ఎందరో పేర్లను పరిశీలించాం.. కానీ అనుపమ పర్ఫెక్ట్ ఛాయిస్ అన్పించింది.. అనుపమను బోల్డ్‌గా చూపించాలనే ఉద్ధేశ్యంతోతల్లి పాత్రు రాసుకోలేదు.. లిల్లీ పాత్ర తీరే అలా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె న్యాయం చేయగలమని నమ్మాం.. ఆమె ఆ పాత్ర నూటికి నూరుశాతం న్యాయం చేసింది. సితార సంస్థ బడ్జెట్ గురించి ఎపుడూ మాట్లాడదు.. కంటెంట్ గురించి , క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడుతుంది.. యువ ప్రతిభను ప్రోత్సహిం చటంలో ముందుంటుంది.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

# 'లైన్ మ్యాన్'.. ఎప్పటికీ ప్రత్యేకమే

హీరో త్రిగుణ్...తాజాగా లైన్‌మ్యాన్ చిత్రంతో కన్నడ సినీ ఇండ్రస్టీలో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు.. వి.రఘుశాస్త్రి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకానుంది.. రాక్ ఎంటర్‌టైనర్స్ పతాకంపై నిర్మితమవుతోంది.. ఈచిత్రానికి ప్రచూర.పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో సహనిర్మాతలుగా



వ్యవహరిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోన త్రిగుణ్ మీడియాతో మాట్లాడారు.. లైన్ మ్యాన్ సినిమా కథతో పాటు మరో రెండు కథలను కూడ నిర్మాతలు నాకు పంపారని, అయితే ఈమూడింటిలో నాకు లైన్ మ్యాన్ కథ బాగా నచ్చిందన్నారు.ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్ గా సినిమా ఉంటూనే మంచి మెసేజ్‌ను ఇస్తుందన్నారు.. అది కూడా మన ప్రకృతికి సంబంధించిన విషయం కావటంతో నాకు కనెక్ట్ అయ్యిందన్నారు. నటుడిగా 23 సినిమాలుచేశానని, లైన్‌మ్యాన్ సినిమా ప్రత్యేకమైన చిత్రంగా

# 'శశివదనే' పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా: రక్షిత్ అట్లూరి

పలాస 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ హీరో.హీరోయిన్లుగా నటించిన చిత్రం శశివధనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మించారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19 ఈచిత్రం రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత మాట్లాడుతూ, అందరూ ఇచ్చిన సపోర్ట్‌తో మార్కెట్‌లో మా సినిమాకు ఓ మార్క్ వచ్చిందన్నారు. ఏప్రిల్ 5న విడుదల చేద్దామని అనుకున్నామని కానీ ఫస్ట్‌కాపీ చూసిన తర్వాత మా డిస్ట్రిబ్యూటర్స్



అందరూ సినిమాను ఏప్రిల్ 19న రిలీజ్ చేస్తే బాగుంటుందని అన్నారని తెలిపారు. వారి కోరిక మేరకు ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో కొరియోగ్రాఫర్ జెడి మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్, సినిమాటోగ్రాఫర్ శ్రీసాయికుమార్ దారా, చిత్ర సమర్పకురాలు గౌరీనాయుడు, చిత్ర దర్శకుడు సాయి మోహన్ ఉబ్బర, నిర్మాత అహితేజ్ బెల్లంకొండ, హీరోయిన్ కోమలీ ప్రసాద్, హీరో రక్షిత్ అట్లూరి తదితరులు మాట్లాడారు.

# 'పారిజాత పర్వం' టీజర్ రిలీజ్

చైతన్యరావు, సునీల్ , శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడిన, దినేష్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం... ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదలచేశారు.. చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ ఇలా సినిమాలోని



ప్రధాన పాత్రలనుపరిచయం చేస్తూ ప్రారంభమైన టీజర్ ఆసక్తికరంగా ఉంది.. యాక్షన్, డ్రామా ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకులను అలరించింది.. దర్శకుడు సంతోష్ కంభంపాటి హిలేరియస్ క్రైమ్‌కామెడీని ప్రేక్షకులకు అందించబోతున్నారని టీజర్ తెలియజేస్తోంది.. ఏప్రిల్ 19న ఈ చిత్రం ప్రపంచ వ్యాపనతంగా విడుదల కానుంది.

# ధనుష్ ప్రధాన పాత్రలో 'ఇళయరాజా' బయోపిక్

మ్యాస్ట్రో ఇళయరాజా అభిమానులు ఎంతో సంబరపడిపోతున్నారు.. చాలా రోజుల తర్వాత వారు ఇళయరాజా బయోపిక్ ఎపుడు స్టార్ట్ అవుతుందా? అని వెయిట్ చేశారు.. ఎట్టకేలకు మ్యాస్ట్రో బయోపిక్ ఇళయరాజా. పేరుతో తాజాగా చెన్నైలో ప్రారంభమైంది.. ఈ వేడుకకు యూనివరల్స్ హీరో కమల్‌హాసన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇళయరాజా మూర్తీభవించిన రెట్రోన లుక్‌లో ధనుష్ కన్పిస్తున్నారు. కెప్టెన్‌మిల్లర్‌సినిమా ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. కనెక్ట్ మీడయా , పికె ప్రైమ్ ప్రొడక్షన్ , మెర్క్యురీ మూవీస్ బానర్లపై శ్రీరామ్ భక్తి శరణ్, సికె పద్మకుమారి, వరుణ్ మాథుర్, ఇబంపరితి గజేంద్రన్, సౌరబ్ మిశ్రా



నిర్మిస్తునానసరు.. కె.నిరవ్‌షా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోన లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా కూడా పాల్గొన్నారు. ఇంకా డైరెక్టర్ వెట్రిమారన్ త్యాగరాజన్ కుమారరాజా, సహా పలువరు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచి ఇళయరాజాగారు అందించిన అద్భుతమైన మెలోడీ పాటలను విన మైమరుచిపోయేవాడిని అని అన్నారు. ఈ ప్రయాణంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో యూనివరనసల్ హీరోకమల్‌హాసన్ మాట్లాడుతూ, సినిమాచరిత్రలో ఇదొక అద్భుత ఘట్టమని పేర్కొన్నారు.

22-3pg5.qxd:22-3pg5.qxd 01/01/01 6:18 AM Page 1



# ముగ్గురు ఎంపిలు, 44 మంది బిజెపి కేడర్‌పై ఎఫ్ఐఆర్!



## కేంద్ర మంత్రి శోభ కరాండ్లజె పైనా కేసునమోదు

**బెంగళూరు, మార్చి 21:** విద్వేషప్రసంగాలు చేసారని రాజకీయ పార్టీలనాయకులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల అధికారులు బెంగళూరు ఎంపి తేజస్విసూర్య, కేంద్రమంత్రి శోభా కరాండ్లజేలపై కేసులునమోదుచేయాలని కోరడంతో పోలీసులు వీరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. బెంగళూరులోని కాటన్‌పేట్ పోలీసులు వీరిద్దరిపైనే కేసునమోదుచేసినట్లు తెలిపారు. బెంగళూరు సౌత్ ఎంపి తేజస్విసూర్యకూడా విద్వేష ప్రసంగంచేసారన్న అభియోగాలపై హలసూరు గేట్‌పోలీసులు కేసు నమోదుచేసారు. కేంద్ర ఎన్నికలసంఘం కర్ణాటక సిఇఒను వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని డిఎంకె చేసిన ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బిజెపి బెంగళూరు నార్త్ నియోజకవర్గ ఎంపి శోభా కరాండ్లజే, సౌత్ ఎంపి తేజస్విసూర్యలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే ఇవ్వాలని కూడా ఆదేశించింది. కరాండ్లజే తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అయితే ఎన్నికల సంఘంప్రతినిధుల ఫిర్యాదుల మేరకు కాటన్‌పేట్‌పోలీసులు కేంద్ర మంత్రిపై 123(3ఎ), 123(3), 125 ఆర్‌పి చట్టంపరిధిలో కేసునమోదుచేసారు. డిఎంకె తన ఫిర్యాదులో తమిళనాడు ప్రజలందరినీ ఉగ్రవాదులన్నట్లుగా మాట్లాడారని ఆరోపించింది. బెంగళూరులో జరిగిన నిరసనలో కరాండ్లజే మాట్లాడుతూ కర్ణాటకలో శాంతిభద్రతలు క్షీణించాయని, తమిళనాడు నుంచి వచ్చినవారు బాంబులు తెచ్చారని, ఢిల్లీనుంచి వచ్చినవారు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తున్నారని, కేరళనుంచి వచ్చినవారు యాసిడ్ దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అలాగే మదురై పోలీసులు కూడా కేంద్ర మంత్రి రెండు గ్రూపులను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారని పేర్కొంటూ కేసునమోదు చేసారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మరికొందరు డిఎంకెనేతలు కేంద్రమంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇక సౌత్ ఎంపి తేజస్విసూర్య కూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. రంజాన్‌మాసం ఆజాన్ వేళల్లో హనుమాన్ చాలీసా పఠించాలని ప్రజలను రెచ్చగొట్టారని పోలీసులకు ఫిర్యాదు అందింది. హసలూరు గేట్‌పోలీసులు మరో 44 మంది బిజెపి కార్యకర్తలపైనా కేసులునమోదుచేసారు. బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసిమోహన్‌పైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



### ఎన్నికల బరినుంచి

# తప్పకుంటున్న కాంగ్రెస్ నేతలు

#### గుజరాత్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**అహ్మదాబాద్, మార్చి 21:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుజరాత్ కాంగ్రెస్‌లో అభ్యర్థులకు గుబులు పెరిగింది. వరుసగా ఐదారు నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామనికూడా చెపుతున్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో బిజెపి మొత్తం 26 లోక్‌సభ స్థానాల్లో గెలిచినా ఆశ్చర్యం లేదు. మొత్తం స్థానాల్లో 17 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పోటీచేసే సత్తా ఉన్న అభ్యర్థులు కూడా ఇపుడు విత్‌డ్రా సమయానికి తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామని బాహాటంగానే చెపుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు రోహన్ గుప్తా తాను పోటీచేయదలిచిన అహ్మదాబాద్ ఈస్ట్ స్థానంలో విత్‌డ్రా చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తన తండ్రి ఒత్తిడిమేరకు తాను విత్‌డ్రా చేసుకోవాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. రోహన్ తండ్రి రాజ్‌కుమార్ గుప్తా గతంలో 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీచేసారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌ను ఈస్ట్ వెస్ట్‌గా విభజించారు. తన అభ్యర్థిత్వానికి తండ్రి ఒప్పుకోవడం లేదని, అంతేకాకుండా విత్‌డ్రా చేసుకుంటేనే తాను ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంటానని షరతు విదించినందున తనకు విత్‌డ్రాచేసుకోక తప్పదని ఆయన ప్రకటించారు. రెండుదశాబ్దాలక్రితం తనకు ఎదురయిన అనుభవాలను ఆయన ఈసందర్భంగా గుర్తుచేసారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ యూనిట్‌ను సంప్రదించకుండా రోహన్ ఈనిర్ణయం ప్రకటించారని కాంగ్రెస్‌ప్రతినిధి మనిష్ దోషి చెప్పారు. కేవలం రోహన్ ఒక్కడే కాకఉండా మరో ఐదారుగురు నేతలు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకుంటామని చెపుతున్నారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని కాంగ్రెస్‌ప్రతినిధి విమర్శించారు. ఈ విత్‌డ్రాల పర్వంచూస్తుంటే గుజరాత్‌లోబిజెపి మొత్తం అన్నిస్థానాల్లో కూడా గెలుస్తుందన్న ధీమా వ్యక్తం అవుతోంది.

## సమగ్రసమాచారంతో ఎన్నికల బాండ్ల వివరాలు

#### సిఇసికి ఇచ్చామన్న ఎస్బీఐ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను మొత్తంఎన్నికల సంఘానికి నివేదించినట్లు దిగ్గజబ్యాంకు ఎస్బీఐ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలుచేసింది. బాండ్ కొనుగోలుదారుపేరు, బాండ్‌పై ఉన్న ప్రత్యేక నెంబరు, ఏపార్టీ ఈ బాండ్‌ను సొమ్ముచేసుకున్నదీ, రాజకీయ పార్టీల ఖాతాల చివరి నాలుగు అంకెలు కూడా అందచేసినట్లు తెలిపింది. అలాగే ఎంతమొత్తంమేర బాండ్‌కొనుగోలు చేసారు. బాండ్‌పై ఉన్న నిర్దిష్టమైన విశిష్ట గుర్తింపు సంఖ్యతో సహ వివరాలిచ్చామనిఎస్బీఐ వివరించింది. ఈ వివరాలను ఎన్నికలసంఘం వెంటనే తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేయాలని కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. బాండ్ల వివరాలపై చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ మీకేంకావాలో అడిగితే అది మేం ఇస్తాం అన్నట్లుగా ఉందని, అందువల్ల మీకు ఏమేమికావాలో వివరాలిస్తే బ్యాంకు ఆ వివరాలు అందచేస్తుందని, ఎలాంటి సమాచారాన్ని తొక్కిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఈ పిటిషన్ విచారిస్తున్నట్లు సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. అంతకుముందు సోమవారమే సుప్రీంకోర్టు ఎస్బీఐను అన్ని వివరాలను అందచేయాలని గురువారం సాయంత్రం ఐదు గంటల్లోపు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. మొదటిసారి ఎస్బీఐ రెండు జాబితాలను ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటికే వాటిని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. మొదటి జాబితాలో దాతల వివరాలు, బాండ్ల డినామినేషన్లు, తేదీలు వంటివి ఇచ్చారు. మరో జాబితాలో రాజకీయపార్టీలు వివరాలు, బాండ్ల డినామినేషన్లు కూడా ఉన్నాయి.

# రూ.2.8 కోట్ల విరాళాలు నిలిపివేసిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన డెమొక్రటిక్ పార్టీ ఇండో అమెరికన్ వ్యాపారవేత్త ఇచ్చినమొత్తం సుమారు 3.4 లక్షల డాలర్ల విరాళాలను నిలిపివేసినట్లు మీడియా కథనాల ద్వారా తెలిసింది. పొలిటికో కథనం ప్రకారం బిడెన్ విక్టరీ ఫండ్ కోసం తాజాగా ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గౌరవ్ శ్రీవాస్తవ 50,000 డాలర్ల విరాళాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. అయితే అమెరికా చట్టాల ప్రకారం అది సాధ్యంకాదని, ఆ విరాళాన్ని నిలిపివేస్తున్నట్లు జో బైడెన్ ప్రచార అధికారి తెలిపారు. గతంలోనూ డెమొక్రాటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీకి తాను ఇచ్చిన 2.9 లక్షల డాలర్లను హోల్డ్‌లో పెడుతున్నట్లు చెప్పారు. లాస్‌ఏంజిల్స్‌కు చెందిన శ్రీవాస్తవ తన భార్య గౌరవ్ షారన్ పేరుతో, శ్రీవాస్తవ ఫ్యామిలీ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. తనకు ఇతర కంపెనీలు ఉన్నాయి. అయితే ఆ సంస్థలు నిత్యం చట్టపరమైన వివాదాల్లో చిక్కుకుంటాయి. అవి ఎలాంటి వివాదాలో మాత్రం తెలియరాలేదు. 2022లో బాలిలో జరిగిన ప్రపంచ ఆహార భద్రతా ఫోరంకు తన ఫ్యామిలీ 1 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించిందిన అనంతరం అతడి సంస్థల్లో వివాదాలు నెలకొన్నాయి. ఆ అంశాలు కోర్టు వరకు వెళ్లడంతో థింక్ ట్యాంక్ అట్లాంటిక్ కౌన్సిల్ అతనితో సంబంధాలు తెంచుకుంది. అమెరికా ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి ఒక వ్యక్తి 3,300 డాలర్లకు మించి విరాళం ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రచార కమిటీలకుమాత్రం విరాళాలు ఇవ్వడానికి అనుమతులున్నాయి. దాంతో డిసిసిసికి శ్రీవాస్తవ భారీగా విరాళంఇచ్చారు. ఆ విరాళాలను బివిఎఫ్ బైడెన్ ప్రచారానికి, డెమొక్రటిక్ నేషనల్ కమిటీకి, స్టేట్ పార్టీ యూనిట్లకు విభజించింది. ప్రస్తుతం తెరపైకి వస్తున్న వివాదాలతో ఆ విరాళాలను స్వచ్ఛంద సంస్థలకు బదిలీచేస్తున్నట్లు డెమొక్రట్‌ల ప్రతినిధి చెప్పారు. డిసిసిసికి విరాళం ఇచ్చిన సమయంలో గౌరవ్ తాను యూనిటీ రిసోర్స్ గ్రూప్ చైర్మన్‌ను అంటూ చెప్పుకున్నారని కథనం ద్వారా తెలిసింది. ప్రతికూల వాతావరణంలో విజయాన్ని సాధించే వ్యాపారాలు, ప్రభుత్వాలు, సంస్థల సమస్యలకు సమర్ధవంతమైన పరిష్కారాలను అందించే ప్రముఖ సంస్థ యూఆర్‌జి అంటూ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

బైడెన్ సెనేటర్‌గా ఉన్న సమయంలో అతడికి సహాయకుడిగా పనిచేసిన అంకిత్ దేశాయ్ నిర్వహించిన లాబీయింగ్ సంస్థఏర్పాటులో యూనిటీ రిసోర్స్ గ్రూప్ భాగమైందని పొలిటికో నివేదించింది. నాటో మిత్రపక్ష కమాండర్‌గా పనిచేసి, డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని చేజార్చుకున్న రిటైర్డ్ జనరల్ వెస్లీ క్లార్క్‌ను గౌరవ్ శ్రీవాస్తవ కన్సల్టెంట్‌గా నియమించుకున్నారు. కొన్ని కారణాల వల్ల విడిపోయారని పొలిటికో తెలిపింది. గౌరవ్ శ్రీవాస్తవకు వ్యక్తిగతంగా ఒక వెబ్‌సైట్ ఉంది. అందులోకి 'హాయ్, నేనో ఫిలాంథ్రోఫిస్ట్' అంటూ రావడం విశేషం.

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌దే

**వాషింగ్టన్, మార్చి 21:** భారత్ భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అసంబద్ధ వైఖరిని అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ.. భారత్‌దేనని తేల్చి చెప్పింది. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట చేసే ఆక్రమణ యత్నాలను తిప్పికొడుతున్నట్లు స్పష్టం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌పై గతకొన్నేళ్లుగా చైనా మొండి వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లెవేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల

### చైనాకు స్పష్టం చేసిన అమెరికా

ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల ప్రధాని మోడీ పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ఆయన ప్రారంభించారు. అయితే, ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)'గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోడీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమంటూ మళ్లీ పాత పాటే పాడడం మొదలుపెట్టింది.

# మోడీకీ పరివార్, మోడీకీ గ్యారంటీలను తొలగించాలి

### ప్రచురణ కర్తలు, రూపకర్తలపై చర్యలకు కాంగ్రెస్ డిమాండ్




**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రభుత్వ వనరులను దుర్వినియోగంచేస్తూ కేంద్రం ఎన్నికల ప్రచారంచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మోడీకి గ్యారంటీ, మోడీపరివార్ పేరిట ప్రచార ప్రకటనలు జోరుగా ఇస్తోందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని, తక్షణమే వీటిని నిరోధించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, సల్మాన్ కుర్షీద్, సుప్రియా శ్రీనాతేలు ఎన్నికలసంఘాన్ని కలిసారు. అలాగే ప్రధానిమోడీ ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులను అందచేసారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే బిజెపి చేస్తున్న అబద్ధపు ప్రకటనలపైనా చర్యలు తీసుకోవాలని, 2జి కేటాయింపుల అంశాన్ని పార్టీ కావాలనే ప్రచారంచేస్తోందని, దశాబ్దకాలంనాటి ఈకేసు ఎప్పుడో ముగిసిపోయిందని కేసులు కూడా నడిచిన అంశాన్ని గుర్తుచేసారు. ఈ ప్రచార ప్రకటనలను తొలగించడంతోపాటు అందుకు కారకులపై తక్షణ చర్యలుతీసుకోవాలని, ప్రచురణ కర్తలపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోడీ పరివార్‌ప్రకటనలతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రచారానికి ప్రభుత్వ నిధులు వినియోగించకూడదని వారు గుర్తుచేసారు. అలాగేప్రధాని పేరిట విడుదలయిన లేఖపైనా దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఢిల్లీ మెట్రోపైనా మోడీకీ గ్యారంటీ పేరిట చేసిన ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ఈ ప్రకటనలు తొలగించాలని డిమాండ్‌చేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులనుద్దేశించి అసభ్యకర పోస్టులుచేయడాన్ని కూడా మరో ఫిర్యాదుచేసింది. బిజెపి సోషల్ మీడియా హ్యాండిల్‌పై జరుగుతున్న ఈ అసభ్యకర ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయడంతోపాటు కారకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఐపిసి 1860, ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టాలని కాంగ్రెస ప్రతినిధి బృందం డిమాండ్‌చేసింది.

# తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 21:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దోషిగా తేలిన డిఎంకే నాయకుడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆర్ఎన్ రవి నిరాకరించడంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు అటు కేంద్రం, ఇటు ఆర్ఎన్ రవిపై సుప్రీం మండిపడింది. కాగా, జైలు శిక్ష నిలుపుదలతో ఎమ్మెల్యే పదవిని మళ్లీ దక్కించుకున్న డిఎంకే సీనియర్ నేతకే పొన్ముడిని రాష్ట్ర మంత్రి వర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి గవర్నర్ రవి నిరాకరించడంపై సిఎం స్టాలిన్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్‌లు బీవీ పార్ధివా, మనోజ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.డీఎంకే నేత కే పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు గవర్నర్‌కు ఒక రోజు సమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం.కాగా అక్రమాస్తుల కేసులో మద్రాసు హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో మూడేళ్ల జైలు శిక్ష విధించడంతో ఎమ్మెల్యే, మంత్రి పదవికి పొన్ముడి అనర్హుడైన విషయం తెలిసిందే.

ఆయన ప్రాతినిధ్యం వహించిన తిరుక్కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు గెజిట్‌లో కూడా ప్రకటించారు. ఈ పరిస్థితులలో జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీం కోర్టు గతవారం తీర్పు వెలువరించింది. ఈ పరిణామాల్లో పొన్ముడి మళ్లీ ఎమ్మెల్యే పదవి దక్కింది.అదే సమయంలో ఆయనకు మరోసారి మంత్రి పదవి అప్పగిస్తూ సిఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన సిఫారసును రాజ్‌భవన్‌కు పంపించారు. అయితే గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదం తెలియజేయలేదు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో పిటిషన్ దాఖలైంది. గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ గౌరవించడం లేదని పేర్కొంటూ, పొన్ముడి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేయించాలని గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు.ఈ పిటిషన్ గురువారం వాయిదా వేయిగా.. గవర్నర్ తీరుపై కోర్టు తీవ్రంగా స్పందించింది.



# ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే

**న్యూఢిల్లీ, మార్చి 21:** అమర్‌నాథ్ యాత్రకు ప్రభుత్వం తాజాగా టైంటేబుల్ విడుదల చేసింది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఈసారి భక్తులు సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని 45 రోజులు మాత్రమే దర్శనం చేసుకోగలుగుతారు. అమర్ నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు ప్రభుత్వం పలు షరతులు విధించింది. యాత్ర చేయబోయే ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి, వారు మెడికల్ సర్టిఫికెట్ తీసుకోవడంతో పాటు పలు మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది. పలు భద్రతా ఏర్పాట్లు చేసిన తరువాతనే ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్ర టైంటేబుల్‌ను విడుదల చేసింది.

2024 అమర్‌నాథ్ యాత్ర ఆషాఢ మాసంలోని కృష్ణపక్ష అష్టమి తిథినాడు ప్రారంభం కానుంది. అంటే జూన్ 29వ తేదీ అష్టమి తిథి మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యేడాది అమర్ నాథ్ యాత్ర ఆగస్టు 19తో ముగియనుంది. ప్రతి యేటా లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వెళుతుంటారు.

# భర్తతో కలిసి రైతు బజారుకు కేట్‌మిడిల్టన్

### రూమర్లకు చెక్



**లండన్, మార్చి 21:** మూడు నెలలుగా బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక ఊహగానాలు, వదంతులు వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రూమర్లకు చెక్‌పెడుతూ తన భర్త, వేల్ యువరాజు విలియమ్‌తో కలిసి కేట్ రైతు బజారుకు వచ్చారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే, ఆమె కేట్ కాదని, అచ్చం ఆమెను పోలిన హైడీ అగన్‌అనే మహిళఅని చాలా మంది అంటున్నారు. కానీ, ఈ వాదనను ఆమె అభిమానులు కొట్టిపారేస్తున్నారు. పక్కాగా ఆవిడ యువరాణేనని, ఈ విషయంలో సందేహం లేదని చెబుతున్నారు. దీంతో ఎవరీ హైడీ అగన్ అనే కొత్త చర్చ మొదలైంది. అగన్ ప్రొఫెషనల్ వెబ్‌సైట్ ప్రకారం.. అచ్చం కేట్ మిడిల్టన్ పోలికలతోఉండే ఆమె యుకెలో ఉంది. కేట్ రూపంలో ఉండటంవల్ల మీడియా ఈవెంట్‌లతో సహా వివిధ మాధ్య మాల్లో కనిపించింది. ఇక, యువరాజు విలియమ్‌తో ఉన్న మహిళ అగన్ అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె స్పందిం చారు. ఈ విడియోలో ఉన్నది తాను కాదని, తాను అప్పటికి తరగతి గదిలో పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉన్నానని అన్నారు. ఆ విడియోలో విలియమ్ పక్కన కేట్ ఉన్నారా? అనే దానిపై కొన్ని ఊహాగానాలు. సోషల్ మీడియాలో నా ఫాలోవర్లు అందులో ఉన్నది నేను అనుకుంటున్నారు.. కానీ అదివాస్తవం కాదని నాకుతెలుసు. ఆ సమయంలో నేను క్లాసులో ఉన్నారు.. కాబట్టి అది నేను కాదు.. ఆ విడియో ఉన్నది కేట్ మిడిల్టన్, విలియం అని నేను 100 శాతం నమ్ముతున్నాను' అని అగన్ స్పష్టం చేశారు.

# 'ఎన్నికల తర్వాత మా దేశాలకు రండి'

### మోడీని ఆహ్వానించిన పుతిన్, జెలెన్‌స్కీ



**మాస్కో, మార్చి 21:** రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతునిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించారు. ఆ దేశాల అధినేతలు వ్లాదిమిర్ పుతిన్, జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీని వారిద్దరూ తమ దేశాలకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్ పర్యటనలు చేపట్టాలని పుతిన్, జెలెన్‌స్కీ కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో భారత్‌తోనే శాంతిస్థాపన జరుగుతుందని అధినేతలిద్దరూ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. అయితే వారి ఆహ్వానాన్ని మోడీ అంగీకరించారా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ప్రధాని చివరి సారిగా 2018లో రష్యాలో పర్యటించారు. పుతిన్‌తో మాట్లాడిన మోడీ, వివాద పరిష్కారానికి చర్చలు. దౌత్యపరమైన చర్యలే శరణ్యమని సూచించారు. ఆ తర్వాత జెలెన్‌స్కీతో చర్చించిన ప్రధాని, ఆ దేశానికి మానవతా సహాయాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. మోడీ ఫోన్‌కాల్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'మా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతిస్తూ శాంతికోసం ప్రయత్నిస్తున్న భారత్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాం. త్వరలో స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులో న్యూఢిల్లీ, పాల్గొనడం చాలా ముఖ్యం' అని అన్నారు. గత రెండేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ దాడులు మొదలైన నాటి నుంచి ప్రధాని మోడీ పలుమార్లు ఆ దేశాధినేతలిద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. శాంతియుతంగా, దౌత్యపరంగా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత పుతిన్‌తో భేటీ అయిన మోడీ, ఇది యుద్ధాల శకం కాదని సూచించారు.

# 'ఇప్పుడు చట్టాన్ని ఆపితే గందరగోళమే'

### ఇసిల నియామకంపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికల ముందు ఇసిల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం విదితమే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఇసిలుగా బాధ్యతు చేపట్టిన మాజీ ఐఎఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. 'ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఇసిల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సిజెఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సిజెఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సిజెఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది.

# మా నేతలను ప్రచారానికి పంపించలేకపోతున్నాం

### రైలు టిక్కెట్‌కు కూడా డబ్బుల్లేవ్: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల ప్రచార సమయంలో మా నేతలను ఎక్కడకూ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలను పక్కన పెట్టాం. కనీసం రైలు టిక్కెట్లు కొనడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై ఆయన మాట్లాడుతూ, తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రధాని మోడీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం కూడా చేయలేకపోతున్నట్లు తెలిపారు. తమ పార్టీపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేరపూరిత చర్యకు పాల్పడుతున్నారన్నారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ రోజుల్లో బ్యాంకు ఖాతాలు పనిచేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అన్నారు. తాము ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమపార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమే అన్నారు. దేశంలో 20శాతం మంది ఓటర్లు తమకు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. కానీ తాము రెండు రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

22-3pg6exHMNWJQE.qxd:22-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:00 AM Page 1



# బంగారం కొనాలంటే తస్మాత్ జాగ్రత్త

### పలు దొంగతనాల్లోని ముద్దాయిలు అరెస్టు : కావలి డిఎస్పీ వెంకటరమణ



**కావలి మార్చి 21 ప్రభాతవార్త** నెల్లూరులోని అట్టిక గోల్డ్‌లో బంగారం కొనాలంటే తస్మాత్ జాగ్రత్త అని కావలి డిఎస్పీ వెంకటరమణ తెలిపారు. పలు దొంగతనాల్లోని ముద్దాయిలను కావలి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వెంకటరమణ వివరాలు వెల్లడించారు. కావలికి చెందిన దాడి వెంకటరామన్, కందుకూరి వెంకట తిరుమల నాగరాజు, కొప్పోలు రవిబాబు ఫిర్యాదులను పురస్కరించుకుని దొంగలకోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. ఫిర్యాదుదారుల ఇళ్లల్లో దొంగలు దొంగతనాలు చేసి బంగారం దొంగిలించారన్నారు. ఈ దొంగలను 2020 సంవత్సరంలో అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ దొంగలు దొంగిలించిన బంగారాన్ని ముత్తూట్ గోల్డ్‌లో పెట్టారన్నారు. ఆ నాడు పేపర్‌లో వచ్చిన అట్టిక గోల్డ్ యాడ్ చూసిన దొంగలు నెల్లూరులోని అట్టిక గోల్డ్ మేనేజర్ ఎస్‌కె సల్మాన్ ఖాన్‌ను సంప్రదించారన్నారు. ఎలాంటి బంగారాన్నయినా కొంటామని మా ఓనర్ బాబు ఎలాంటి కోర్టు వివాదాలైనా చూసుకుంటారని అట్టిక గోల్డ్ మేనేజర్ దొంగలకు చెప్పారన్నారు. దీంతో నాయుడుపేట ముత్తూట్‌లో పెట్టిన నగలను అట్టిక గోల్డ్ మేనేజర్ సల్మాన్‌ఖాన్ తొమ్మిది లక్షల యాభైవేలు కట్టి బంగారు నగలను విడిపించారన్నారు. ఆ బంగారాన్ని అట్టిక గోల్డ్‌లో అమ్మి దొంగలకు ఐదలక్షల అరవై తొమ్మిది వేలు ఇచ్చారన్నారు. అట్టిక గోల్డ్ సల్మాన్‌ఖాన్ నిబంధనలకు విరుద్ధంగా బంగారాన్ని అమ్మినందున అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ వెంకటరమణ తెలిపారు. అందువల్ల ఈ షాపులో బంగారం కొనాలంటే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ తెలిపారు. పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడి బంగారు నగలు దొంగిలించిన వారిని ఆరుమందిని అరెస్టుచేసి కోర్టుకు పంపగా రిమాండ్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి పట్టణానికి చెందిన గుత్తికొండ పవన్‌కుమార్, గోదావరి జిల్లాకు చెందిన జక్కంశెట్టి నాగరాజు, విశాఖపట్నం గాజువాకకు చెందిన గుల్లా నాగశశి, హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన మంచం శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన మంజుల చంద్రశేఖర్, నెల్లూరు అట్టిక గోల్డ్ కంపెనీ మేనేజర్ సల్మాన్ ఖాన్, బెంగుళూరు అట్టిక గోల్డ్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్‌లను అరెస్టు చేసినట్లు కావలి డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ రాజేష్, కానిస్టేబుళ్లు శ్రీనివాసలురెడ్డి, రవి, శంకర్‌లు పాల్గొన్నారు.

# బౌద్ధమతంలో నైతిక విలువలకు ప్రాధాన్యత

### - తైవాన్‌కు చెందిన ప్రొఫెసర్ క్రిస్టిచాంగ్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 21,ప్రభాతవార్త :** బౌద్ధమతంలో మానవ జీవన గమనం ఇమిడి ఉంటుందని నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని తైవాన్ దేశానికి చెందిన ఆచార్య క్రిస్టీ చాంగ్ అన్నారు. రెండోరోజు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుద్ధిజం విభాగం మూడురోజుల గ్లోబల్ సెమినార్‌లో రెండో రోజు బౌద్ధానికి, విజ్ఞానశాస్త్రం మనో విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన అంశాలను వివరించారు .రెండోరోజు 8సెషన్లలో 40కి పైగా పరిశోధనా పత్రాల సమర్పణ జరిగినట్లు సదసు ్స డైరెక్టర్ ఆచార్య ఎల్.ఉదయ్‌కుమార్ తెలిపారు. లావోస్‌లో సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన అంశాలను లావోస్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ భౌశ్రీ పుటవోయింగ్ వివరించారు. ఐఐటి ముంబై నుంచి వచ్చిన ప్రొఫెసర్ సిడి సెబాస్టియన్ మాట్లాడుతూ మానవ ఆలోచన విధానాలు, భావోద్వేగాలు మొదలైన అంశాలను వివరించి బౌద్ధంలో అన్ని రకాల సమస్యలకు పరిష్కార మార్గాలు ఉంటాయన్నారు. శ్రీలంక నుంచి పాల్గొన్న ఆచార్య అశోక్ ప్రియదర్శన మాట్లాడుతూ శాంతియుత, స్వేచ్ఛాయుత సమాజానికి బౌద్ధం ఏ విధంగా దోహద పడుతుందో అనే విషయాలను వివరించారు. ప్రొఫెసర్ ముక్కామల్ హెచ్ భోగ్య మానవ ఆలోచన విధానాల దృక్పథం, క్షణికాలోచన విధానాల గురించి మాట్లాడారు. ఈ సదస్సులో పలువురు బౌద్ధ పరిశోధకులు, మాంక్స్, నన్‌లు వారి పరిశోధనా వ్యాసాలను విపులంగా వివరించారు.

రెండోరోజు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, సిడిఈ డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, టూరిజం విభాగాధిపతి ఆచార్య పూర్ణచంద్రరావు, తదతరులు పర్యవేక్షించారు.

# నేడు ఏపి లాసెట్, పిజీ లాసెట్ 2024నోటిఫికేషన్ విడుదల



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 21,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో న్యాయశాస్త్ర కోరు ్సల్లో ప్రవేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఏపి లా కామన్ ఎంట్రన్ ్స టెస్ట్, ఏపి పోస్టు గ్రాడ్యుయేషన్ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేస్తున్నట్లు లాసెట్ - 2024చైర్మన్ ,ఏఎన్‌యు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, కన్వీనర్ ప్రొఫెసర్ బి. సత్య నారాయణ తెలిపారు. గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని లాసెట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు కన్వీనర్ సత్యనారాయణ నోటిఫికేషన్ వివరాలను వెల్లడించారు. 3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సు, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సు, 2ఏళ్ళ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుకు సంబంధించిన నోటిఫికేషన్ ద్వారా ఈనెల 26నుంచి ఆన్‌లైన్ దా ్వరా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 25వ తేదీలోగా ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అభ్యర్థులు దర ఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. రూ.500ల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26నుంచి మే 3వ తేది వరకు, రూ.1000ల అపరాధ రుసుముతో మే 4నుంచి 11వ తేది వరకు, రూ.2000లు అపరాధ రుసుముతో మే 12 నుంచి 20వ తేది వరకు, రూ.3000లు అపరాధ రుసుముతో మే 21నుంచి 29వ తేది వరకు దరఖాస్తులు సమర్పించుకునే వీలును కలి ్పంచినట్లు పేర్కొన్నారు. సమర్పించిన దరఖాస్తులలో మారు ్పలు చేసుకునేందుకు మే 30నుంచి జూన్ 1వ తేది వరకు అవకాశం ఇస్తున ్నట్లు పేర్కొన్నారు. జూన్ 3వ తేది నుంచి హాల్ టిక్కెట్లు అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. జూన్ 9న మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు రాష్ట్రవ్యాప ్తంగా ఆన్‌లైన్‌లో లాసెట్ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు .అనంతరం 10వ తేదిన ప్రిలిమినరీకి విడుదల చేస్తామని, 11,12తేదీల్లో ఏదైనా అబ్జెక్షన్స్ ఉంటే సమరి ్పంచేందుకు వీలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సుకు 10+2+3, యూజీ కోర్సులు ఉత్తీర్ణత సాధించినవారు, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సుకు ఇంటర్మీడియట్ 10+2కోరు ్స పూర్తిచేసిన వారు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే 2ఏళ్ళ ఎల్ఎల్ఎమ్ కోర్సుకు, 3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సుగాని 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోరు ్సగాని పూర్తిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. లాసెట్ పరీక్షను 120మారు ్కలకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎంట్రన్స్ టెస్ట్‌లో 35శాతం మార్కులు సాధించిన వారిని అర్హులుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. లాసెట్ దరఖాస్తులకు సంబందించిన పూర్తి వివరాలను cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఏమైనా సందేహాలుంటే లాసెట్ కారా ్యలయంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు 7993788813., 0863-2346171 నంబర్లలో సంప్రదించవచ్చని కన్వీనర్ సత్యనారాయణ వెల్లడించారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుక

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మనుమడు, నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వ హించారు.. ఈసందర్భంగా బర్త్‌డే కేక్‌ను కట్‌చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ, దేవాన్ష్ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దేవాన్ష్ అంటే చంద్రబాబు నాయుడుకి, బాలకృష్ణకు ఎంతో ఇష్టమన్నారు. ఏటా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నారా లోకేష్ దంపతులు తిరుమలలో అన్నదానం చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,

టిడిపి జాతీయ అధికార ప్రతినిది గురజాల మాల్యాద్రి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, రాష్ర పార్టీ అధికారప్రతినిధులు నాగూల్ మీరా, పిల్లి మాణిక్యరావు, పాతర్ల రమేష్, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ఏవి రమణ, పార్టీ కేంద్ర కార్యాలయ రెసెప్షన్ ఇన్‌చార్జి హసన్ బాషా, ఏఏ రావు, మునిరత్నం నాయుడు, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, బొల్లా పిచ్చయ్య, షేక్ సిద్ధా, నాని పాల్గొన్నారు.



# వైఎస్సార్సీ చివరి గడియల్లో డ్రగ్స్‌మాఫియా జాక్ పాట్

### - టిడిపి అధికార ప్రతినిధి నారా లోకేష్ ధ్వజం

**అమరావతి , మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ మాఫియా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఎలాగూ అధికారంలోకి రావటం అసాధ్యమని తెలిపోవటంతో అఖారి గడియల్లో వైసిపి చీకటి మాఫియా జాక్‌పాట్ కొట్టే పనిలో నిమగ్న మయ్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖతీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న సంగతి తనను కలవరానికి గురిచేసిందని లోకేష్ వెల్లడించారు. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే.. జె.గ్యాంగ్ ఎంత బరితెగిస్తుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరుపాళ్లు తాడేపల్లి ప్యాలెస్ అని అన్నారు. గతంలో కాకినాడ పోర్టులో స్వాధీనం చేసుకోగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే అన్నారు.. తాడేపల్లి ప్యాలెస్ కను సన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగిపోతున్నాయని పేర్కొన్నారు. టిడిపి ఎప్పటి నుంచో ఆందోళన చేస్తూ వస్తోందని తెలిపారు.. ఈ చీకటి వ్యవహారాలను బయట పెట్టామన్న అక్కసుతోనే గతంలో వైసిపి మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై కూడ దాడికి తెగబడ్డాయన్నారు.

# వైభవంగా పల్లకీ ఉత్సవం



స్వామి అమ్మవార్ల పల్లకీసేవలో పాల్గొన్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, మార్చి 21, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు వేసవి కాలంలో నడకమార్గంలో వేడికి ఇబ్బంది పడకుండా కూలింగ్ పెయింట్ వేశారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు ఆలయంలో ఈ వేసవికి కావాల్సిన సౌకర్యాల కల్పనను చేశారు. అలాగే కార్పెట్లు కూడా వేశారు. దుర్గమ్మ ఆలయంలో శ్రీ గంగాభవానీ సమేత స్వామి అమ్మవార్లను ముందుగా ముస్తాబు చేసిన పల్లకీలో వైభవంగా మాడ వీధుల్లో ఊరేగించారు. ఇఒ కెఎస్ రామారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆర్థిక మూలాలపై బిజెపి కుట్రపూరిత దాడి

### భారత ప్రజాస్వామిక వాతావరణం కలుషితంచేస్తున్న పిఎం మోడీ
### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్ని కలలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించ బోతుందని గుర్తించిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసి ఆర్థిక మూలాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నదని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొగిలి సునీత మాట్లాడుతూ నరేంద్రమోడీ రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కాకుండా అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భారత్ జోడోయాత్ర, న్యాయ యాత్ర తో ప్రజల్లో వచ్చిన స్పందనచూసి ఓర్వలేక ప్రజలనుంచి వచ్చి విరాళాలను స్థంబింప చేశారని ఆమె ఆరోపించారు.

మా డబ్బులను బలవంతంగా బిజెపి లాక్ చేసిందని ఆమె ఆరోపిం చారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రజలలే బిజెపి కి బుద్దిచెబుతారు. దేశంలో ఎక్కు సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాన మంత్రి చేయాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు మాని ఎన్నికలలో నిష్పక్షపాతంగా ప్రచారం చేసుకొని విధానాలు వ్యక్తికరించి

ప్రజల నుంచి ఓటు పొందాలని ఆమె సవాల్ చేశారు. ఎలక్టోరోల్ బాండ్ బిజెపి ఎన్నో అక్రమాలు చేసి విదేశాలలో భారత దేశ సమగ్రత దెబ్బతీసేవారి నుంచి కూడా విరాళాలు స్వీకరించిందని ఆమె ఆరోపించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆపాలన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని మహాలక్ష్మి పథంక ఉచితబస్సు ప్రయాణం, అంగన్‌వాడీలకు జీతాలు పెంపు, ఆర్టీసికి జీతాలు పెంపు, ఆశావర్కర్‌ల జీతాల పెంపు , 500 రూపాయల కుసిలెండర్‌లు యువతకుఉద్యోగాలు ఇచ్చారనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శంబుల ఉషాశ్రీ, కవిత, అధిత స్వప్న తదితరలు పాల్గొన్నారు.

# గాడ్‌ఫాదర్‌లు లేకనే మాదిగలకు సీట్లు, పదవులు దక్కడం లేదు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం
### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ




గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలకు సీట్లు కేటాయింపులో అన్యాయం చేశాయని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు గాఢ్‌ఫాదర్ లేకనే పదవులు,సీట్లు దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో రెడ్డి ముఖ్యమంత్రి ఉంటే ..మాల సామాజిక వర్గం నుంచి డిప్యూటీ సిఎం ఉన్నారు. అలాగే భట్టివిక్రమార్క సోదరుడు మల్లురవి క్యాబినేట్ హోదాలో ఢీల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా ఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కూడా మాల సామాజికవర్గమేనన్నారు. కానీ 30ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్‌కుమార్‌కు మాత్రం అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఎందుకంటే వారికి గాడ్‌ఫాదర్లు ఉండటం వల్ల సీట్లు ,పదవులు దక్కుతున్నాయన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు, అంతకుమందు పనిచేసిన దామోదర సంజీవయ్య, బి.శంకరానంద్ కూడా మాల సామాజిక వర్గానికి చెందినవారేన్నారు. కావున తెలంగాణలో మాదిగ జనాభా చూడరు తమ నాయకుల సేవలు పరిగణలోకి తీసుకోరన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 85శాతం మాదిగల ఉంటే జాతీయ కార్యదర్శిగా సొంతజిల్లాలో పోటీ చేస్తానంటే సపంత్‌కుమార్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో బిజెపి మాదిగలకు 2సీట్లు కేటాయించిందని ఎడిసిడి వర్గీకరణకు సైతం అనుకూలంగా ఉందన్నారు. కావున తాము బిజెపికి మద్దతిస్తూ గెలిపించడానికి సర్వశక్తుల ప్రయత్నిస్తామన్నారు. బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లువేసి ,ప్రధాని వమోదదీ, బిజెపి స్టేట్ ఛీప్ కిషన్‌రెడ్డి అండగా నిలబడతామని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో 96 శాతం మంది మాంసాహారులే

### స్టాటిక్స్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 96 శాతం మంది మాంసాహారులు ఉన్నారు. జాతీయ సగటు కంటే 20 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా ప్రతీ వంద మందిలో 70 శాతం మంది మాంసాహారంపై మొగ్గు చూపారు. దేశంలోనే లక్షద్వీప్‌లో 100 శాతం మంది మాంసాహారులు కాగా, తర్వాత స్థానంలో కేరళ 98 శాతం, పుదుచ్చేరి 97 శాతం, తమిళనాడు 96.4 శాతం, తెలంగాణ 96 శాతం, ఆంధ్రప్రదేశ్ 96 శాతం మంది మాంసాహారులు ఉండగా, అత్యల్పంగా రాజస్థాన్‌లో 32.4 శాతం మంది ఉన్నారు. స్టాటిక్స్ ఆఫ్ ఇండియా మాంసాహార వినియోగంపై తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది 5 శాతం మాంసాహార వినియోగం పెరిగింది.

కాగా పురుషులతో పోల్చితే మాంసం తినే మహిళల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. వారానికి ఒకసారి కూడా తినని మహిళలు 39 శాతం మేర ఉన్నట్లు తేలింది. అదే పురుషులైతే వారానికి ఒకసారైనా తినేవారు 49 శాతం మంది ఉన్నారు.

# సిఎం రేవంత్‌కు కార్పొరేషన్ చైర్మన్‌ల ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** కొత్తగా నియామకమైన కార్పొరేషన్ చైర్మన్‌లు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితా విడుదల చేసిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాహుల్ న్యాయయాత్ర ముగింపు కోసం ముంబాయికి వెళ్ళి అటునుంచి అటు ఢిల్లీకి వెళ్ళిపోవడంతో కొత్తగా నామినేటెడ్ పదవులు పొందిన వారికి ఆయన అందుబాటులో లేకుండా పోయారు.

గురువారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో బిసి ఆర్థిసహకారసంస్థ చైర్మన్ టిపిసిసి ఒబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా అక్కడ ఉన్నారు. వికలాంగుల పెరిక కుల సంక్షేమం కోసం ముత్తీనేని వీరయ్య కృషిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

దివ్యాంగుల ఫైనాన్స్ కోఆపరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు రేవంత్‌రెడ్డిని ముత్తినేని వీరయ్యకలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పురగిరి క్షత్రియ పెరిక సామాజిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప అంశమనిఅన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తనైన నన్ను అతి చిన్న వయస్సులోనే ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీకి చైర్మన్‌గా అవకాశం కల్పించారని మీకు ఎప్పటికి రుణపడి వుంటానని ఫిషరీష్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు.

ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాధాలు తెలిపారు.

# సోయం బాపూరావుకు నామినేటెడ్ పోస్టు?

### త్వరలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీకి..

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బిజెపి సీనియర్ నేత, ఆదిలా బాద్ ఎంపి సోయం బాపూరావు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పోస్టు ఇచ్చేందుకు పార్టీ హైకమాండ్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో సోయం బాపూరావు పార్టీ మారడం విరమిం చుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోయం బాపూరావు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపి సీటును సోయం బాపూరావుకు కాకుండా బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన నగేష్‌కు కేటాయిం చారు. ఈ సందర్భంగా సోయం తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి మారుతారన్న ఊహాగానాలు వినిపించాయి. కానీ బిజెపి నేతలు సోయం బుజ్జగించి పార్టీ మారకుండా ఉండేందుకు నామినేటెడ్ పోస్టును ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతో ష్‌ను కలిపిస్తానని కిషన్‌రెడ్డి హామి ఇవ్వడంతో పార్టీ మారే ఆలో చనను విరమించుకున్నట్లు తెలిసింది.

22-3pg7exHMNWJQE.qxd:22-3pg7exHMNWJQE.qxd 01/01/01 6:58 AM Page 1



# ఎన్నారైల సేవలు రోగులకు ఎంతో ఉపయోగం



ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

## ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 21, ప్రభాతవార్త:** ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రిలోని రోగులకు ఎన్నారైలు, ఫార్మా కంపెనీలు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆసుపత్రిలో శ్రీనివాస్ మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఒకటిన్నర సంవత్సరాల నుండి డా.శరత్ అద్దంకి తన సొంత వ్యయంతో ఆస్పత్రిలో చేపడుతున్న శానిటేషన్, సెక్యూరిటీ అండ్ అవేర్నెస్ కార్యక్రమాలను గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణకు అవసరమైన అవగాహన సెంటర్‌ను పరిశీలించడంతో పాటు రోగులకు పండ్లను పంపిణీ చేసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన సదుపాయల కల్పనలో ఎన్నారైలు, ఫార్మాకంపెనీలు స్వచ్ఛందంగా తమ సేవా కార్యక్రమాలను సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో సదుపాయాల కల్పనకు ఉపయోగించాలని కోరారు. ఎం.ఎన్.జె ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌లు ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహకు వివరించారు. వీరి వెంట ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అద్దంకి శరత్, ట్రస్టీ మిక్ గల్లెర్, ప్రోగ్రాం డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎం.ఎన్.జె ఆస్పత్రిలోని వివిధ విభాగాల ప్రొఫెసర్లు, డాక్టర్లతో పాటు నాంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు వి.భుజేందర్‌కుమార్, రవి, పవన్ కుమార్, క్రాంతి కిరణ్, అంబేద్కర్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో బిసి ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ భేటీ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తనకు బిసి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచిచన సహకారం అంద జేసి నందుకు ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డికి బిసి ఆర్థిక సహ కారం సంస్థ చైర్మన్, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలి పారు. గురువారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి సారు. ఈ సంద ర్భంగా బిసి సహకార సంస్థకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని సిఎం హామి ఇచ్చారని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.

# అడవుల రక్షణకు ఉద్యమించాలి

## హరితయజ్ఞంలో ప్రజలు భాగస్వాములు కావాలి

## ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేందుకు ఉద్యమించాల్సి న అవసరం ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ మమేకమై జీవించడమే అర్ధవంతమైన జీవితమని పేర్కొన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్స వం సందర్భంగా మంత్రి కొండా విడుదల చేసిన ప్రకటనలో అడవులను సంరక్షించుకునే దిశగా ప్రతీయేటా అటవీ దినోత్స వాన్ని జరుపుకుంటు న్నామని పేర్కొన్నారు. అడవుల ప్రాముఖ్యత, అడవులతో మనిషికున్న అనుబంధం, అడవుల సంరక్షణకు అనుసరించాల్సి న కార్యాచరణ, అడవులకు సంరక్షించుకోని పక్షంలో తలెత్తే విపత్కర పరిస్థితులను అటవీ దినోత్స వం సందర్భంగా అవలోకనం చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యం లో ఈ ఏడు అడవులు, ఆవిష్కరణలు మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్స వాన్ని నిర్వహిం చుకుంటున్నారని తెలిపారు. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో అడవులు నానాటికీ అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు ఎదుర్కొంటున్నామనీ, పర్యావ రణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# 11పైగా ఎంపి సీట్లు గెలుస్తాం

## మేం గేట్లు ఎత్తితే బిఆర్ఎస్ ఖాళీ ఖాయం

## కాంగ్రెస్‌లో జూనియర్‌ని.. నేనెలా సిఎం అవుతా

## మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 11కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను జూనియర్‌ననీ, తానెలా ముఖ్యమంత్రిని అవుతానని ప్రశ్నించారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్‌గా మాట్లాడారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటూ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. నేను ముఖ్యమంత్రి అవుతానని అనుకుంటే బుద్ధి తక్కువ అవుతుందని వ్యాఖ్యానించారు. రోజూ సీఎంతో ఉంటే ముఖ్యమంత్రి అవుతనా ? ఎన్నికల తరువాత సీఎం అవుతానంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమనీ, కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ 11కు పైగా సీట్లలో సునాయాసంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 3 సీట్లలో పోటాపోటీ ఉంటుందనీ, బీజేపీ 2, బీఆర్ఎస్ 1 సీటు గెలిచే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదనీ, మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందన్నారు. కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ తమను తప్పుదోవ పట్టిస్తున్నదనీ, అలా చేస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చేస్తున్నామనీ, నీటి కొరతపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. ధరణిలో ఎవరెవరి భూములు మారాయో ఆధారాలతో సహా శ్వేతపత్రం విడుదల చేస్తామనీ, పదేళ్లుగా ధరణిని రహస్యంగా ఉంచారనీ, ధరణి కమిటీ నుంచి సలహాలు తీసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గత పదేళ్లుగా సమాచార శాఖకు మంత్రే లేదనీ, కాంగ్రెస్ వచ్చాక ఆ పోస్టు వచ్చిందన్నారు. మేము ఇంకా గేట్లు ఎత్తలేదు. గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందనీ, మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆరెస్ పదేపదే రెచ్చగొడుతోందనీ, ఆ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# ఓరుగల్లు హస్తం పార్టీలో ఉత్కంఠ

## ఎంపి సీటుపై వీడని పీటముడి.. ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్

## దొమ్మటి సాంబయ్య, పసునూరి దయాకర్, బొడ్డు సునీత, సింగారపు ఇందిర, పరంజ్యోతి తీవ్రప్రయత్నాలు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను ప్రకటించడానికి ఆచితూచి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపి సీట్లు ఉండగా అందులో నాలుగు ఎంపి అభ్యర్థులను ప్రకటించిన విషయం విధీతమే. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఒక్కో పార్లమెంట్ స్థానానికి మూడు నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతుం డటంతో ఒక్కో గెలుపు గుర్రాల కోసం డిల్లీ పెద్దల సమక్షంలో గత రెండు రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరికొంత మంది మంత్రులు, సోనియా, రాహుల్, ప్రియాక, కేసి వేణుగోపాల్‌తో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తుండటంతో ఆశావాహుల్లో తీవ్రఉత్కంఠత నెలకొంది. ముఖ్యం గా చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన వరంగల్ ఎంపి సీటుపై ఇంకా ఉత్కంఠతన కొనసాగుతుంది. గత వారం రోజులుగా నేడో రేపో ప్రకటిస్తామని అదిష్టానం వైపు ఆశతో ఎదురుచూస్తున్న ఆశావాహులందరు హైదరాబాద్ టూ డిల్లీ పెద్దల చుట్టు తమ గ్రాండ్ పాదర్‌ల వద్ద ప్రదిక్షణలు చేస్తున్నారు. గతంలో వరంగల్ పార్లమెంట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం అందులో మొదటగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను అదిష్టానం ఖరారు చేసింది. నేడో రేపో బిఆర్ఎస్‌ను వీడి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు దాదాపుగా బిజెపి నుండి టిక్కెట్ ఖరారైనట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మొదటి నుండి చర్చ జరిగినట్లుగా అద్దంకి దయాకర్ లేదా దొమ్మటి సాంబయ్య మధ్య పోటీ ఉండటం దొమ్మటి సాంబయ్యకు కొందరు ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దాదాపు దొమ్మటి సాంబయ్యకే ఖరారు అవుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే వరంగల్ సిట్టింగ్ బిఆర్ఎస్ ఎంపి పసునూరి దయాకర్, మంత్రి కొండా సురేక ఆధ్వర్యంలో ఇటీవలనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం కొత్తగా పసునూరి పేరుకూడా తెరపైకి వచ్చింది. స్టేషన్ ఘన్‌పూర్ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన సింగారపు ఇందిరా కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. సెయింట్ పాల్ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి బొడ్డు సునిత కూడా వరంగల్ టిక్కెట్ ఆశిస్తుంది. వరంగల్ ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పరంజ్యోతి కూడా ఎంపి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ ఐదుగురు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఏ అభ్యర్థి అయితే సునాయిసంగా గెలుస్తారో అదిష్టానం ఆలోచిస్తుంది. ఇదిలా ఉండగా ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం వరంగల్ ఎంపి అభ్యర్థిత్వంపై పీటముడి వీడక పోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈ ఐదుగురిలో మరి అదిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతుందో నేడో రేపో తెలియనుంది.

# ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీల సమస్యలకు తెరదించుతాం

## క్రషర్ యజమానుల సమ్మె విరమించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** క్రషర్ యజమానులకు నిత్యం ఎదురొకంటున్న ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీ సమస్యలకు శాశ్వత పరిష్కారంతో వారి బాధలకు తెరదించుతామని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి బంజారాహిల్స్‌లోని నివాసంలో తెలంగాణ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డితో సమావేశమైనారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి మాట్లాడుతూ క్రషర్ యజమానులు ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెను వెంటనే విరమించాలని యధావిధిగా స్టోన్ మెటిరియల్ సప్లయ్ చేయాలని కోరారు. కషర్ యజమానుల సంఘం అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఈ సందర్భంగా తమ సమస్యలు వివరిస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మా క్రషర్ రంగం గుంతల మెజర్‌మెంట్ వేసి ఇప్పుడు రాయల్టీ చెల్లించానలి చెప్పడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పనులకు మాత్రమే అత్యధిక మెటిరియల్ సప్లయ్ చేశామని కాంట్రాక్టు బిల్లుల సందర్భంగా రాయల్టీ కట్‌చేసి నికరమొత్తం చెల్లింపులు చేస్తారని ఆయన తెలిపారు. ప్రైవేట్ వాటికి కూడా ఎప్పటి కప్పుడు రాయల్టీలు తీసుకోవాలని ఆయనసూచించారు. మంత్రివేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ముఖ్యమంత్రితో మీ చర్చించి మీ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత పదేళ్ళుగా ఏవిధమైన రోడ్లు ఇతర అభివృద్ధి పనులు జరగలేదని ఈ ప్రభుత్వం రాగానే రోడ్లు వేస్తున్నామని ఆయన తెలిపారు. దాదాపు రెండువేల కోట్ల విలువగల రోడ్లు వేస్తున్నామని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందిన అన్నారు. రీజినల్ రింగ్‌రోడ్ సూపర్ గేమ్ చేంజర్‌గా మారనున్నది ఈ సమయంలో కంకర ఇతర స్టోన్ మెటిరియల్ సరఫరా నిలిపివేస్తే మీకు, ప్రభుత్వానికి నష్టమని ఆయన అన్నారు.

# కన్నతల్లి కర్కశత్వం.. చిన్నారిని చంపిన కుక్కలు

**మంచిర్యాల, మార్చి 21, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** కన్నపేగు బంధాన్ని తల్లి విడిచిపెట్టింది. అత్యంత కర్కశంగా అభం శుభం తెలియని చిన్నారిని రాత్రివేళ పొలాల్లో వదిలి తన దారిన తాను వెళ్లిపోయింది. అక్కడ తిరుగాడే కుక్కలు చిన్నారిపై దాడి చేసి పీక్కు తిన్నాయి. చిన్నారి శరీర భాగాలను సుమారు కిలోమీటరు వరకు లాక్కెళ్లాయి. ఈ దృశ్యాలు చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగ అనే మహిళ ఎనిమిది నెలల ఆడ పసికందును బుధవారం రాత్రి సమ యంలో గ్రామ శివార్లలో ఉన్న పొలాల్లో వదిలి వెళ్లిపోయింది. వీధి కుక్కలు చిన్నారిపై దాడి చేసి చంపివేశాయి. పసికందు మృతదేహాన్ని పీక్కు తిన్నాయి. గురువారం ఉద యం పొలాల్లో పసికందు శరీరభాగాలు పడిఉండటం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. సబ్ఇన్‌స్పెక్టర్ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, కేస్లాపూర్‌కు చెందిన గంగ అనే మహిళను అదుపులో తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

# హాస్పిటల్‌లో బాలుడి కిడ్నాప్

**హైదరాబాద్ (జీడిమెట్ల), మార్చి 21, ప్రభాతవార్త :** భార్య చికిత్స కోసం కుటుంబ సమేతం గా హాస్పిటల్‌కి వెళ్లి పక్కనే ఉన్న మహిళలను నమ్మి ఆమెకు బాలుని అప్పగించి డాక్టర్ వద్దకు చెకప్‌గా వెళ్ళి వచ్చి చూడగా గుర్తు తెలియని మహిళ బాలుని ఎత్తుకెళ్ళిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంలో నివాసం ఉండే రాజశేఖర్‌రెడ్డి తన భార్య సుజాత ఆరోగ్యం బాగోలేదని తన కొడుకు ఇషాంత్‌రెడ్డి (4), తన కుమార్తె, భార్య సుజాతతో కలిసి మల్లారెడ్డి హాస్పిటల్‌కు చెకప్ కోసం వెళ్ళారు. అక్కడ ఒక మహిళ తన పిల్లలతో కలిసి ఉంది. డాక్టర్ రాగానే సుజాత చెకప్ కోసం డాక్టర్ దగ్గరకు వెళ్ళగా, పక్కనే ఉన్న మహిళ బాబును నేను చూసుకుంటాను, బాబు ఆడుకునేందుకు మీ ఫోన్ ఇచ్చి వెళ్ళండి అని చెప్పింది.

ఆ మాటలు నమ్మి రాజశేఖర్‌రెడ్డి బాబును అక్కడే వదిలి డాక్టర్ వద్దకు వెళ్లి తిరిగి వచ్చేలోపు ఆ మహిళ ఇతర పిల్లలు, తన బాబు కనిపిం చలేదు. వెంటనే సూరారం పోలీసులను ఆశ్ర యించి ఆ గుర్తు తెలియని మహిళే తన బాబును అపహరించినట్లు ఫి ర్యాదు చేశాడు. పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




ఇషాంత్‌రెడ్డి (ఫైల్)

# గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వంతెనపై నుంచి ఓ వ్యక్తి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీకు చెందిన తంగేళ్ళ శేషం రాజు(45) గురువారం భద్రాచలం వద్దకు చేరుకుని అకస్మాత్తుగా అతను బ్రిడ్జిపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. తరుచూ ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతుంటాడని, మృతికి గల కారణం ఆర్థిక ఇబ్బందులేనని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. జరిగిన సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అందిన వేతనాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వేతనాలకు నిధులు విడుదలయ్యాయి. ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు 6000 మంది ఏఎన్‌ఎంలు, 2600 మంది స్టాఫ్ నర్సులు, 3000 మంది ఎంఎల్‌హెచ్‌పిలతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్యులు, ఆయుష్ వైద్యులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో 22వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తామని ఉద్యోగులు రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కమిషనర్ ఈ అంశాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ, ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు చెల్లించారు. కాగా, ఈ అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ తాము చేసిన పోరాటం ఫలితంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు విడుదల అయ్యాయనీ, మిగతా బకాయి ఉన్న వేతనాలకు సంబంధించిన నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కళలు, సాహిత్యం మనిషి జీవితంతో మమేకం

## రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్

## తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానం



కీర్తి పురస్కార గ్రహీత మాడిశెట్టి గోపాల్‌తో డా. మంగారి రాజేందర్, తంగెడ కిషన్‌రావు, భట్టు రమేష్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 21, ప్రభాతవార్త :** సాంస్కృతిక కళలు, సాహిత్యం ప్రతీ మనిషి జీవితంతో ముడిపడి ఉంటాయని, వాటిని సంరక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్ (జింబో) అన్నారు. అందరూ వయస్సుతో నిమిత్తం లేకుండా పనిచేస్తూనే ఉండాలని, ముఖ్యంగా తన గుర్తింపు కోసమే కాకుండా సమాజహితం కోరుతూ ఒక శ్రామికుడుగా పనిచేయడం మంచి లక్షణమని ఆయన పేర్కొన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కీర్తి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మంగారి రాజేందర్ (జింబో) విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టురమేష్‌లతో కలిసి నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాలకు ఎంపిక చేయగా నిన్న 23మంది సాహితీమూర్తులు ఈరోజు మిగతా 23మంది సామాజిక, సాంస్కృతిక ప్రముఖులు కొల్లాపురం విమల–మహిళాభ్యుదయం; కొడాలి వెంకటేశ్వరరావు–లలితసంగీతం; ప్రసన్నకుమారి–శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు; ఎం.భిక్షు నాయక్–జానపద గాయకుడు; ఎస్.కె.బాబూజి–జానపద కళలు; రంగరాజు పద్మజ–ఉత్తమ రచయిత్రి; డా. నామని సుజనాదేవి–ఉత్తమ రచయిత్రి; కె.శ్రీదేవి–నవల; లలితారాజ్–ఉత్తమనటి; మోహన్‌సేనాపతి–ఉత్తమ నటుడు; గరికపాటి కాళిదాస్–నాటకరంగం; డా. ఆర్.ఎల్.వి.రమేష్–ఆంధ్రనాట్యం; డా. ఎస్.పి.భారతి–కూచిపూడి నృత్యం; జి.వి.ఎన్.రాజు–వ్యక్తిత్వ వికాసం; షరీఫ్‌గోరా–హేతువాద ప్రచారంలో కృషి; డా. చేగొని రవికుమార్–గ్రంథాలయ సమాచార విజ్ఞానం; అనుముల శ్రీనివాస్–గ్రంథాలయకర్త; మాడిశెట్టి గోపాల్–సాంస్కృతికసంస్థ నిర్వహణ; బి.వి.సత్యనగేష్–ఇంద్రజాలం; మృత్యుంజయ–కార్టూనిస్ట్; డా. నూనె వెంకటయ్య–జ్యోతిషం; సి.రామనాథశర్మ–ఉత్తమ ప్రధానో పాధ్యాయులు; గౌరివేముల–చిత్రలేఖనం– మహిళలను పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. పురస్కారం అందుకున్న మాడిశెట్టి గోపాల్ డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే జవహర్ సాహితీ కళాసమితిని స్థాపించి దాని ద్వారా వివిధ సాంస్కృతిక కాంమాడిశెట్టి గోపాల్యక్రమాలు నిర్వహించారు. చైతన్య కళాభారతి నాటక సంస్థలో బాధ్యునిగా తెలంగాణ స్థాయి నాటక పోటీలు నిర్వహించారు. పలు నాటకాలలో నటునిగా కూడా నటించి మెప్పు పొందారు. సమైక్య సాహితీ, సాహితీ గౌతమి సంస్థల అధ్యక్షునిగా అసంఖ్యాకమైన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా కళారూపాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. చెలిమి చెలిమెలు కవితా సంపుటిని వెలువరిండంతోపాటు వివిధ పుస్తకాలకు సైతం మాడిశెట్టి గోపాల్ సంపాదకత్వం వహించారు. ముందుగా సభకు రిజిస్ట్రార్ భట్టురమేష్ స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయం కావించి వారు సమాజానికి చేస్తున్న సాహిత్య, సామాజిక, సాంస్కృతిక కృషిని ప్రశంసించారు. విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

22-3pg10.qxd:22-3pg10.qxd 01/01/01 6:47 AM Page 1





# నేడే హైటెన్షన్ మ్యాచ్

### ఆర్సీబి-సిఎస్‌కె మధ్య తొలి ఉత్కంఠ పోరు

### ఐపిఎల్-2024కు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** విశ్వవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)–2024 సీజను 17 మ్యాచ్‌లో నేడు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఐపీఎల్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ లీగ్‌లో 10 జట్లు ఒకదానితో ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహిస్తోంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి తొలి మ్యాచ్‌పై పడింది.

# ఐపిఎల్‌లో ఛీర్ లీడర్సే స్పెషల్ అట్రాక్షన్


### వీరి సెలక్షన్ అంత ఈజీ కాదు



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ మంతా ఎప్పుడా ఎప్పుడా అని ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మ్యాచ్‌లు నేడు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ మ్యాచ్‌ల్లో ఆడే జట్లు తరపున ఛీర్ లీడర్స్ కూడా అందమైన విన్యాసాలతే అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్‌లో (ఐపీఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకటి. ఐపీఎల్ అనగానే స్టేడియం దాటే సిక్సులు, గాల్లో ఎగిరే వికెట్లు, కళ్లు చెదిరే క్యాచ్‌లే కాకుండా బౌండరీ లైన్ వద్ద అందంగా డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్ కూడా ఒక భాగమే. ప్రతీ ఐపీఎల్ సీజనులో ఛీర్ లీడర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. తమ జట్టు సాధించిన ప్రతీ బౌండరీ, వికెట్‌ను అదిరిపోయే స్టెప్పులతో సెలబ్రేట్ చేస్తారు. అంతేకాకుండా ఈ అందమైన భామల ఎంపిక, వారికి ఇచ్చే రెమ్యూనరేషన్, ఇతర సౌకర్యాలను గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరంగా ఉంటాయి.

సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లోనూ ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్‌గా మారడం అంత సులభం కాదు. వీరి ఎంపిక కూడా మామూలుగా ఉండదు. డ్యాన్సు, మోడలింగ్, ప్రేక్షకుల ముందు పర్ఫార్మ్ చేయడంలో అనుభం ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే ఛీర్ లీడర్ రోల్‌కి ఆడిషన్ చేస్తున్నప్పుడు అభ్యర్థులు ప్రిపేర్డ్ పర్ఫార్మెన్స్‌తో సిద్ధంగా ఉండాలి. ఆడిషన్‌లో సెలక్ట్ అయిన తర్వాతనే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రేక్షకులను అలరించే రోల్ లభిస్తుంది. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లో ఛీర్ లీడర్స్‌కు మంచి రెమ్యూనరేషన్ లభిస్తుంది. ఛీర్ లీడర్‌లు ఒక్కో మ్యాచ్‌కి దాదాపు 14 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకూ అందుకుంటారు. అయితే ఈ మొత్తం ఆయా ఫ్రాంఛైజీలను బట్టి మారుతూ ఉంటుందని తెలుస్తోంది. అందరూ ఒకే మొత్తాన్ని ఆఫర్ చేయకపోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్,

సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లు తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 12 వేల రూపాయలకు పైగా చెల్లిస్తాయి. ముంబాయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు దాదాపు 20 వేల రూపాయలు చొప్పున ఇస్తాయని సమాచారం. అత్యధికంగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంఛైజీ తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 24 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల మధ్య చెల్లిస్తుంది. చాలా మంది ఛీర్ లీడర్‌లు విదేశాల నుంచే వస్తుంటారు. దీంతో వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు, భారత్‌లో ఉన్న సమయంలో విలాసవంతమైన వసతి, రోజువారీ ఆహారం, ఇతర సౌకర్యాలు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ఖర్చులను ఆయా ఫ్రాంఛైజీలే భరిస్తాయి. తమ క్రికెట్ జట్టు బాగా రాణిస్తే ఈ ఆదాయంతో పాటు, ఛీర్ లీడర్‌లకు ప్రత్యేకంగా కొంత బోనస్ అమౌంట్ అందచేస్తారని తెలుస్తోంది. అంతే కాకుండా టోరీన గెలిచిన తర్వాత కూడా కొంత డబ్బు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఫ్రాంఛైజీలు చెబుతున్నాయి.




ఆట

# ఐపిఎల్‌లో కొత్త రూల్స్

### జట్ల మధ్య పోరు రసవత్తరంగా మార్చే యత్నం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** యావత్ క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపీఎల్) సీజను 17 నేటి నుండి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను రసవత్తరంగా మార్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ ఇండియా (బీసీసీఐ) ప్రయత్నం చేస్తోంది. తొలి మ్యాచ్‌లోనే రెండు జట్ల మధ్య జరిగే భీకర పోరుతో హైటెక్షన్ నెలకొననుంది. ఈ నెల 22న తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె), రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) జట్లు తలపడడంతో ఈ మ్యాచ్‌పై భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం బెంగుళూరు జట్టు చెన్నై చేరుకుంది. మరోవైపు సొంతగడ్డపై చెన్నై చెలరేగడానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా ఐపీఎల్ సీజన్ మొత్తం వివిధ జట్ల మధ్య హాట్ హాట్‌గా పోటీ నెలకొంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈ సారి ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కొత్త నిబంధనలు తెరముందుకు తెచ్చింది. ఈ ఐపీఎల్‌లో బ్యాట్, బాల్ మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేసేందుకు ఈ కొత్త రూల్స్‌ను ప్రవేశపెట్టింది. ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించింది. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే రూల్ ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రయోగాత్మకంగా ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు ఛాన్స్ వర్తింప చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ రూల్ విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024, సీజన్ 17 నుండి కొనసాగనుందని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. అలాగే ఐపీఎల్ 2024 మ్యాచ్‌ల సమయంలో స్టంపింగ్ కోసం రిఫరల్ అభ్యర్థించబడినప్పుడు క్యాచ్‌ను చెక్ చేసే నియమాన్ని కొనసాగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంచుకుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిబంధనలకు లోబడి లేదు. స్టంపింగ్ నిర్ణయాలను ఖరారు చేసే ముందు క్యాచ్‌ల కోసం చెక్‌లను చేర్చడం ద్వారా బిసిసిఐ ఫీల్డింగ్ వైపు నిష్పక్షపాతంగా ఉండేలా చూస్తుంది. ఇక జూన్ నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఐసిసి మరోసారి స్టాప్ క్లాక్ రూల్‌ను తీసువచ్చింది. అయితే ఈ రూల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వర్తించదు. ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకండ్ల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదన్న రూల్ తెచ్చింది. బౌలింగ్ టీమ్ ఒక ఓవర్ వేసిన తర్వాత నిముషం లోపు తర్వాతి ఓవర్ స్టార్ట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం స్టాప్ క్లాక్‌ను ఉపయోగిస్తారు. ఒక వేళ ఇన్నింగ్స్‌లో మూడు సార్లు 60 సెకండ్ల రూల్‌ను బ్రేక్ చేస్తే బౌలింగ్ టీమ్‌కు ఐదు రన్స్ పెనాల్టీ విధించి వాటిని బ్యాటింగ్ టీమ్ స్కోరులో జత చేరుస్తారు. వీటితో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో మరో కొత్త టెక్నాలజీని అమలు చేయనున్నారు. ఎంపైర్లు తీసుకునే నిర్ణయాల్లో మరింత కచ్చితత్వాన్ని, వేగాన్ని పెంచడానికి స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను అమలు చేయనున్నారు.


# వరల్డ్ హాకీ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు రెండో స్థానం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ హాకీ సమాఖ్య విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు రెండో స్థానంలో నిలిచాయి. భారత్ పురుషుల జట్టు ఒమన్, మలేషియాతో పాటు, రెండో స్థానంలో నిలిచింది. మూడు జట్లు 1400 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఇటీవలే ఆసియా చాంపియన్ షిప్‌ని గెలుచుకున్న భారత్ మస్కట్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో ఐదో స్థానానికే పరిమితమైంది. మరోవైపు ఒమన్ తొలి ప్రపంచకప్‌లోనే కాంస్య పతాన్ని గెలుచుకుంది. వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచిన మలేషియా ఆసియా చాంపియన్ షిప్‌లో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఇక వరల్డ్ కప్ చాంపియన్ షిప్‌లో విజయం సాధించడమే కాకుండా, యూరోపియన్ చాంపియన్ షిప్ గెలుచుకున్న నెదర్లాండ్స్ తొలి స్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ర్యాంగింగ్స్‌లో తొలిస్థానానికి ఎగబాకింది. మరోవైపు తలో 1350 పాయింట్లతో పోలాండ్, ఈజిప్ట్ ఐదో స్థానంలో నిలిచాయి. వరల్డ్ చాంపియన్ షిప్‌లో పోలాండ్ కాంస్య పతకాన్ని కోల్పోగా, ఈజిప్ట్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. 1200 పాయింట్లతో ట్రినిడాడ్, కెన్యా ఏడో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ కప్ ఛాలెంజర్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ 1150 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో, 1100 పాయింట్లతో ఆస్ట్రేలియా టాప్ 10లో చోటు దక్కించుకుంది. మరోవైపు వరల్డ్ కప్, యూరోపియన్ చాంపియన్ షిప్ టైటిల్స్ గెలుచుకున్న నెదర్లాండ్స్ మహిళల జట్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ఉరుగ్వే, సౌతాఫ్రికా నాలుగో స్థానంలో నిలిచాయి. 1250 పాయింట్లతో మలేషియా ఆరో స్థానంలో ఉంది. చెరో 1200 పాయింట్లతో ఉక్రెయిన్, న్యూజిలాండ్, యూఎస్ ఏడో స్థానంలో ఉన్నాయి. 1150 పాయింట్లతో నమీబియా పదో స్థానానికి పరిమితమైంది.



# దమానీ కంపెనీల్లో బుల్లిష్ రేటింగ్

**ముంబై, మార్చి 21:** రాధాకిషన్ దమానీ దేశంలో అవెన్యూ సూపర్ మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ స్టోర్లను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. గురువారం మార్కెట్లో పెట్టుబడి దారుల ఫోకస్ ఈ కంపెనీ షేర్ల పై ఉంది. ప్రారంభ ట్రేడింగ్‌లో కంపెనీషేర్లు 3శాతం పడిపోయి రూ.4,175.05 వద్ద ట్రేడవుతు న్నాయి. రానున్న రోజుల్లో ఈ స్టాక్ మరింత పెరగవచ్చుని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బ్రోకరేజ్ సంస్థ సిఎల్ఎస్ఇ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ షేర్లపై 'బై' ఇచ్చింది. ఈ క్రమంలో షేర్ టార్గెట్ ధరను రూ.5,107గా నిర్ణయించింది. ఇది ప్రస్తుత మార్కెట్ ధర కంటే దాదాపు 22 శాతం అధికం. రానున్న కాలంలో దేశంలో డీమార్ట్ స్టోర్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 341 నుంచి మూడు రెట్లు పెరుగుతాయని సిఎల్ఎస్ఎ అంచనా వేసింది. కంపెనీ చైన్‌లు కొత్త రాష్ట్రాలతో పాటు ఇప్పటికే ఉన్న రాష్ట్రాల్లోనూ తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. అవెన్యూ సూపర్‌మార్ట్స్ స్టాక్‌లో తదుపరి దశ వృద్ధిని ప్రైవేట్ లేబుల్‌లు ముందుకు తీసుకువెళతాయని కూడా సిఎల్ఎస్ఇ ఆశిస్తోంది. స్టాక్‌ను




ట్రాక్ చేస్తున్న 26 మంది నిపుణుల్లో, 11 మంది స్టాక్‌పై 'బై' రేటింగ్ అందించారు. ఆరుగురు హోల్డ్ రేటింగ్ ఇవ్వగా మిగిలిన 9మంది షేర్లను విక్రయించాలని సూచిస్తున్నారు. గడచిన యేడాది కాలంలో డీమార్ట్ స్టాక్ దాదాపు 22శాతం ర్యాలీని నమోదు చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే, రాధాకిషన్ దమానీ, అతని కుటుం బం మద్దతుతో నడుస్తున్న డీమార్ట్ రిటైల్ స్టోర్స్ ప్రాథ మిక గృహ, పర్సనల్ కేర్ ఉత్ప త్తులను రిటైల్ చేస్తోంది. కంపెనీ తన స్టోర్లను దేశవ్యాప్తం గా మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళ నాడు, పంజాబ్, రాజస్థాన్‌లలో కలిగి ఉంది.

# 'ఫెడ్' జోష్..సూచీల ర్యాలీ

**ముంబై, మార్చి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే, ఈ యేడాది మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఉదయం సెన్సెక్స్ 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 72,416.03–72,882.46 పాయింట్ల వద్ద చలించిన సూచి చివరికి సెన్సెక్స్ 539.50 పాయింట్లు పెరిగి 72,641.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 22,014.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ



బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ పుంజుకున్నాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవు తుండగా, బంగారం గరిష్టస్థాయికి చేరింది. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీరేట్లలో ఎలాం టి మార్పు చేయలేదు. 23యేళ్ల గరిష్టస్థాయి అయిన 5.25– 5.50శాతంగానే కొనసాగించింది. అయితే ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీరేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకే తం ఇచ్చారు. దీంతో ఈ యేడాది మూడుసార్లు వడ్డీరేట్లలో కోత ఉం డొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు.

# దేశంలో ఇళ్ల డిమాండ్ పెంచుతున్న ఎన్నికలు : అనరాక్



**న్యూఢిల్లీ, మార్చి 21:** 2024 లోక్‌సభ ఎన్నికలు దేశంలో ఇళ్ల డిమాండ్‌ను పెంచుతాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్నటువంటి సంస్కరణలు కూడా తర్వాత కొనసాగే అవకాశం ఉండడం, ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు ఇండియా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని, జిడిపి వృద్ధి సానుకూలంగా ఉంటుందని పేర్కొనడంతో దేశంలో ఇళ్ల విక్రయాలు పుంజుకుంటాయని నివేదిక అంచనా వేసింది. గతంలోల 2014, 2019 ఎన్నికల సమయాల్లో ఇళ్ల విక్రయాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది. 2014లో మొదటి ఏడు నగరాలో అమ్మకాలు దాదాపు 3.45లక్షల యూనిట్లకు చేరుకోగా, కొత్త లాంచ్‌లు దాదాపు 5.45 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. అదేవిధంగా 2019లో ఇళ్ల విక్రయాలు దాదాపు 2.61 లక్షల యూనిట్లకు పెరగ్గా, కొత్త లాంచ్‌లు 2.37 లక్షల యూనిట్లకు పెరిగాయి. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇళ్ల విక్రయాలు పెరుగుతాయని అనరాక్ పేర్కొంది. ప్రస్తుతం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాబోయే కొన్ని సంవత్సరాల్లో భారత్ బలమైన జిడిపి వృద్ధిని సాధిస్తుందని పేర్కొనడం, ద్రవ్యోల్బణం కూడా బాగా నియంత్రణలో ఉండడంతో ఇళ్ల కొనుగోలుదారుల్లో ఆర్థిక ఆశావాదం, విశ్వాసాన్ని పెంచిందని నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం, 2024లో అన్ని సంకేతాలు రెసిడెన్షియల్ మార్కెట్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఈ సంవత్సరం ఇళ్ల విక్రయాలు, కొత్త లాంచ్‌లలో మరో గరిష్టస్థాయిని సృష్టించగలదని అనరాక్ గ్రూప్ తెలిపింది.

# 8 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చిలో భారత వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టానికి చేరాయి. ఆర్థికవ్యవస్థ వృద్ధి అత్యంత వేగంగా ఉండడమే దీనికి కారణం. ఎస్అండ్‌పి గ్లోబల్ ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్ఎస్‌బిసి ఫ్లాష్ ఇండియా కాంపోజిట్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) ఫిబ్రవరిలో 60.6 పాయింట్ల నుంచి ప్రస్తుతం 61.3 పాయింట్లకు పెరిగింది. దేశంలో దాదాపు మూడున్నరేళ్లలోనే బలమైన తయారీ కారణంగా పిఎంఐ సూచి అత్యంత సానుకూలంగా ఉందని హెచ్ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనమిస్ట్ ప్రంజూల్ భండారి చెప్పారు. సంస్థలకు కొత్త ఆర్డర్లు మునుపటి నెలల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. దేశీయంగానే కాకుండా ఎగుమతి ఆర్డర్ల రెండూ అధికంగానే ఉన్నాయని ప్రంజూల్ తెలిపారు. కొత్త ఆర్డర్లలో ప్రధానంగా ఫ్యాక్టరీ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంది.



# 5జి డేటా వినియోగం ఎక్కువే..

**ముంబై, మార్చి 21:** భారత్‌లో5జి వినియోగదారులు భారీగా డేటాను వాడేస్తున్నారని ప్రముఖ టెలికం గేర్ తయారీ కంపెనీ నోకియా తన నివేదికలో వెల్లడించింది. 2022 అక్టోబర్‌లో దేశీయంగా 5జి నెట్‌వర్క్ సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి 4జి వినియోగదారులతో పోలిస్తే 5జి సబ్‌స్క్రైబర్లు 3.6 రెట్లు ఎక్కువ మొబైల్‌డేటాను వినియోగిస్తున్నారు. 'మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్' పేరుతో నోకియా విడుదల చేసిన నివేదికప్రకారం, 2023లో మొత్తండేటా ట్రాఫిక్‌లో 15శాతం 5జిదే కావడం విశేషం. 'గడచిన ఐదేళ్ల కాలంలో వినియోగదారులు యేడాదికి 26శాతం వృద్ధితో నెలకు 17.4 ఎక్సాబైట్‌ల డేటాను వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధిక డేటా వినియోగంలో ఒకటి. సగటున ఒక వ్యక్తి నెలకు 24జిబిల డేటాను వాడుతున్నాడు. ఇది భారత్‌లో డేటా వినియోగం అత్యధికంగా ఉందని సూచిస్తోందని' నోకియా ఇండియా, మార్కెటింగ్, కార్పొరేట్ వ్యవహారాలశాఖ వెల్లడించింది. దేశంలో 5జి ట్రాఫిక్ ఉన్న టెలికం సర్కిళ్లలో అధిక భాగం మెట్రో నగరాలదే. మొత్తం మొబైల్‌డేటా ట్రాఫిక్‌లో 20శాతం వీటిదేనని నివేదిక తెలిపింది. భవిష్యత్తులో 5జిలభ్యత, పనితీరు, పరికరాల ధరలుతగ్గడం, కొత్త డేటాఆధారిత యాప్‌లు, సేవలతో 5జివృద్ధి మరింతవేగవంతం కానుంది.

# ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు!

**న్యూఢిల్లీ, మార్చి 21:** బ్యాంకు ఖాతాదారులకు గుడ్‌న్యూస్. బ్యాంకులకు ఆదివారం సెలవు అని అందరికీ తెలుసు. ప్రతి నెల ఆదివారం, రెండో శనివారం బ్యాంకులకు సెలవు దినాలు. అందువల్ల ఏవైనా ముఖ్యమైన పనులు ఉంటే వర్కింగ్ డేస్‌లో కంప్లీట్ చేసుకుంటారు. కానీ ఈ నెలలో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయనున్నాయి. ఈ యేడాది మార్చి 31 ఆదివారం కానుంది. దీంతో ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. మార్చి 31 ఆదివారం ప్రభుత్వం రంగ బ్యాంకులన్నీ యధావిధిగా సేవలు అందిస్తాయని ప్రకటించింది. అయితే ఈ యేడాది ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు రోజు ఆదివారం కావడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా మార్చి 31న ఫైనాన్షియల్ ఇయర్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవుగా పరిగణిస్తారు. బ్యాంకు దస్త్రాల అడిటింగ్ కోసం ఏప్రిల్ 1న లావాదేవీలు నిర్వహించరు. కాబట్టి సెలవు దినమైనా ఆదివారం రోజున దేశవ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యధావిధిగా పనిచేయాలని ఆర్‌బిఐ సూచించింది.





2023–24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వ లావాదేవీలను, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, జమలను యధావిధిగా కొనసాగించాలని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆదివారం యధావిధిగా పనిచేయనున్నాయి.

# వాణిజ్యం

## క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్

**ముంబై, మార్చి 21:** కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బిఐ క్రెడిట్‌కార్డు రివార్డ్‌పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంకు, ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బిఐ అందిస్తున్న ఎస్‌బిఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది. కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసిఐసిఐ బ్యాంకు సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్




ద్వారా కనీసం రూ.35వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డు సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఐసిఐసిఐబ్యాంకు తరహానే ఎస్‌బ్యాంకు కూడా లాంచ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరిం చింది. ఏప్రిల్1 నుంచి ఏ త్రైమాసింలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్‌కార్డ్‌పై రివార్డ్‌పాయింట్లు, లాంజ్‌యాక్సెస్ తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక కేలండర్ ఇయర్ దేశీయ, అంతర్జాతీయలాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా యేడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20నుంచి ఈకొత్త మార్పులుఅమల్లోకి వస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14